# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 15-02-2024 | సంపుటి: 16 | సంచిక: 330 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com


## పాకిస్థాన్ ప్రధానిగా
# షహబాజ్ షరీఫ్



లాహోర్,ఫిబ్రవరి14(: నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్- నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ అనూహ్య నిర్ణయం తీసుకుంది. తమ పార్టీ ప్రధాని అభ్యర్థిగా షహబాజ్ షరీఫ్ (72)ను నామినేట్ చేసింది. దీంతో షహబాజ్ మరోసారి పాకిస్థాన్ ప్రధానిగా మిగతా 2లో..

## 43 మంది భారతీయుల్ని
# బహిష్కరించిన మాల్దీవ్స్

**186 మంది విదేశీయులపైనా బహిష్కరణ వేటు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: మాల్దీవుల్లో కొత్త అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు వచ్చిన తర్వాత నుంచి భారత్ వ్యతిరేఖ, చైనా అనుకూల ధోరణిని అవలంభిస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్కడి మంత్రులు భారత ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఇరు మిగతా 2లో..






## భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని
# విశ్వసిస్తున్నారు

- బీజేపీ నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉంది
- ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ కీలకోపన్యాసం
- యూఏఈలో రెండోరోజు మోడీ పర్యటన
- అబుదాబీలో తొలిహిందూ దేవాలయం
- ప్రారంభించిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: ప్రపంచానికి పచ్చని , స్వచ్ఛమైన , సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని ప్రధాని మోడీ ఆకాంక్షించారు. యూఏఈలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా బుధవారం రెండోరోజు మోడీ పర్యటన కొనసాగుతోంది. దుబాయ్‌లో జరిగిన ప్రపంచ ప్రభుత్వ సదస్సులో మోడీ ప్రసంగించారు. ప్రపంచానికి స్వచ్ఛమైన, మిగతా 2లో..



# మరో పదేళ్లు నేనే సీఎం

## ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే

- అసెంబ్లీకి రాని వారికి అధికారం ఎందుకు?
- నిరుద్యోగులు ఆందోళన పడొద్దు
- నిరుద్యోగుల సమస్యను పరిష్కరిస్తాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేత

హైదరాబాద్,ఫిబ్రవరి14: పదేళ్లు అధికారంలో ఉంటా.. ప్రజలు ఆశీర్వదిస్తే మరో పదేళ్లు ఇందిరమ్మ రాజ్యమే.. కేసీఆర్ అధికారంలోకి మళ్లీ వస్తాం అంటున్నారు.. నేను ఇక్కడే ఉంటా.. ఎలా వస్తారో చూస్తా.. అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బుధవారం 15,750 మంది అభ్యర్థులకు పోలీస్ కానిస్టేబుల్ నియామక పత్రాలు అందజేశారు. ప్రక్రియ పూర్తైన అభ్యర్థుల నియామకాలకు హైకోర్టు ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సీఎంగా మరో పదేళ్లు ఉంటానంటూ పేర్కొన్నారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని.. మిగతా స్టేట్ రౌండప్ లో

## కేసీఆర్ మాట్లాడిన తీరుపై చర్చించేందుకు సిద్ధమేనా ?

**చచ్చిన పామును మళ్లీ చంపాల్సిన అవసరం లేదు**
**మేడిగడ్డ కుంగిపోతే నీళ్లు నింపడం ఎలా సాధ్యమవుతుంది**
**అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు**



హైదరాబాద్,ఫిబ్రవరి14: ఆరవ రోజు అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా జరుగుతున్నాయి. మేడిగడ్డ మొత్తం కుంగిపోయి ఉంటే.. చూడటానికి కూడా రాని బీఆర్ఎస్ సభ్యులు.. బ్యారేజీ కుంగుబాటుకు కాంగ్రెస్సే కారణమని ఎలా మాట్లాడుతారని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఫైరయ్యారు. ఇరిగేషన్ పై తెలంగాణ అసెంబ్లీలో రసాభాస జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం హోదాలో ఉన్న ఒక వ్యక్తి గురించి ప్రధాన ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉన్న కేసీఆర్ మాట్లాడిన తీరును తప్పుబట్టారు. ఏం పీకడానికి మేడిగడ్డ వెళ్లారని అనడం మిగతా స్టేట్ రౌండప్ లో

## చేతకాకుంటే రాజీనామా చేయ్
# రేవంత్..
## సీఎంగా ప్రమాణం చేసి చూపిస్తా

- ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టండి
- తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా చూడండి
- కాళేశ్వరం కింద నీళ్లు పారింది
- 98వేలు కాదు.. 20లక్షల ఎకరాలకు నీరందించింది
- పనిచేయకుండానే ప్రాణహిత 38వేల కోట్లకు ఎలా పెరిగింది?
- ఓ రెండు, మూడు ఎంపీ సీట్లకోసం రాజకీయం
- కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేస్తోంది
- తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీశ్‌రావు



హైదరాబాద్,ఫిబ్రవరి14: తెలంగాణ రైతులకు నష్టం కలగకుండా ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు చేపట్టి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నీళు ఎత్తిపోసేందుకు అవకాశం ఉన్నా కూడా ఆ చర్యలు చేపట్టడం లేదు. వాళ్లకు చేతకాకపోతే రేవంత్‌ను రాజీనామా చేయమను. నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి చూపిస్తానని హరీశ్‌రావు చెప్పారు. తెలంగాణ మిగతా స్టేట్ రౌండప్ లో

## వనదేవతల జాతరకు
# అంకురార్పణ

### వైభవంగా మండమెలిగే ఉత్సవం



మేడారం,ఫిబ్రవరి14: ఆదివాసీల మహాకుంభమేళాకు వేళ అయింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర ప్రారంభమైంది.. ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం వనదేవతల జాతరకు అంకురార్పణ జరిగింది. మేడారం సమ్మక్క సారక్క జాతరలో అత్యంత కీలక ఘట్టమైన మండమెలిగే ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు ఆదివాసీలు. సమ్మక్క మిగతా స్టేట్ రౌండప్ లో

## కేసీఆర్‌ను దూషించడమే పనిగాపెట్టుకున్నారు

- రేవంత్ రెడ్డి హుందాతనం మరిచారు
- ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు
- ప్రజల సంక్షేమం గాలికి వదిలేసారు
- మా గొంతు నొక్కేప్రయత్నం చేస్తున్నారు
- తెలంగాణభవన్‌లో మీడియాతో ఎమ్మెల్యే కడియం
- ప్రభుత్వం కావాలనే మా గొంతు నొక్కుతోంది
- ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం
- అసెంబ్లీలో కంచెల పాలన తెచ్చారు
- సీఎం రేవంత్‌పై ఎమ్మెల్యే పల్లా ఫైర్
- కాంగ్రెస్ వైఖరిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆగ్రహం
- శాసనసభ ప్రాంగణంలో నిరసన స్టేట్ రౌండప్ లో

## రణరంగమైన రైతుల
# 'ఢిల్లీ చలో'

### ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం
### రైతులపై మరోసారి టియర్ గ్యాస్ ప్రయోగం
### రైతు సంఘాలను చర్చలకు ఆహ్వానించిన కేంద్రం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: దేశ రాజధాని ఢిల్లీ శివార్లలో టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్ తో రైతులు నిరసనలు దిగారు. ఢిల్లీ చలో కార్యక్రమాన్ని చేపట్టారు. అయితే ఈ నిరసన కార్యక్రమానికి మంగళవారం అర్ధరాత్రి తాత్కాలిక విరామం ప్రకటించారు. మంగళవారం ఢిల్లీ సరిహద్దు ప్రాంతానికి రైతులు చేరుకున్నారు. రాత్రంతా రహదారులపైనే ఉన్నారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు తగ్గేదిలేదంటున్నారు. బుధవారం రాజధానిలోకి ఎంటర్ అవుతామని రైతు నేతలు స్పష్టంచేశారు. ఇప్పటికే ఆందోళనలు చేస్తున్న వారికి మద్దతుగా భారీగా రైతులు వస్తారని వార్తల నేపథ్యంలో పోలీసులు బందోబస్తును మరింత పటిష్టం చేశారు. భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. శంభు సరిహద్దు మిగతా 2లో..

## రాజ్యసభకు రేణుక చౌదరి

### తెలంగాణ రాజ్యసభ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

హైదరాబాద్,ఫిబ్రవరి14: తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభ అభ్యర్థులను బుధవారం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) ప్రకటించింది. రేణుక చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్‌కు ఏఐసీసీ అవకాశం ఇచ్చింది. మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తనయుడే అనిల్ కుమార్ యాదవ్. మిగతా స్టేట్ రౌండప్ లో

## జైపూర్‌లో రాజ్యసభకు సోనియా నామినేషన్

జైపూర్,ఫిబ్రవరి14: కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. రాజస్థాన్ నుంచి ఆమె పోటీ చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం మిగతా స్టేట్ రౌండప్ లో



## ఒడిశా బరిలో
# అశ్వినీ వైష్ణవ్

**బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల రెండో జాబితా విడుదల**

ఐదుగురు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: రాజ్యసభ ఎన్నికలపై బీజేపీ కసరత్తు చేస్తోంది. ఆ పార్టీ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. ఐదుగురు అభ్యర్థులను ప్రకటించింది. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఒడిశా నుంచి బరిలోకి దిగనున్నారు. మరో కేంద్రమంత్రి ఎల్ . మురుగన్ మధ్యప్రదేశ్ నుంచి పోటీ చేయనున్నారు. అశ్వినీ వైష్ణవ్, ఎల్. మురుగన్ రెండోసారి రాజ్యసభలో అడుగుపెట్టనున్నారు. అశ్వినీ వైష్ణవ్‌కు మిగతా 2లో..

## కేజ్రీవాల్‌కు మరోసారి
# ఈడీ నోటీసులు

### ఈనెల 19న హాజరుకావాలని సమన్లు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి14: లిక్కర్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసు ఇచ్చింది. ఈ నెల 19న హాజరుకావాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఇప్పటికే కేజ్రీవాల్‌కు ఐదుసార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. కానీ ఆయన ఇప్పటి వరకు విచారణకు హాజరుకాలేదు. ఇలా దాదాపుగా మిగతా 2లో..

## తెలంగాణలో భారీగా
# డీఎస్పీల బదిలీ

హైదరాబాద్,ఫిబ్రవరి14: తెలంగాణలో ఉద్యోగుల బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే రెవెన్యూ, ఆబ్కారీ, పంచాయతీరాజ్ మిగతా 2లో..

## తెలంగాణలో కొనసాగుతున్న బదిలీల పర్వం

**మరో 74 మంది మున్సిపల్ కమిషనర్‌లు బదిలీ**

హైదరాబాద్,ఫిబ్రవరి14: తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మిగతా స్టేట్ రౌండప్ లో

## బీజేపీ శాసనసభా పక్ష
# నేతగా ఏలేటి

హైదరాబాద్,ఫిబ్రవరి14: ఎట్టకేలకు బీజేపీ శాసనసభా పక్ష నేతను ఆ పార్టీ ఎంపిక చేసింది. శాసనసభాపక్ష నేతగా ఏలేటి మహేశ్వరరెడ్డికి బాధ్యతలు అప్పగించింది. మహేశ్వరరెడ్డిని బీజేఎల్పీ నేతగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి నియమించారు. బీజేఎల్పీ ఉప నేతలుగా పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డికి అవకాశం కల్పించారు. బీజేపీ



మిగతా స్టేట్ రౌండప్ లో

# సంపాదకీయం

## బుల్డోజర్ సంస్కృతిని తీవ్రంగా తప్పు పట్టిన ఆమ్నెస్టీ

కేంద్రంలో మోడీ సర్కార్ వచ్చాక బిజెపి పాలిత రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలను లక్ష్యంగా చేసుకొని వారి నివాసాల, దుకాణాల, ప్రార్ధనా మందిరాల కూల్చివేతలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఇంతకాలం ప్రతిపక్షాలు ఆందోళన చెందాయి. కాగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత ప్రాతిపదికన బుల్డోజర్, జెసిబిలతో నిర్మాణాల కూల్చివేతపై ఇంటర్నేషనల్ సంస్థ ఆమ్నెస్టీ సాక్ష్యాధారాలతో దేశం ముందు పెట్టింది. కూల్చివేతలపై ఆమ్నెస్టీ తయారు చేసిన రెండు నివేదికల్లోనూ బిజెపి ప్రభుత్వాల ఆటవిక న్యాయాన్ని తీవ్రంగా ప్రశ్నించింది.'బుల్డోజర్ రాజ్'ను తీవ్రంగా తప్పుబట్టింది. బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసింది. ఆమ్నెస్టీ ఉత్తినే ఎక్కడో కూర్చొని నివేదికలు తయారు చేయలేదు. సంఘటనా ప్రదేశాలను సందర్శించింది. ప్రభుత్వ బుల్డోజర్ల కింద ఆస్తులను కోల్పోయిన వందలాది బాధితుల, న్యాయ నిపుణుల, మత పెద్దల, పాత్రికేయుల నుంచి సమాచారం సేకరించింది. వీడియోలను, ఫొటోలను పరిశీలించింది. దేశం వెలిగిపోతోందని, విశ్వగురు అని ప్రచారం చేసుకుంటున్న బిజెపి, మోడీ ఆమ్నెస్టీ చేసిన నిర్ధారణలపై ఏం సమాధానం చెబుతారు? పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై దేశ వ్యాప్తంగా నిరసనలు ఎగసిపడ్డాయి. ఆ సమయంలో రాజధాని ఢిల్లీలో ఆందోళనలు మిన్నంటాయి. వాటిలో పాల్గొన్న ముస్లింలు, మద్దతుదారుల ఆస్తులను బుల్డోజర్లు, జెసిబిలు, ఇతర యంత్రాలతో కూలగొట్టిన హృదయవిదారక దృశ్యాలు నేటికీ ప్రజలు మర్చిపోలేదు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగికి 'బుల్డోజర్ బాబా' పేరు సార్ధకమైందంటే ఆ రాష్ట్రంలో విద్వేష విధ్వంస పర్వం ఎంత భయానకమో అర్థం చేసుకోవచ్చు. ఏదైనా కేసులో నేరం ఆరోపించబడిన వారి ఆస్తులను నేలమట్టం చేసి రోడ్డున పడేయడం నిత్యకృత్యమైంది. బిజెపి ఏలుబడిలోని అసోం, గుజరాత్, మధ్యప్రదేశ్‌లు యు.పి ని అనుసరిస్తున్నాయి. ప్రభుత్వాలే చట్టాలను తుంగలో తొక్కుతున్నాయి. బాధితులకు కనీసం నోటీసులివ్వట్లేదు. కూల్చివేతల వేళ కనీసం వస్తువులను సైతం తీసుకెళ్లనీకుండా అధికారులు బలప్రయోగంతో అడ్డుకుంటున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులను రోడ్డున పడేస్తున్నారు. రాజ్యం దాడిలో వందలాది కుటుంబాలు ఉపాధి కోల్పోతున్నాయి. అవమానాలకు గురవుతున్నాయి. ఈ అమానుషాలకు ప్రభుత్వంలోని ముఖ్యుల ప్రోద్బలం ఉందని ఆమ్నెస్టీ తన విచారణలో కుండబద్దలు కొట్టింది. అందుకు తగ్గట్టుగానే బిజెపి నాయకులు తమ చర్యలను 'బుల్డోజర్ న్యాయం' అని సమర్థించుకుంటున్నారు. ఉత్తరాఖండ్‌లో వాల్ద్వానీ నగరంలో ప్రస్తుతం చెలరేగిన అల్లర్లకు అక్కడి బిజెపి సర్కారే కారణం. బల్‌భూల్‌పురాలో ప్రభుత్వ స్థలంలో కట్టారనే సాకుతో మసీదు, మదర్సాలను అధికారులు నేలమట్టం చేశారు. బాధితులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణను 14కు వాయిదా వేసింది. స్టే ఇవ్వలేదన్న తప్పుడు వాదనలతో సర్కారు మసీదు, మదర్సాలపై జెసిబిలు పోనిచ్చి కూల్చిపడేసింది. అందుకు నిరసనగా లేచిన ఘర్షణలలో ఐదుగురు చనిపోయారు. నగరంలో కర్ఫ్యూ విధించారు. బుల్డోజర్లతో ఇళ్లను కూల్చడం అధికారులకు ఫ్యాషనై పోయిందన్న మధ్యప్రదేశ్ హైకోర్టు వ్యాఖ్యలు అక్కడి బిజెపి ప్రభుత్వ విధ్వంసానికి ఉదాహరణ. మొన్నటికిమొన్న అయోధ్యలో విగ్రహ ప్రతిష్ట తర్వాత ముంబయిలోని మహ్మద్ అలీ రోడ్డులో అల్లర్లు లేచాయి. అక్కడి 40 నిర్మాణాలను మహారాష్ట్ర సర్కారు కూల్చేసింది. రాజ్యాంగ మూల స్తంభాలలో లౌకికత్వం ప్రధానమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన ప్రభుత్వాలే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడటం ఆందోళనకరం. అంతర్జాతీయ మానవహక్కుల చట్టం, అంతర్జాతీయ ఒప్పందం (ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులు) బలవంతపు, ఏకపక్ష, కక్షపూరిత, విద్వేష కూల్చివేతలకు వ్యతిరేకం. ఆ చట్టాలనూ బిజెపి ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి. ఆమ్నెస్టీ రిపోర్టుతో అయినా బీజేపీ తీరులో కాస్తయినా మార్పు వస్తుందో లేదో చూడాలి!!

## భారత్‌లో ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

ఆకుపచ్చ మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ప్రభుత్వాలు అవసరమని మోడీ నొక్కి చెప్పారు. అలాగే ప్రపంచానికి అంటువ్యాధులు లేని ప్రభుత్వాలు అవసరమని స్పష్టం చేశారు. భారతదేశంలోని ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని చెప్పుకొచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా భారత ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పెరిగిందని.. బీజేపీ యొక్క ఉద్దేశం.. నిబద్ధతపై ప్రజలకు నమ్మకం ఉందని తెలిపారు. పాలనలో ప్రజల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఇది సాధ్యమైందని మోడీ పేర్కొన్నారు. రెండురోజుల పర్యటన నిమిత్తం మోడీ మంగళవారం యూఏఈలోని అబుదాబికి చేరుకున్నారు. ఎయిర్‌పోర్టులో మోడీకి ఘనస్వాగతం లభించింది. అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్షించారు. అలాగే ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోడీ ప్రసంగించారు. భారతీయులు-యూఏఈతో మంచి సంబంధాలు కోరుకుంటున్నారని మోడీ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే ఈ రోజు అబుదాబిలో



నిర్మించిన తొలి హిందూ దేవాలయాన్ని మోడీ ప్రారంభించనున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ అబుదాబీలో పర్యటిస్తున్నారు. అక్కడి బోచాసన్‌వాసి అక్షర్ పురుషోత్తం స్వామినారాయణ్ సంస్థ సొసైటీ నిర్మించిన సువిశాలమైన తొలి హిందూ దేవాలయం ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ అబుదాబీలో తొలి దేవాలయాన్ని ప్రారంభించారు. ఈ దేవాలయాన్ని 27 ఎకరాల స్థలంలో నిర్మించారు. అరబ్ దేశాల్లో ఇదే అతిపెద్ద ఆలయం కావడం విశేషం. ఇది అబుదాబిలోని మొట్టమొదటి రాతితో నిర్మించిన హిందూ దేవాలయంగా ప్రసిద్ధి పొందింది. 27 ఎకరాల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. హిందూ ధర్మాన్ని ప్రతిబింబించే విధంగా ఆలయాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు నరేంద్ర మోదీ యూఏఈ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతలను తెలుసుకుందాం. ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ ఆలయానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఏడు దేశాల కలయికతో అరబ్ ఎమిరేట్స్ ఏర్పడిన సంగతి తెలిసిందే. దీనిని ప్రతిబింబించేలా ఆలయంలో ఏడు గోపురాలను నిర్మించారు. అబుదాబి-దుబాయ్ హైవే సమీపంలో 55 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆలయాన్ని నిర్మించారు. ఈ దేవాలయం పశ్చిమాసియాలోనే అతి పెద్దది. ఈ ఆలయాన్ని 108 అడుగుల ఎత్తు, 262 అడుగుల పొడవు, 180 అడుగుల వెడల్పుతో డైనమిక్స్‌లో నిర్మించారు. రాజస్థాన్ నుంచి దిగుమతి చేసుకున్న పాలరాయిని ఆలయ నిర్మాణానికి ఉపయోగించారు. ఇటాలియన్ మార్బుల్ బయటి నిర్మాణం కోసం ఉపయోగించబడింది. వేల మంది శిల్పులు, కార్మికులు ఆలయ నిర్మాణంలో భాగమయ్యేందుకు మూడేళ్లపాటు శ్రమించారు. ఆలయం వద్ద 402 పాలరాతి స్తంభాలను ఏర్పాటు చేశారు. ప్రతి స్తంభంపై దేవతల శిల్పాలు, నెమళ్లు, ఏనుగులు, ఒంటెలు, సూర్యచంద్రులు, సంగీత వాయిద్యాలు ఉన్నాయి. ఆలయ నిర్మాణానికి దాదాపు రూ.700 కోట్లు వెచ్చించారు. రాజస్థాన్ మరియు గుజరాత్ నుండి దాదాపు 2,000 మంది ఈ ప్రాజెక్ట్‌లో పనిచేశారు. ఆలయ నిర్మాణంలో అయోధ్య ఉక్కులాగా కాంక్రీటు, సిమెంట్‌ను ఉపయోగించలేదు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, రాళ్లను అనుసంధానించారు. భారతదేశంలో 25,000 కంటే ఎక్కువ విడిభాగాలను సిద్ధం చేశారు. విడిభాగాలను యూఏఈలో అసెంబుల్ చేసి నిర్మాణానికి వినియోగించారు. ఆలయ ప్రాంగణంలో 5,000 మంది కూర్చునే విధంగా రెండు కమ్యూనిటీ హాళ్లను నిర్మించారు. భక్తుల బస కోసం మరో భవనాన్ని నిర్మించారు. ఇది అరేబియా మరియు ఇస్లామిక్ శైలిలో నిర్మించబడింది. రామాయణం, శివపురాణం, భాగవతం, మహాభారతం, జగన్నాథుడు, శ్రీవేంకటేశ్వరుడు, అయ్యప్ప కథలు కూడా రాళ్లపై చెక్కబడ్డాయి. గంగా, యమునా నదులను ప్రతిబింబించేలా ఆలయం కింద ప్రత్యేక ఫోకస్ లైట్లను ఏర్పాటు చేశారు.



# రణరంగమైన రైతుల 'ఢిల్లీ చలో'

మొదటిపేజీ తరువాయి..

గ్రామాల వైపు హెవీ వెహికల్స్ వెళ్లకుండా అడ్డుకుంటున్నారు. రోడ్డుపై కందకాలు తవ్వి వాహనాలను నిలువరిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. హస్తినలో ఆంక్షలతో సాధారణ జనం ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రైతుల ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. రైతులు కొత్త డిమాండ్లు చేస్తున్నారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ అన్నారు. వారి డిమాండ్లపై నిర్ణయం తీసుకునేందుకు సమయం పడుతుందని తెలిపారు. శాంతి భద్రతలకు ఆటంకం కలిగించొద్దని రైతులను కోరారు. మరోవైపు రైతు సంఘాల నేతలను చర్చలకు కేంద్రం ఆహ్వానించింది. వ్యవసాయ శాస్త్రవేత్త, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ కుమార్తె మధుర రైతుల నిరసనలపై రియాక్ట్ అయ్యారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ చలో చేపట్టిన రైతులను అరెస్టు చేసి జైళ్లకు తరలిస్తారని వార్తలు వస్తున్నాయని.. వాళ్లు నేరస్థులు కాదన్నారు. అన్నదాతలతో చర్చలు జరపాలని సూచించారు. రైతులకు కాంగ్రెస్ మద్దతుగా నిలిచింది. 'ఢిల్లీ చలో' కార్యక్రమానికి సపోర్ట్ చేసింది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు స్మాల్ బ్రేక్ ఇచ్చింది. రాహుల్ గాంధీ ఢిల్లీ సరిహద్దుల్లో ఉన్న రైతులను కలుస్తారని కాంగ్రెస్ ప్రకటించింది.

తమ సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో' రణరంగమైంది. రైతులు. పోలీసుల మధ్య పలు చోట్ల తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పంజాబ్, హరియాణాల నుంచి ఢిల్లీకి బయలుదేరిన రైతులు ఎన్ని అడ్డంకులెదురైనా లెక్కచేయడం లేదు. ఎలాగైనా ఢిల్లీ చేరుకుని ఆందోళన కొనసాగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు రైతులను అడ్డుకునేందుకు పోలీసులూ అంతే స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ఒక రోజు ముందుగానే జాతీయ రహదారులపై బారికేడ్లు, అడ్డుగోడలు నిర్మించిన వారు మంగళవారం పంజాబ్, హరియాణాల్లో రైతులను ఎక్కడికక్కడ నిరోధిస్తున్నారు. అయితే బారికేడ్లను ధ్వంసం చేసుకుని మరీ రైతులు ముందుకు సాగుతున్నారు. దీంతో పోలీసులు బాష్ప వాయుగోళాలను, రబ్బర్ బు÷-లలెట్లను, జల ఫిరంగులను ప్రయోగించారు. డ్రోన్లనూ వినియోగించారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు, రైతులు గాయపడ్డారు. ఇక దిల్లీలో పోలీసుల ఆంక్షలతో జనం నరకం చవి చూశారు. పలు రహదారుల్లో ట్రాఫిక్‌ను మళ్లించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. పలు మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ఇటు కేంద్ర ప్రభుత్వం.. చర్చలకు సిద్ధమంటూనే ఇప్పటికిప్పుడు కనీస మద్దతు ధరపై చట్టం చేయలేమని చెబుతోంది. సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా 'ఢిల్లీ చలో' ఆందోళనకు పిలుపునిచ్చాయి.

పంజాబ్‌లోని ఫతేగఢ్ సాహిబ్ నుంచి ఉదయం 10 గంటలకు మహిళలతోసహా రైతులు ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో దిల్లీకి బయలు దేరారు. బారికేడ్లను ధ్వంసం చేసేందుకు వారు జేసీబీనీ వెంట తెచ్చుకున్నారు. అక్కడికి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న హరియాణా, పంజాబ్ సరిహద్దు ప్రాంతం శంభు నుంచి ముందుకు కదలకుండా పోలీసులు అడ్డుకున్నారు. పలుచోట్ల ముళ్ల కంచెలు, కాంక్రీటు దిమ్మెలు, మేకులతో రోడ్డుకు అడ్డుగా పోలీసులు పెట్టిన ఆటంకాలను తొలగించేందుకు రైతులు ప్రయత్నించారు. బారికేడ్లను ట్రాక్టర్లతో తొలగించేందుకు యత్నించగా పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించారు. జల ఫిరంగులనూ రైతులపైకి పోలీసులు ప్రయోగించారు. దీంతో రైతులు పరుగులు పెట్టారు. బాష్ప వాయు గోళాల పొగ నుంచి రక్షణ కోసం రైతులు గోనె సంచీలను వినియోగించారు. భారీ సంఖ్యలో ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో శంభు సరిహద్దుకు చేరుకున్న రైతులు అడ్డుగా నిలిచిన పోలీసులపై రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు డ్రోన్ల ద్వారా బాష్ప వాయుగోళాలు జార విడిచారు. అయినా సరే బెదరకుండా ముందుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నాలు కొనసాగించారు. శంభువద్ద వంతెనకు రక్షణగా పెట్టిన రేకులను ధ్వంసం చేసి కిందపడేశారు. రోడ్డు మార్గం ద్వారా కాకుండా పక్కనే ఉన్న పొలాల ద్వారా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న రైతులను బాష్ప వాయు గోళాలతో అడ్డుకుంటున్నారు. ఆటంకాలను అధిగమించి పొలాల ద్వారా దిల్లీవైపు దూసుకెళ్తున్న కొందరు రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరియాణాలోని జింద్ వద్దా కర్షకులు ముందుకు వెళ్లకుండా రహదారిపై కాంక్రీటు స్లాబులు, ఇనుప మేకులు, ముళ్ల కంచెలతో అడ్డుకట్ట వేశారు. అయినా వెనక్కి తగ్గని రైతులపై బాష్ప వాయుగోళాలను ప్రయోగించారు. శంభువద్ద జరిగిన ఘర్షణలో డీఎస్పీసహా 24మంది పోలీసులు గాయపడ్డారు. వారిని అంబాలాలోని ఆసుపత్రికి తరలించారు. 60 మంది రైతులూ గాయపడ్డారు. హరియాణాలో 64 కంపెనీల పారా మిలిటరీ బలగాలను, 50 కంపెనీల పోలీసులను మోహరించారు. పంజాబ్‌వైపు నుంచి హైవే మార్గం ద్వారా ఢిల్లీలోకి ప్రవేశించే రైతులను అడ్డుకునేందుకు అంబాలా-శంభు సరిహద్దులో పోలీసులు ఏర్పాటు చేసిన భారీ సిమెంటు దిమ్మెలను గ్రామస్థులు, రైతులు సోమవారం రాత్రి తొలగించారు. జాతీయ రహదారులపై అడ్డంకులను తొలగించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ దాఖలైన రెండు పిటిషన్లపై కేంద్రంతోపాటు పంజాబ్, హరియాణా రాష్ట్ర ప్రభుత్వాలకు పంజాబ్, హరియాణా హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కాగా, పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘ్ సభ్యులు దేశ రాజధానికి ట్రాక్టర్లలో బయలుదేరారు. తాము సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించకుండానే ఢిల్లీ చలో చేపడతామని తెలిపారు. చర్చల్లో కేంద్ర మంత్రుల నుంచి సానుకూల నిర్ణయాలు ఏమీ రాలేదన్నారు. భద్రత పేరుతో హరియాణా, పంజాబ్ ప్రజలను వేధిస్తున్నారని రైతు సంఘం నేతలు ఆరోపించారు. పంజాబ్, హరియాణా సరిహద్దులను అంతర్జాతీయ సరిహద్దు మాదిరి మార్చేశారని విమర్శించారు. తాము ప్రభుత్వంతో చర్చలకు ఇప్పటికీ సిద్ధమేనని తెలిపారు. ఇదిలావుంటే, సంబంధిత వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరపకుండా కనీస మద్దతు ధరపై చట్టాన్ని తొందరపడి తీసుకురాలేమని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా తెలిపారు. ఎంఎస్‌పీ గ్యారంటీకి సంబంధించిన డిమాండుపై రైతులతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం తమ నిరసనను అప్రతిష్ఠ పాలు చేసే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను హెచ్చరించారు. రెండు రౌండ్ల చర్చల్లో కర్షకుల అనేక డిమాండ్లను అంగీకరించామని, కొన్ని అంశాలపై ఇంకా ఒప్పందం కుదరలేదని కేంద్ర మంత్రి చెప్పారు. మరోవైపు, బవానా స్టేడియాన్ని తాత్కాలిక జైలుగా ఉపయోగించేందుకు కేంద్రం చేసిన ప్రతిపాదనను ఢిల్లీ ప్రభుత్వం తిరస్కరించింది. రైతులను అరెస్టు చేసి జైల్లో వేయడాన్ని అంగీకరించబోమని, ఈ ప్రతిపాదనను తిరస్కరిస్తున్నామని ఢిల్లీ హోం మంత్రి కైలాశ్ గెహ్లాట్ లేఖ రాశారు. ఇక, ఢిల్లీలో ప్రవేశించే సరిహద్దుల్లో భారీగా మోహరించిన పోలీసులు పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. ముళ్ల కంచెలను, కాంక్రీట్ శ్లాబ్‌లను, టైర్లను అడ్డుగా పెట్టారు. నగరంలో ట్రాఫిక్‌ను మళ్లించారు. 144 సెక్షన్ విధించిన పోలీసులు అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గాజీపూర్ సరిహద్దు వద్ద కాంక్రీట్ బారికేడ్లతో రహదారిని మూసివేశారు. టిక్రీ సరిహద్దులనూ మూసివేశారు. పోలీసులు చేసిన భద్రతా ఏర్పాట్లతో ఢిల్లీలోకి దారితీసే మార్గాల్లో వందలాదిగా వాహనాలు నిలిచిపోయాయి. గాజీపూర్ వద్ద, ఢిల్లీ-నోయిడా చిల్లా సరిహద్దువద్ద భారీగా వాహనాలు నిలిచి చోదకులకు చుక్కలు కనిపించాయి. ఒక కిలోమీటరు దూరానికి గంట పట్టిందని చోదకులు వాపోయారు. గురుగ్రాం ప్రాంతంలోనూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దిల్లీ నుంచి ఘాజీపుర్ మీదుగా బరేలీ, మేరట్, ముజఫర్‌నగర్, రిషికేశ్, దేహ్రాదూన్, ముస్సోరి, మురాదాబాద్, నైనితాల్ వెళ్లా మార్గాల్లో వాహనాలు నెమ్మదిగా నడిచాయి. రైతుల ఆందోళన నేపథ్యంలో ఎర్రకోటను సోమవారం రాత్రి నుంచే మూసి ఉంచినట్లు పురావస్తుశాఖ అధికారి ఒకరు తెలిపారు. మధ్య దిల్లీలో భద్రతను పోలీసులు కట్టుదిట్టం చేశారు. పార్లమెంటుకు భద్రతను పెంచారు. దిల్లీలో 9 మెట్రో స్టేషన్ల గేట్లను అధికారులు మూసి వేశారు. ప్రయాణికులను ఇతర గేట్ల నుంచి అనుమతించారు. రాజీవ్ చౌక్, మండీ హౌస్, సెంట్రల్ సెక్రటేరియట్, పటేల్ చౌక్, ఉద్యోగ్ భవన్, జన్‌పథ్, బారఖాంబారోడ్డు, లోక్ కల్యాణ్ మార్గ్, ఖాన్ మార్కెట్ స్టేషన్ల వద్ద ఆంక్షలు విధించారు. రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అర్జున్ ముండా తెలిపారు. బుధవారం మరోసారి పంజాబ్ నుంచి హరియాణాలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ



నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. "చర్చలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని రైతు సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. కేంద్రం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. వారి ఆందోళనల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదు. ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి" అని మంత్రి తెలిపారు. మరోవైపు 'ఢిల్లీ చలో' కార్యక్రమంలో పాల్గొనే రైతులపై కొందరు తప్పుడు అభిప్రాయాలను కలగజేస్తున్నారని రైతు సంఘం నాయకుడు సర్వణ్ సింగ్ పంధేర్ తెలిపారు. కేంద్రంతో ఘర్షణ పడేందుకు తాము రాలేదన్నారు. ప్రధాని మోదీ పెద్ద మనసుతో ఎమ్ఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఆహ్వానంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంగళవారం ఆందోళనలో భాగంగా గాయపడిన రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తుందన్న ఆయన, రైతులపై దాడిని ఖండించారు. వారికి కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులపై 2010లో భాజపా సభ్యుడు ప్రకాశ్ జావడేకర్ రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు అప్పటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి కేవీ థామస్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. దానికి సంబంధించిన కాపీ తాజాగా వెలుగులోకి వచ్చింది. అందులో పంటకు కనీస మద్దతు ధర (%మీస్రా%) ఉత్పత్తి వ్యయం కంటే 50 శాతం ఎక్కువ ఉండాలని కమిటీ సిఫార్సు చేసినట్లు తెలిపారు. అయితే, దాన్ని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అంగీకరించలేదని వెల్లడించారు. ఎమ్ఎస్‌పీ, ఉత్పత్తి వ్యయం అనుసంధానం మిగిలిన వాటిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, అందుకే ప్రభుత్వం అమలు చేయలేదన్నారు.

## పాకిస్థాన్ ప్రధానిగా షహబాజ్ షరీఫ్

మొదటిపేజీ తరువాయి..

బాధ్యతలు చేపట్టనున్నారు. నాలుగోసారి పాక్ ప్రధానిగా నవాజ్ షరీఫ్ (74) బాధ్యతలు చేపడతారని అంతా ఊహిస్తున్న వేళ ఈ షాకింగ్ నిర్ణయం వెలువడింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి మరియం ఔరంగజేబు ఎక్స్(ట్విటర్)లో వివరాలు



వెల్లడించారు. తమ పార్టీ అధినేత నవాజ్ షరీఫ్ తన సోదరుడు షహబాజ్ షరీఫ్‌ను ప్రధాని పదవికి అభ్యర్థిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇక నవాజ్ షరీఫ్ కూతురు మరియం నవాజ్ (50)ను పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పీఎంఎల్-ఎన్ ఆధ్వర్యంలోని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మద్దతు ఇచ్చిన పలు రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా నవాజ్ ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి నిర్ణయాల వల్ల పాకిస్థాన్ సంక్షోభాల నుంచి బయటపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 43 మంది భారతీయుల్ని బహిష్కరించిన మాల్దీవ్స్

మొదటిపేజీ తరువాయి..

దేశాల మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మాల్దీవ్స్‌కి పర్యాటకంగా ఎక్కువ వెళ్లే భారతీయులు వారి టూర్లను క్యాన్సిల్ చేసుకున్నారు. "బాయ్‌కాట్ మాల్దీవులు" హ్యాష్‌ట్యాగ్‌ని ట్రెండ్ చేశారు. ఈ వివాదంతో మాల్దీవ్స్ పర్యాటక ఇండస్ట్రీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఇదిలా ఉంటే, మరోసారి మాల్దీవులు భారత వ్యతిరేక వైఖరిని కనబరిచింది. అక్రమ వ్యాపారాలు నిర్వహిస్తున్నారనే పేరుతో 43 మంది భారతీయులతో సహా 12 వేర్వేరు దేశాలకు చెందిన 186 మంది విదేశీయులను బహిష్కరించింది. అయితే, చైనాకు చెందిన ఒక్కరు కూడా ఈ జాబితాలో లేరు. బహిష్కరణకు గురైన వారిలో బంగ్లాదేశ్ నుంచి 83 మంది ఉండగా.. భారత్ నుంచి 43 మంది, శ్రీలంక నుంచి 25 మంది, నేపాల్ నుంచి 8 మంది ఉన్నారు. అయితే, వారి బహిష్కరణ తేదీ ఇంకా తెలియరాలేదు. బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న విదేశీయులు అక్రమంగా దేశంలో నిర్వహిస్తున్న వ్యాపారాలను మూసేసే ప్రయత్నాలను చేపట్టామని మాల్దీవుల హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నమోదిత యజమానికి బదులుగా విదేశీయులు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ఆరోపించింది. 186 మంది విదేశీయులను బహిష్కరించినట్లు మాల్దీవుల ఇమ్మిగ్రేషన్ కంట్రోలర్ షమాన్ వహీద్ తెలిపారు. అయితే, చైనా నుంచి ఒక్క వ్యక్తి కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే, ముయిజ్జు మాల్దీవుల్లో ఉన్న భారత సైనికులు వెళ్లాలని పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. సాధారణంగా మాల్దీవులకు ఎన్నికైన ఏ అధ్యక్షుడైనే ముందుగా భారత్‌ని సందర్శిస్తుంటారు. అయితే, ఈ సారి ముయిజ్జు మాత్రం చైనా పర్యటనకు వెళ్లారు.

## ఒడిశా బరిలో అశ్వినీ వైష్ణవ్

మొదటిపేజీ తరువాయి..

ఒడిశాలో అధికార పార్టీ బిజూ జనతాదళ్ సపోర్టు చేస్తోంది. ఈ



విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో 5 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో 4 బీజేపీకే దక్కే ఛాన్స్ ఉంది. ఒక స్థానంలో కాంగ్రెస్ గెలుస్తుందని అంచనా. మధ్య ప్రదేశ్ లో బీజేపీ అభ్యర్థులుగా మరుగన్ తోపాటు ఉమేశ్ నాథ్ మహరాజ్, మాయ మరోలియా, బన్సీలాల్ గుర్జార్ ను ప్రకటించారు. రాజస్థాన్‌లో 2 స్థానాలకు బీజేపీ పోటీ చేస్తోంది. మాజీ మంత్రి చున్నీలాల్ గరాసియా, మాజీ ఎమ్మెల్యే మదన్ రాథోడ్ రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించింది. ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ పీఎం మన్మోహన్ సింగ్, కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ పదవీ కాలం ఏప్రిల్ 3తో ముగుస్తుంది.

## కేజ్రీవాల్‌కు మరోసారి ఈడీ నోటీసులు

మొదటిపేజీ తరువాయి..



ఐదుసార్లు విచారణకు డుమ్మా కొట్టారు. దీంతో ఈడీ అధికారులు కోర్టును ఆశ్రయించగా విచారణకు కేజ్రీవాల్ సహకరించాలని తెలిపింది. దీంతో లిక్కర్ పాలసీ కేసులో మరోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. ఇంతకుముందు 2023 నవంబర్ 2, డిసెంబర్ 21, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ కేజ్రీవాల్‌కు సమన్లు పంపింది. తాజాగా మరోసారి బుధవారం నోటీసులు ఇచ్చింది. సార్వత్రిక ఎన్నికల ముందు ఈడీ నోటీసులు ఇవ్వడాన్ని ఆప్ తప్పుపడుతోంది. ఉద్దేశ పూర్వకంగానే ఈడీని బీజేపీ అడ్డంపెట్టుకుని వేధిస్తోందని ఆప్ ఆరోపిస్తోంది. తాజా నోటీసుపై కేజ్రీవాల్ ఎలా స్పందిస్తారో చూడాలి. ఆరోసారి కూడా విచారణకు కేజ్రీవాల్ డుమ్మా కొడతారా? లేదంటే హాజరవుతారా? అన్నది వేచి తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే లిక్కర్ పాలసీ కేసులో మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా జైల్లో ఉన్నారు. కొన్ని నెలల నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. పలుమార్లు ఆయనకు కోర్టు బెయిల్ నిరాకరించింది. అయితే ఇటీవల వివాహ కార్యక్రమం నిమిత్తం మాత్రం తాత్కాలిక బెయిల్‌ను సిసోడియాకు మంజూరు చేసింది. జార□ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కూడా జైల్లో ఉన్నారు. మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారు. ప్రస్తుతం ఆయన జైల్లో ఉన్నారు.

## తెలంగాణలో భారీగా డీఎస్పీల బదిలీ

మొదటిపేజీ తరువాయి..

శాఖలో పెద్ద ఎత్తున అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. తాజాగా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న 95 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ రవిగుప్తా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు వివిధ జిల్లాల్లో కొనసాగుతున్న డీఎస్పీలను, ఏసీపీలను బదిలీ చేస్తూ ఆదేశాలిచ్చారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులను బదిలీ చేసినట్లు తెలుస్తున్నది. గతమూడేళ్లుగా ఒకే చోట పని చేస్తున్న, సొంత జిల్లాల్లో పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ డిసెంబర్‌లో ఆదేశించిన విషయం తెలిసిందే. ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వం అధికారులకు స్థాన చలనం కల్పిస్తున్నది.





**దక్షిణ మధ్య రైల్వే**

Follow us on @SCRailwayindia. ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

PUB/0143

**No. Y/ C.79/Catg/e-Auction/2023 Date: 09.02.2024**

దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌లో ఈ క్రింది స్థానాల కోసం ఇ-వేలం ద్వారా టెండర్‌లను ఆహ్వానించడానికి సంబంధించిన వేలం కేటలాగ్ కాపీ ఇక్కడ జతచేయబడింది.

క్ర.సం.: 01 **కేటగిరి**: వాటర్ వెండింగ్ మెషిన్ (WVM) **కాటలాగ్ నెం**: HYB WVM-001 **వివరాలు**: హైదరాబాద్ డివిజన్‌లోని **కాచిగూడ** రైల్వే స్టేషన్‌లో స్టాండ్ ఎలోన్‌లో వాటర్ వెండింగ్ మెషీన్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం కాంట్రాక్ట్ అవార్డ్ -మొత్తం WVMs-05 యూనిట్లు. **వేలం తేదీ**: 20/02/2024 **వేలం ప్రారంభ సమయం**: 11:00 **వేలం ముగింపు సమయం**: 12:20

క్ర.సం.: 02 **కేటగిరి**: వాటర్ వెండింగ్ మెషిన్ (WVM) **కాటలాగ్ నెం**: HYB WVM-001 **వివరాలు**: క్లస్టర్-3 స్టేషన్ కర్నూల్ సిటీ -03లో స్టాండ్ ఎలోన్‌లో వాటర్ వెండింగ్ మెషీన్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం కాంట్రాక్ట్ అవార్డ్ -మొత్తం WVMs-03 యూనిట్లు. **వేలం తేదీ**: 20/02/2024 **వేలం ప్రారంభ సమయం**: 11:00 **వేలం ముగింపు సమయం**: 12:20

క్ర.సం.: 03 **కేటగిరి**: వాటర్ వెండింగ్ మెషిన్ (WVM) **కాటలాగ్ నెం**: HYB WVM-001 **వివరాలు**: క్లస్టర్-4 స్టేషన్‌లలో NZB-3, BSX-1, KMC-2 వాటర్ వెండింగ్ మెషీన్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం కాంట్రాక్ట్ అవార్డ్ -మొత్తం WVMs-06 యూనిట్లు. **వేలం తేదీ**: 20/02/2024 **వేలం ప్రారంభ సమయం**: 11:00 **వేలం ముగింపు సమయం**: 12:20

క్ర.సం.: 04 **కేటగిరి**: వాటర్ వెండింగ్ మెషిన్ (WVM) **కాటలాగ్ నెం**: HYB WVM-001 **వివరాలు**: క్లస్టర్-2 స్టేషన్లు అనగా సీతాఫల్‌మండి-1, విద్యానగర్-1, మలక్‌పేట్-1, హుప్పుగూడ-1 మరియు ఫలక్‌నుమా(02 యూనిట్లు) వద్ద వాటర్ వెండింగ్ మెషీన్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం కాంట్రాక్ట్ అవార్డ్ -మొత్తం WVMs-06 యూనిట్లు. **వేలం తేదీ**: 20/02/2024 **వేలం ప్రారంభ సమయం**: 11:00 **వేలం ముగింపు సమయం**: 12:20

క్ర.సం.: 05 **కేటగిరి**: వాటర్ వెండింగ్ మెషిన్ (WVM) **కాటలాగ్ నెం**: HYB WVM-001 **వివరాలు**: క్లస్టర్-6 స్టేషన్ ధర్మాబాద్-01 వద్ద వాటర్ వెండింగ్ మెషీన్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం కాంట్రాక్ట్ అవార్డ్ -మొత్తం WVMs-06 యూనిట్లు. **వేలం తేదీ**: 20/02/2024 **వేలం ప్రారంభ సమయం**: 11:00 **వేలం ముగింపు సమయం**: 12:20

క్ర.సం.: 06 **కేటగిరి**: వాటర్ వెండింగ్ మెషిన్ (WVM) **కాటలాగ్ నెం**: HYB WVM-001 **వివరాలు**: క్లస్టర్-5 స్టేషన్లు అనగా MBNR-02 మరియు GADWAL-01 వద్ద వాటర్ వెండింగ్ మెషీన్‌ల ఇన్‌స్టాలేషన్ మరియు మెయింటెనెన్స్ కోసం కాంట్రాక్ట్ అవార్డ్ -మొత్తం WVMs-03 యూనిట్లు. **వేలం తేదీ**: 20/02/2024 **వేలం ప్రారంభ సమయం**: 11:00 **వేలం ముగింపు సమయం**: 12:20

A0172 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

# భయం, ఒత్తిడి వీడితే అనూహ్య విజయాలు

**మానసిక ప్రశాంతత నిర్దేశిత లక్ష్యాలు, శిఖరాలను చేరుస్తుంది**

**క్రమశిక్షణ, కఠోర శ్రమతో మంచి ఫలితాలు పొందే అవకాశం**

**సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ లలిత కుమారి సూచన**

**ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్ చేత విద్యార్థులకు అవగాహన సదస్సు**

మంచిర్యాల, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి బ్యూరో):- ఎలాంటి దిగులు, భయమనేది లేకుండా, ఒత్తిడిని వీడి పరీక్షలు రాస్తే విద్యార్థులు అనూహ్య ఫలితాలు సాధిస్తారని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎం లలిత కుమారి సూచించారు. మానసిక ప్రశాంతతతో కూడిన నిబ్బరం నిర్దేశిత లక్ష్యాలు, శిఖరాల వైపు సులువుగా చేరుస్తుందని ఆమె స్పష్టం చేశారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట పట్టణంలోని గురుకుల కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ లలిత కుమారి ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే, పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రేరణాత్మక - అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, పరీక్షలు రాసే సమయంలో పిల్లలకు ఈ మోటివేషన్ తరగతులు ఎంతో మానసిక స్థైర్యాన్ని కలిగిస్తాయని వెల్లడించారు. ఇలాంటి అవగాహన, ప్రేరణ తరగతుల వల్ల ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల క్రమశిక్షణ కఠోర, శ్రమ ద్వారా మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని ప్రిన్సిపాల్ మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు అమూల్యమైన సమయాన్ని వెచ్చించి వచ్చిన సైకాలజిస్ట్ ప్రకాష్ ను ప్రిన్సిపాల్ లలిత కుమారి ప్రత్యేకంగా అభినందించారు. ఫలానా వారి తల్లిదండ్రులు అనిపించుకోవాలి





ఈ సదస్సులో ప్రముఖ సైకాలజిస్ట్ బాణావత్ ప్రకాష్ విద్యార్థినులతో మాట్లాడుతూ, 'ఫలానా వారి పిల్లలని కాకుండా, ఫలానా వారి తల్లిదండ్రులని' తమ గురించి తల్లిదండ్రులు, సమాజం చెప్పుకునేలా, మెచ్చుకునేలా ఎదగాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. ప్రణాళిక ప్రకారం, సమయాన్ని వృథా చేయకుండా, ఎలా చదవాలో తగిన మెలకువలను సూచించారు. పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకోవాలని, క్రమశిక్షణ వల్ల జీవితంలో ఉన్నతంగా ఎదగవచ్చని విద్యార్థినులకు తెలిపారు. ఉదయమే నిద్ర లేవడం, టైం మేనేజ్మెంట్, తేలికపాటి ఆహారం తీసుకోవడం, మెడిటేషన్, యోగ అలవాటు చేసుకోవడం, పరీక్ష హాలుకు అరగంట ముందే చేరుకోవడం వంటివి విద్యార్థినుల ఉత్తమ లక్షణాలుగా వివరించారు. దాదాపు రెండున్నర గంటల పాటు కొనసాగిన ఈ మోటివేషన్ కార్యక్రమం ఆసాంతం విద్యార్థినులు అందరూ చాలా ఆసక్తిగా ఆలకించారు. ప్రతి అంశాన్ని అవపోసన పట్టారు. ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పొందారు. ఈ అవగాహన, ప్రేరణ సదస్సులో జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జీ.మౌనిక, సీనియర్ జేఎల్ ఎస్ రమాదేవి, పదవ తరగతి, ఇంటర్ బోధించే ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# వేతనాలు సకాలంలో ఇవ్వాలి : సిర్రా దేవేందర్

నిర్మల్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి)

జీవో ఎంఎస్ ఎన్ఓబి 60 ప్రకారం కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని మరియు పెండింగులో ఉన్న 2 నెలల వేతనాలు వెంటనే ఇప్పించాలని కోరుతూ తేదీ 14 ఫిబ్రవరి 2024 బుధవారము రోజున నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ అనుబంధం తెలంగాణ మెడికల్ కాంట్రాక్టర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిర్ర దేవేందర్ ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి నిర్మల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ కి సంబంధిత కాంట్రాక్టర్ కార్మికులను ఏవిధంగా దోచుకుంటున్నాడో వివరించి కార్మికులతో కలిసి మేమోరాండం ఇవ్వడంతో వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ వన్ సంబంధిత ఆసుపత్రుల సూపరింటెండెంట్ రథోడ్ సునీల్ కుమార్ కి ఫోన్ చేసి కష్టపడి పని చేస్తున్న కార్మికులను కాంట్రాక్టర్ దోచుకునుడే0టాని అడిగి వెంటనే జీవో ప్రకారం కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం కార్మికులకు వేతనాలు ఇప్పించి పిఎఫ్ ఈఎస్ఐ కట్టించాలని తెలియ చేయడం జరిగింది.

సంఘం జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యదర్శి సిర్ర




దేవేందర్ గారు మీడియా తో మాట్లాడుతూ క్రిష్ణ కన్స్ట్రక్షన్ ఏజెన్సీ యజమాని నిర్మల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్ పెసెంట్ కేర్ సెక్యూరిటీ గర్డ్స్ కార్మికులను పట్టపగలే దోచుకుంటున్నారని కార్మికులను మోసం చేస్తున్నరని తెలియ చేయడం జరిగింది. వాస్తవంగా నిర్మల్ జిల్లాలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ పెసెంట్ కేర్ కార్మికులకు డీఎంఈ సర్కులర్ ప్రకారం ఏజెన్సీ వారు అగ్రిమెంట్ తీసుకున్న ప్రకారం సంబంధించి న జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం మొత్తం రూ.లు 15,600 ఇవ్వాలి వివరంగా తెలపాలంటే రూ.లు 12093 ప్రతి నెల ప్రతి కార్మికుని అకౌం ట్లో వేసి ప్రతి కార్మికునికి పిఎఫ్ రూ.లు 3023 కట్టాలి ఈ ఎస్ ఐ రూ. లు 484 కట్టాలి కానీ క్రిష్ణ కన్స్ట్రక్షన్ యజమాని ప్రతి నెల కార్మికుల అకౌంట్లలో రూ.లు 10,500 వేస్తూ పిఎఫ్ 8 వందల నుండి వేయి లోపు కడ్తూ ఈఎస్ఐ పిఎఫ్ కడుతున్నాడో లోదో తెలియని పరిస్థితిలో కార్మికులను ఉంచి డీఎంఈ సర్కులర్ ను కూడా అమలు చేయకుండా చాలీచాలని వేతనాలు ఇచ్చి కార్మికుల శ్రమ దోచుకోవడం జరుగుతుందని తెలిపి ఇప్పుదున్న పరిస్థితులలో పెరుగుతున్నటువంటి నిత్యావ సర వస్తువులు కొనుకొని తినలేని పరిస్థితి కార్మికులకు లేదని అయన అన్నారు గత రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 60 ప్రకారం మరియు టీఎంఈ ఆదేశాల ప్రకా రం క్రిష్ణ కన్స్ట్రక్షన్ తీసుకున్న అగ్రిమెంట్ ప్రకారం కార్మి కులకు వేతనాలు ఇప్పించే విధంగా సంబంధిత ఆసు పత్రుల సూపరింటెండెంట్ కాంట్రాక్టర్ ని పిలిపించి యూనియన్ సమక్షంలో కార్మికుల సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికులను దోచుకుంటున్న కాంట్రాక్టర్ పై చట్ట రీత్యా చరియలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ పెండింగులో ఉన్న 2 నెలల వేతనాలు ఈ రోజు లేదా రెపటిలోగా కార్మికుల అకౌంట్లో ఎపించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జింక రాజమని జిల్లా ప్రధాన కార్యదర్శి జె . రాజు దరువు బోజన్న, సత్యమ్మ, జాధవ్ కిషోర్, సంగీత, విజయ్, గంగన్న,సత్యం ,శాంత,రాజేశ్వర్,భీమన్న, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హంతకున్ని కఠినంగా శిక్షించాలి యావజ్జీవ కఠిన శిక్ష పడాలి

మానవ హక్కుల వేదిక జిల్లా కార్యదర్శి అత్రం సుగుణక్క



నిర్మల్ ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి )

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ పట్టణంలో గల అంబేద్కర్ నగర్ కు చెందిన అలేఖ్య చిత్రపటానికి నివాళులు అర్పించి..వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . హత్య చేసిన దుర్మార్గున్ని కఠినంగా శిక్షించి.. యావజ్జీవ కఠిన కారగార శిక్ష పడాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పౌర సమాజం బాధ్యతగా ఉండాలని , ప్రభుత్వం మరియు పోలీసు శాఖా వారు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించి బాధితలికుటుంబానికి ఆర్థికంగా మరియు గాయపడిన మహిళకు చిన్నారికి నాణ్యమైన వైద్యం అందించాలని మానవ హక్కుల వేదికగా ( హెచ్ ఆర్ సి ) జిల్లా కార్యదర్శి ఆత్రం సుగుణక్క అన్నారు. పగలే నడిరోడ్డుపై హత్య జరిగిన సంఘటన పైన యావత్ పౌర సమాజం స్పందించాలని పిలుపునిచ్చారు.. ఈ దుఃఖ సాగరంలో పాల్గొన్నవారు..మహిళా సంఘం నాయకులు రాధ బాయి, గాజుల సుగుణక్క, స్థానికులు వెంకటేష్,అల్లేపు పీటర్,భూక్యా సురేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సమూహిక అక్షరభ్యాస కార్యక్రమం



నేరడిగొండ ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి):

మండలంలోని శిశు మందిర్ విద్యాలయంలో సరస్వతి జన్మదినము, వసంత పంచమిని పురస్కరించుకొని సమూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానాచార్యులు మీనా, ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీశ్రీ బాలయ్య స్వామి పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసము చేయించారు , ఈ కార్యక్ర మంలో అధిక సంఖ్యలో పోషకులు, పాఠశాల కార్యదర్శి గాజుల రాజనర్సయ్య,సమితి అధ్యక్షులు పాల రాజేశ్వర్, సబ్లె సంతోష్ సింగ్, సోలంకి చందర్ సింగ్, సాయి కిరణ్, పాల్గొన్నారు.

## దేవాలయాలకు పూర్వ విద్యార్థుల చేయూత.



లోకేశ్వరం ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి)

లోకేశ్వరం మండలంలోని మన్మద్ గ్రామంలో జడ్పీ ఎస్ఎస్ పాఠశాల 199 5 -1996 ఇయర్ పూర్వ విద్యార్థుల సహకారంతో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపనచేయడం జరిగింది.అలాగే మొహాల గ్రామంలో హను



మాన్ దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన బుధవారం రోజు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్,ఎంపీపీ లలిత భోజన్న, పిఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, మాజీ సర్పంచులు శేఖర్ రెడ్డి, ముత్తా గౌడ్,లక్ష్మణ్ పటేల్, పిఏసిఎస్ డైరెక్టర్ బండి ప్రశాంత్, ఎంఈఓ చంద్రకాంత్,ఉపాధ్యాయులు రాజారాం,1995s1996పూర్వ విద్యార్థులు, వి డి సి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):

రామకృష్ణాపూర్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఉన్న సరస్వతి దేవాలయంలో వసంత పంచమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ నేతత్వంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు, సహస్రనామార్చన,పంచామృతాభిషేకాలను వేదమంత్రోత్సరణ మధ్య అత్యంత వైభవంగా కనుల పండగగా నిర్వహించారు. వసంతం పంచమిని పురస్కరించుకొని ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ కటుకూరి వెంకటేష్-వనస్వి దంపతులు, ఆలయ ప్రచార కార్యదర్శి దండు సదానందం, కమిటీ సభ్యులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే పార్లమెంట్ ఎన్నికలకొరకు సారంగాపూర్ మండలంలో పర్యటన చేసిన రామ్ కిషన్ నాయక్

నిర్మల్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి )

తేదీ14.02.2024 బుధవారం రోజున నిర్మల్ జిల్లాలోని సారంగాపూర్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ తరపున ( ఎంపీ ) మెంబెర్ అఫ్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తూ సారంగాపూర్ మండలంలో పర్యటన చేసిన రాం కిషన్ నాయక్ సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం అయి కాంగ్రెస్ పార్టీ చేసుతున్న పనులను చెపుతు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు అలాగే ఆదిలాబాద్ టూ ఆర్మూర్ రైల్వే లైన్ పనుల గూర్చి, పెనుగంగా నది నుండి సోన్ గంగ వరకు ఇండ స్ట్రియల్ లైన్ గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీఇంచార్జి కన్వీనర్ బొల్లోజు నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం భోజగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ఓలత్రి నారాయణ రెడ్డి, జాదవ్ లక్ష్మణ్, ఓలత్రి రాజారెడ్డి, పోతన్న, కేకే రావు, బిం గి పోతన్న, భూమన్న, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఉచిత కరెంటు కోసం ఆన్లైన్ ప్రక్రియ

లోకేశ్వరం ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి)



మండలంలోని కనకాపూర్ గ్రామంలో రాత్రి వేళలో కూడా విద్యుత్ అధికారులు బుధవారం ఉచిత కరెంటు కోసం ఆన్లైన్ నమోదు ప్రక్రియను నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంటు పొందేందుకు ప్రజాపాలన దరఖాస్తు నంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, వివరాలు తప్పనిసరన్నారు. ప్రభుత్వం నిర్ణీత గడువంటూ ఏమీ ప్రకటించలేదని, ప్రతిఇంటికి తామే వచ్చి నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సాయి, జేఎల్ఎం రవీందర్,విద్యుత్ సిబ్బంది,కంజమర్లు,ఉన్నారు.

## విజయ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



నిర్మల్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి )

జ్ఞాన సరస్వతి జన్మదినాన్ని పురస్కరించుకొని విజయ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.రస్వతి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. మరియు యాజమాన్య బృంద సభ్యులందరూ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించి పాఠశాల ముఖ్య కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఒలింపిక్ కమిటీ చైర్మన్ శ్రీ అయ్యన్న గారి భూమయ్య గారు మాట్లాడు తూ"" సరస్వతీ మాత ఆశీస్సులతో అందరూ బాగా జ్ఞానాన్ని సంపాదించి దానిని దేశం కోసం ఉపయోగించాలని రానున్న రోజుల్లో భారత్ విద్యార్థుల వల్లనే విశ్వ గురువుగా మారుతుందని"" తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ మంచిరాల నాగభూషణం , కోశాధికారి ఆడెపు సుధాకర్ , సీరం ప్రతాపరెడ్డి ,ఆమెడ కిషన్ ,సీరం విజయలక్ష్మి ,ప్రిన్సిపాల్ సామ మోహన్ రెడ్డి , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు



## ఆమ్ ఆద్మీ పార్టీలో పలువురి చేరిక



నిర్మల్ ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి )

ఈరోజు ఆమ్ ఆద్మీ పార్టీ( ఏ ఏ పి ) నిర్మల్ జిల్లా లోని ఖానాపూర్ పట్టణానికి చెందిన నాయకులు పార్టీలో చేరడం జరిగింది బొప్పారాపు బాబయ్య, సతీష్ , సుంకే రాజేందర్ ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ సమక్షంలో చేరినారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ప్రతిరోజు పార్టీ ప్రజలలోకి వెళ్తుంది బడుగు, బలహీన వర్గాల పేద ప్రజల సమస్యలపై విద్య వైద్యం పై పోరాడు తుంది ,వాటిని చూసి అనేక ప్రాంతాల నుంచి ప్రజలు యువకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు కార్యకర్తలకు ఎప్పుడు కూడా అందు బాటులో ఉంటానని సమస్యలపై మరింత కొట్లాడుదామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ వాహెబ్ మేకయిల్ జిబ్రాయిల్ మరియు పాల్గొన్నారు

పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా

# నియామక పత్రాలు అందజేత



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 14 :** జోగులాంబ గద్వాల జిల్లా నుండి పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికైన వారికీ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు బస్సులను జెండా ఊపి జిల్లా కలెక్టర్ బి ఏం సంతోష్ ప్రారంభించారు. బుధవారం ఉదయం సమీకృత కార్యా లయ ఆవరణలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీ సు కానిస్టేబుళ్ళు బయలుదేరే రెండు బస్సులను అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, జోగులాంబ గద్వాల జిల్లా నుండి పోలీసు శాఖ పరిధిలో 188 మంది పురుషులు , 34 మంది మహిళలు మొత్తం 222మంది పోలీ సు కానిస్టేబుల్ గా ఎంపికై నారని, వీరందరికీ ఈరోజు హైదరా బాదు లోని ఎల్బీ స్టేడియం లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తు న్నారని తెలిపారు. జిల్లా నుండి మొత్తం ఐదు (5) ప్రత్యేక బస్సుల్లో పోలీసు కానిస్టేబుల్ అంద రిని హైదరాబాద్ కి తీసుకెళ్తున్నారని తెలి పారు. ఈ కార్యక్రమం లో ఎ.ఆర్ డిఎస్పి నరేందర్ రావు , ఇ డి ఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు , సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:** నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాల మంజూరు అయినందున త్వరలో తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆసు పత్రి సూపరింటెండెంట్ కు ఆదేశించారు. బుధవారం నారా యణపేట ప్రభుత్వ ఆసుపత్రికి సందర్శించి మెడి కల్ కళాశాల విద్యార్థుల కొరకు ప్రారంభించే తరగ తుల గదులు ఇతర పై తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో మెడికల్ కళాశాల విద్యా ర్థులు తరగతులు ఈ అకాడమిక్ ఇయర్ లో ప్రారం భం కాను న్నాయని అందుకు హాస్పిటల్లో అన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ రంజిత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిశుమందిర్ పాఠశాలలో
# సామూహిక అక్షరాభ్యాసం

చిన్నారులకు చదువుతో పాటు సంస్కారాలు అందించడం పాఠశాలల బాధ్యత: సమితి కార్యదర్శి ప్రతాప్ రెడ్డి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మాఘ శుద్ధ పంచమి పురస్కరించుకుని బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణవాడలో గల శ్రీ సరస్వతీ శిశుమందిర్ మక్తల్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. చదువుల తల్లి సరస్వతీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీ సరస్వతీ దేవి యజ్ఞం నిర్వహిం చడంతో పాటు 60 మంది చిన్నారులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. పాఠశాల సమితి కార్యదర్శి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తల్లితండ్రుల యొక్క అలవాట్లు ఆచరణీయ పద్ధతులనే పిల్లలు అభ్యసిస్తారని కాబట్టి ఇల్లే మొదటి బడిగా కుటుంబ సభ్యులే ప్రథమ గురువులుగా చిన్నారుల జీవితాలపై అధిక ప్రభావాన్ని చూపిస్తాయని అన్నారు. తల్లితండ్రుల జీవితం ఎంత ఆదర్శవంతంగా ఉంటుందో అంతే ఉన్నతంగా చిన్నారుల భవిష్యత్తు ఉం టుందన్నారు. నేటి సమా జంలో తల్లితండ్రుల చొరవ లేనందునే పిల్లలు పెడదారి పడుతున్నారని అలాంటి వాటికి కారణమైన మొబైల్ వినియోగం , టీవీ సీరియల్స్ యొక్క వీక్షణ తక్కువ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు పిల్లలలో భక్తి ఆధ్యాత్మిక భావన పెంచడంతో పాటు దేశం సమాజ ము యొక్క ఉన్నతికి తోడ్పడే విధమైన రామాయణం మహాభారతం వంటి గ్రంథ పఠనం త్యాగవీరుల గాథలు వినిపించాలని అన్నారు. 2చదువంటే వ్యాపార ంగా భావించే ఈరోజుల్లో సైతం విద్యార్థులు సర్వాం గీణ వికాసం కోసం నిరంతరం శిశుమందిరాలు చేస్తున్న కృషి అభినందనీయమని వాటికి సమాజం యొక్క సహకారం ప్రోత్సాహకాన్ని అందిం చాని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆచార్యులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నారెడ్డిపల్లి గ్రామంలో
## శరవేగంగా అభివృద్ధి పనులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలములో సుమారు 256 కోట్ల నిధులతో అంతర్గత సి సి రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతు న్నాయి. అందులోబాగంగ మద్దూర్ మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో జెడ్పీటీసీ,గ్రామ మాజీ సర్పంచ్ సొంత గ్రామంలో



ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు కావడం వలన కొడంగల్ నియోజక వర్గ ఎమ్మెల్యే ముఖ్య మంత్రి కావడంతో మండలంలో డబుల్ రోడ్లు,హై లెవల్ బ్రిడ్జిలు,వాగులల్లో చక్ డ్యాం నిర్మాణాలు,అంతర్గత సి సి రోడ్లతో అభివృద్ధి శరవేగంగా కొనసాగు తున్నాయి. చెన్నారెడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్లో వేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న ఎంపీడీవో



**గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) ఫిబ్రవరి 14 :** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మల్దకల్ మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన హరికృష్ణ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాల యంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ పనిచేస్తున్న కృష్ణయ్య బదిలీ కావడంతో ఆయన స్థానంలో నల్గొండ నుండి వచ్చిన ఎంపీడీవో హరికృష్ణ కు అర్చకులు మధుసూదనాచారి స్వామి వారి శేష వస్త్రం, చరిత్ర పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, చంద్రశేఖర రావు పాల్గొన్నారు.

## ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలి.



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** నారా యణపేట జిల్లా మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ఎస్సై 2 ఆచారి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు,మత్తు పదా ర్థాల వల్ల జరిగే అనర్థాల గురించి,అంటరానితనం, మూఢనమ్మకా లు, బాల్య వివాహాలు,షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు,సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై 2 ఆచారి మాట్లాడుతూ ప్రజలు అపద, అత్యవసర సమయలలో డయల్ 100 కి సమాచారం ఇవ్వాలి అని వెంటనే పోలీసు లు బాధితుల దగ్గర చేరుకొని తగిన సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరికైనా వారి పై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయల్100 చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, కళాబృందం సభ్యులుసురేందర్,శేఖర్,లింగన్న, కళ్యాణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన
# శ్రీ గట్టు తిమ్మప్ప జాతర ఉత్సవాలు

వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి ఊరేగింపు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని మాద్వార్ గ్రామం లో పచ్చని పంట పొలాల మధ్యలో నల్లని కొండపై కొలువైన భక్తులచే గట్టు తిమ్మప్పగా పిలవబడే శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర ఉత్స వాలలో భాగంగా తొలి రోజు శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామి పల్లకి సేవ అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు ఇంటిలో శ్రీ వెంకటే శ్వరస్వామి, లక్ష్మీ,పద్మావతుల ఉత్స వ మూర్తు లకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పురవీధుల గుండా కోలాటం మరియు అడుగుల భజనలు భక్తుల గోవింద నామాస్మరణలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తూ ఆలయం వరకు



చేరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు అన్వేష్ కృష్ణానది నుండి తీసుకొచ్చిన పవిత్ర జలాలతో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్ రావు మాట్లాడుతూ ఈనెల 14 నుండి 18 వరకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఉ జరు గునని అందులో భాగంగానే బుధవారం స్వామివారి పల్లకి సేవ వైభవంగా జరిగిందని రేపు అనగా 15-02-2024 గురువారం సాయంత్రం శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామివారి ప్రభోత్సవం మరియు 16-02-2024 అనగా శనివారం రథసప్తమిని పురస్కరిం చుకొని ఉదయం 6 గంటలకు స్వామివారికి పంచామృ తాభిషేకం, తులసి, పుష్పార్చన మరియు 11 గంట లకు శ్రీ లక్ష్మి, పద్మావతి వెంకటేశ్వర స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం వేలాదిమంది భక్తుల మధ్య కన్నులపండుగ జరుగునని ఆయన తెలిపారు. మరుసటి రోజు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో పాలవుట్ల కార్యక్రమం మరియు 18-2- 2024 ఆదివారం రాత్రి 7 గంటలకు గరుడసేవ వాహన సేవ కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నాయని తెలిపా రు. ఇట్టి జాతర ఉత్సవాలకు తెలంగా ణ,ఆంధ్ర రాష్ట్రా లతో పాటు కర్ణాట క మహారాష్ట్రలనుండి వేలాది మం ది భక్తులు విచ్చేయుచు న్నందున భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాజేశ్వర్ రావు,సంతోష్ రెడ్డి, సాక్షి రిపోర్టర్ బాలరాజ్, ఆశప్ప,శంకర్,బ్రహ్మయ్య ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నేల18న కోస్గికి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**కోస్గి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి14** ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పా ట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు .బు ధవారం కోస్గి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ యోగేష్ గౌతం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తో కలిసి ముఖ్యమంత్రి పర్యటనపై స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫౌండేషన్,లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్, మినీ ఫంక్షన్ హాల్‌లలో ప్రోగ్రాం ఏర్పాటు చేయాల న్నారు. హెలిప్యాడ్, పార్కింగ్ బారికెడ్లు,ఫౌం డేషన్,స్టాల్స్, ఎగ్జిబిషన్, స్టేజి, వివిఐపి, ఫుడ్ అరేంజ్మెంట్ తదితర ఏర్పాట్లపై అధికారులను ఆదేశించారు. నిర్వహించే భారీ బహిరంగ సభకు కావలసిన అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయా లని ఆదేశించారు. అనంతరం సర్వేనెంబర్ 1737లో 16 ఎకరాల 34 గుంటల స్థలాన్ని ఇంజనీరింగ్ కళాశాల భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు
# భారీ బందోవస్తు

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:** నారాయణపేట జిల్లా కోస్గి లో ఈ నెల 18 వ తేదీన తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఏనుముల రే వంత్ రెడ్డి,కోస్గి పర్యటన సందర్భంగా వివిధ అభివృద్ధి పనులు,శంకు స్థాపనలు చేయు సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పోలీసు అధికా రులతో కలిసి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలిం చారు. ఎలిప్యాడ్, సభా స్తల ప్రాంగణం వద్ద బరికెడ్స్ ఏర్పా టు, పార్కింగ్ స్థలాలను పరిశీలించి ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి సిఐ సోమ నర్సయ్య,ఎస్ బి సిఐ రామ్ లాల్,లు శేఖర్ గౌడ్, రామ్ లాల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి14:** హార్టికల్చర్, వ్యవసాయ శాఖల అధికారులు తమకు నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసా య శాఖ,ఆర్టికల్చర్ అధికారులతో ఆయన జిల్లాలో పంటల సాగు పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని నర్వ, ఊట్కూర్ ధన్వాడ మండలాలలో చనిపోయిన రైతుల కుటుంబాలకు రైతు బీమా పథకం అమలులో చాలా జాప్యం జరుగుతోందని చెప్పారు. రైతు బీమా ను త్వరితగ తన వర్తింప చేయాలన్నారు. మరణించిన రైతుల వివరాల నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. అలాగే జిల్లాలో పంటల సాగు వివరాల నమోదు కూడా లక్ష్యానికి చేరువగా లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొస్గి మండలంలో పంటల సాగు వివరాలు నమోదు ఎందుకు ఆలస్యం అవుతోందని ఏ.ఓ. రామకృష్ణ ను కలెక్టర్ ప్రశ్నించారు. మండలానికి చెందిన ఏ ఈ ఓలను సమన్వయం చేసుకొని రెండు రోజుల్లో పంటల సాగు వివరాల జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో పంటల సాగు వివరాలను ర్యా%శీ%డంగా చెక్ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ కు కలెక్టర్ సూచించారు. ఈ కేవైసీ ప్రక్రియ ను వేగవంతం చేయాలన్నారు. ధరణి జాబితా ప్రకారమే రైతుల వివరాలు తీసుకోవాలన్నారు. ఫర్టిలైజర్ వెరిఫికేషన్ సిస్టం కూడా ఆలస్యంగా కొనసాగుతుందని, నిర్దేశించిన ప్రకారమే పని జరగాల్సిందేనని తేల్చి చెప్పారు. అయితే ఫర్టిలైజర్ రిపోర్టింగ్ లో రాష్ట్ర స్థాయిలో మన జిల్లా మొదటి స్థానంలో ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ కలెక్టర్ కు తెలపగా జాన్ సుధాకర్ ను కలెక్టర్ అభినందించారు. ఇదే ఒరవడిని ఇకముందు కూడా కొనసాగించాలన్నారు. జిల్లాలో 1860 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోట ల సాగుకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కాగా ఇప్పటిదాకా 1588 ఎకరాలలో ఆయిల్ డ్రిప్ ఇన్స్టాలేషన్ అయిందని, మిగతా 300 ఎకరాలలో డ్రిప్ ఇన్స్టాలేషన్ ను అందుబాటులో ఉన్న ఏడుగురు సిబ్బందికి ఒక్కొక్కరికి 50 ఎకరాల టార్గెట్ ఇచ్చి వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టికల్చర్ జిల్లా అధికారి సాయిబాబా ,వ్యవసాయ శాఖ ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కొరకు షి టీమ్ పనిచేస్తుంది : ఏఎస్ఐ శ్రీదేవి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల పాఠశాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీ దేవీ మాట్లాడుతూ జిల్లాలో మహిళలు హక్కులు,రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో,కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670398 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. 1. సేఫ్టీ మరియు సెక్యూరిటీ ఆఫ్ ఉమెన్ 2. నేచర్ అఫ్ హరాస్మెంట్ 3.షీటీమ్‌ను ఎలా సంప్రదించాలి 4. మహిళల అక్రమ రవాణా 5.గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ 6.బాల్య వివాహం 7. ఎమర్జెన్సీలో డైల్ 100 పై అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బలరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 14( ప్రజాజ్యోతి):** జనగామ జిల్లా రఘునాథ పల్లి మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పద్మశాలి జిల్లా నాయకుడు చింతకింది కృష్ణమూర్తి నేతను జనగామ జిల్లా బీసీ రాజ్యాధికార సమితి ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నేత దాసు సురేష్ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారం దిశ గా పనిచే స్తానని జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఏర్పాటు చేస్తూ పార్టీని మరింత బలపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలి పారు. తరతరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారిన కూడా బీసీలను పట్టిం చుకో వడం లేదని. బిసిల పట్ల వివక్షత చూపుతున్నారని ఆయన ఆవే దన వ్యక్తం చేశారు. తన నియమానికి సహకరించిన తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ నేత దాసు సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్నేషనల్ బుక్స్ గివింగ్ డే సందర్భంగా విద్యార్థులకు సహాయం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 14 :** బుధవారం రోజున సింగరేణి హైస్కూల్, భూపాలపల్లిలో. జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ భూపాలపల్లి జిల్లా ఫౌండర్ ప్రెసిడెంట్ జె.సి.డాక్టర్ రాజు అరుముల్ల ఆధ్వర్యంలో.బుక్ గివింగ్ డే సందర్బంగా పేద విధ్యార్థులకు నోట్ బుక్స్, కంపాస్ బాక్సులను ముఖ్య అతిథి గా విచ్చేసిన శ్రీ. జేసీ డా రాజు అరుముల్లా (ప్రెసిడెంట్ ) చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా సాగర్ మాట్లాడుతూ జె.సి.ఐ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం చేయడం సంతోషదాయకమని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెడ్మాస్టర్ అన్నమ్మ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు ముందుకు వచ్చినందుకు ముందుకు వచ్చినందుకు చాలా సంతోషమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఐ సభ్యులు రూప్ సింగ్, సిద్దన సాగర్ అజయ్, కె.రాజు ఉపాధ్యాయులు రాజమల్లు,పుష్పలత, రాజాకొమురయ్య , సతీష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రారంభం




**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:** మండలంలోని మొట్లపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ 432వ శాఖను మొట్లపల్లి శాఖ మేనేజర్ దిలీప్ కుమార్ ప్రారంభించనున్నట్లు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై. శోభ, ప్రాంతీయ మేనేజర్ ధముక ప్రభుదాస్, ఎస్ఎంఓ వేమూరి సాయి కృష్ణ, ఎస్ఎంబి బీ.పీ. రాజు హాజరై ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మొట్లపల్లి గ్రామ ప్రజలతోపాటు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఈ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ పరిధిలోని గూడూరు మండలం అయోధ్యాపురం గూడూరు బుపతిపేట ఆరోగ్య కేంద్రాలను టీకా కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అంబరిష సందర్శించారు. ఆయన మాట్లాడుతూ, 12 వారాల లోపు గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలని, మొదటి రెండు చెక్ అప్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ మూడు, నాలుగు పరీక్ష పరీక్షలను, టార్గ్ ఫెసిలిటీ, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో, స్త్రీ వైద్య నిపుణురాలు చెక్ చేసి స్కానింగ్ చేయబడునని సాధారణ ప్రసవాలు అన్ని కూడా గవర్నమెంట్ హాస్పిటల్ లో జరగాలని, రక్తహీనత ఉన్నచో ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను ఇవ్వాలని అన్నారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలందరికి కూడా 100% టీకాలు ఇప్పించాలని పేర్కొనడం జరిగింది. అదేవిధంగా 30 సంవత్సరాల పైబడిన వారందరినీ కూడా, బీపీ షుగర్ క్యాన్సర్లను స్క్రీనింగ్ పరీక్ష చేయించుకోవాలని తదుపరి, నమోదు చేయించుకున్న తర్వాత, క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. 9 నెలలు నుండి 5 సంవత్సరాల లో పిల్లలందరికి కూడా విటమిన్ ఏ ద్రావణం తాగించాలని, దీనివల్ల పిల్లలకు కంటి వ్యాధులు రాకుండా కాపాడునని, ఈ కార్యక్రమం,19-02-2024 వరకు క్యాంపెయిన్ జరుగునని దగ్గర్లో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సంప్రదించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భర్త ఇంటి ముందు భార్య నిరసన




**భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 14:** తన మీద లేనిపోని నిందలు వేసి గత రెండు సంవత్సరాలుగా కాపురానికి తీసుకెళ్ళటం లేదంటూ భర్త ఇంటి ముందు బార్య లక్ష్మి ప్రసన్న నిరసనకు దిగిన పరిస్థితి భూపాలపల్లి మునిసిపాలిటీలోని BC కాలనీలో జరిగింది.వివరాలలోకి వెళితే ములుగు జిల్లాలో పంచాయితి సెక్రెటరిగా పనిచేస్తున్న పెండ్యాల నరీన్ కుమార్ తో తనకు 2020 సంవత్సరంలో వివాహమైందని, అయితే పెళ్ళైన కొద్ది నాళ్లకే గర్బందాల్చి బాబు జన్మనిచ్చానని తెలిపింది.. అయితే అతనికి గతంలోనే ఒకరితో ఎంగేజ్ మెంట్ అయి క్యాన్సల్ చేసుకున్నాడని, అలాగే మరొకరిని పెళ్ళి చేసుకొని ఆమెకు ఆరునెళ్ళకే విడాకులిచ్చి తనను పెళ్ళి చేసుకున్నాడని తెలిపింది.. ఇప్పుడు మళ్లీ తన పరిస్థితి కూడా అలాగే తయారైందని ఆవేదన చెందింది.. ఈ క్రమంలో తనను రెండు సంవత్సరాలుగా కాపురానికి తీసుకెళ్ళకుండా అన్యాయం చేస్తున్నాడని నాలుగేళ్ల కుమారునితో భూపాలపల్లి మునిసిపాలిటీ BC కాలనీలోని తన భర్త ఇంటి ముందు బుధవారం నిరసనకు దిగింది... తనకు న్యాయం కావాలంటూ బీష్మించుకు కూర్చింది.. ఈ సందర్బంగా నిరసనకు కూర్చున్న బాదితురాలు మీడియాతో మాట్లాడారు.అయితే విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని బాదితురాలితో మాట్లాడి వివరాలడిగి తెలుసుకున్నారు. ఏదైన ఉంటే పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని అక్కడి నుంచి ఆమెను పంపించారు.. బాదితురాలు మాత్రం తనకు న్యాయం జరగకపోతే మరల వచ్చి నిరసనకు దిగుతానని పోలీసులకు తెలిపింది.

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**టేకుమట్ల ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్-1లో వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవి పూజా కార్యక్రమాల్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సి.హెచ్ సరోజ హాజరై పిల్లలకు అక్షరాభ్యాసము చేయించారు. సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా పిల్లలందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు రాగానే పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, పిల్లల శారీరక ,మానసిక మేధాశక్తి పెంపొంది నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదుగుతారనీ, గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి సెంటర్ కు వచ్చి భోజనం చేయాలని ప్రతిరోజు ఇంటి దగ్గర నుండి అంగన్వాడి సెంటర్ వరకు నడవడం వల్ల శరీర కదిలికలు ఎక్కువగా జరిగి గర్భంలోని బేబీ సంపూర్ణ ఆరోగ్యంతో ఎదుగుతుందని తెలిపారు. పిల్లలకి వయసుకు తగిన ఎదుగుదల , బరువును అంగన్వాడి సెంటర్లో సరిచూసుకోవాలని తెలియజేశారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల , ఆశ కార్యకర్త రమ, అంగన్వాడి టీచర్ విజయమ్మ, గర్భిణీలు, బాలింతలు, పిల్లల యొక్క తల్లిదండ్రులు, కిశోర బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**కాలేశ్వరం ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) :** బుధవారం రోజున శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ ఆలయం మరియు శ్రీ మహా సరస్వతీ అమ్మవారి ఆలయంలో వసంత పంచమి సందర్భముగా ఆలయంలో సరస్వతీ అమ్మవారికి అర్చకులు వేద పండితులు ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజా ఘనంగా నిర్వహించారు .సామూహికంగా అక్షర శ్రీకార మహోత్సవ కార్యక్రమం నిర్వహించి అనంతరం పిల్లలకి పలకలు బలపాలు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్ కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు . ఆలయ ధర్మకర్తలు అడప సమ్మయ్య .శ్యాం సుందర్ దేవ్డా .మరియు అధిక సంఖ్యాలో భక్తులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి వసంత పంచమి ఘనంగా వేడుకలు



**టేకుమట్ల ఫిబ్రవరి 14 ప్రజాజ్యోతి న్యూస్** మండలంలోని రామకృష్ణాపూర్ టి గ్రామంలో శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ ఆవరణలో కరస్పాండెంట్ మియాపురం చైతన్య హరీష్ ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి వసంత పంచమి వేడుకలు అమ్మవారి జన్మదినం సందర్భం వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య కలశాల జలాలతో అభిషేకం చేశారు. పట్టువస్త్రాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక సేవలో ప్రధానోపాధ్యాయులు మియాపురం చైతన్య హరీష్ పాల్గొన్నారు. అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే ప్రయోజకులవుతారనే నమ్మకంతో చిన్నారులకు తమ తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సందీప్, ప్రశాంత్ జ్ఞానేశ్వర్,రమాదేవి, సుమలత, శ్రీవిద్య, పూజ,కమల, తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్ల త్యాగం మరువలేనిది



**తొర్రూరు, ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి ):** జమ్మూ కాశ్మీర్ పుల్వామ లో 2019లో దాయాది పాక్ దొంగ చాటుగా 22 మంది వీర జవాన్లను బలిగొన్న సంఘటన చాలా దురదృష్టకరమని,ఆ అమర జవాన్ల కు ఈరోజు తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అమర జవాన్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్బంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ పుల్వామ అమర వీరుల త్యాగం మరువలేనిది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ పుల్వామ దుర్ఘటనకు వెంటనే పాక్ లోని టెర్రరిస్టు శిబిరాల పై సర్జికల్ స్ట్రైక్ చేసి వారిని అంతం చేసి ప్రతీకారం తీర్చుకుని ,పాక్ వెన్ను లో వణుకు పుట్టించాడని తెలిపారు.నరేంద్ర మోడీ గారు దేశ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు అని, సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి శత్రు దేశాలు మన పై ఒక రాయి వేస్తే వారిపై పది రాళ్ళు వేసి వారిని అంతం చేసి వరకు వదలకుండా ఆదేశాలు జారీచేశారు అని తెలిపారు. ధేశ రక్షణకు అత్యదిక నిధులు కేటాయించి ధేశ రక్షణలో రాజీ లేని పోరాటం చేస్తున్నారు అని తెలిపారు.పుల్వామ అమర వీరుల త్యాగం మరువలేనిది అని,వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ క్రృషి చేయాలని పిలుపునిచ్చారు. పిబ్రవరి 14 అనగానే ప్రేమికుల రోజు పేరు తో విచ్చలవిడి తననానికి పాల్పడుతూ,ప్రేమ పేరుతో తమ బంగారు జీవితాలను బుగ్గి పాలు చేసుకుంటున్నారని,విదేశీ విష సంస్కృతి ని విడనాడి నిజమైన ప్రేమికులుగా ధేశ హితం కోసం పని చేయాలని, ప్రపంచ వ్యాప్తంగా ఆదర్శ ప్రాయమైన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విశిష్టత తెలుసుకొని ఆచరిస్తుంటే,మన దేశంలో కొంత మంది విదేశీ తొత్తులుగా మారి ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాల ను నాశనం చేయాలని అనేక రకాలుగా కుట్రలు చేస్తూ యువత, విద్యార్థులలో పాశ్చాత్య సంస్కృతిని అలవాటు చేస్తూ తమ ఉత్పత్తుల ను , వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూ పరోక్షంగా భారతీయ సంస్కృతి ని నాశనం చేస్తున్నారు అని,ఎవరెన్ని కుట్రలు పన్నినా భారతీయ సంస్కృతి సాంప్రదాయాల విశిష్టత గొప్పదని ఎన్నటికీ నశించదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, జిల్లా నాయకులు కస్తూరి పులేందర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, కాగు నవీన్,విజయ్ కుమార్, రాజకుమార్,తాటి జగదీష్, శివసాయి, నడిగడ్డ సందీప్, శ్రీనాథ్, శ్రీనివాస్, నాగేష్ నాయక్, హరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు ద్వారా పంటలకు నీరు అందించాలి



*** అఖిలాభారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్**

**సంగెం, ఫిబ్రవరి 14,(ప్రజా జ్యోతి )** మండలంలోని తిగరాజుపల్లి గ్రామ శివారులో దేవాదుల ప్రాజెక్టు ద్వారా పిల్ల కాలువలకు నిరంధించి చెరువులు నింపాలని కాల్వ యందు నిరసన తెలుపడం జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ కాలువలు మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు సుక్క నీరు కూడా ఈ కాలువల ద్వారా వచ్చిన దాఖలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు మాత్రం విలువైన భూములను ఈ ప్రాజెక్టు కింద పిల్ల కాలువలకు ఇవ్వడం జరిగింది. రైతులంతా సంతోషపడ్డారు. పిల్ల కాలువల ద్వారా వచ్చే నీళ్లతో పంటలు మంచిగా పండుతాయని నీళ్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అనుకోని విలువైన భూములను ఈ పిల్ల కాలువకు ఇవ్వడం జరిగింది. ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు మాత్రం ఈ కాలువలలో చెట్లు, పిచ్చి మొక్కలు కాలువలో పెరిగిపోయి కాలువ కనపడకుండా ఏపుగా పెరుగాయి కానీ అధికారులు మాత్రం ఈ కాలువల ద్వారా నీళ్లు అందించింది లేదని అన్నారు. ఈ పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా గవిచర్ల, రామచంద్రాపురం, లోహిత ఆశాలపల్లి, కాట్రపల్లి, వెంకటాపురం, గుంటూరుపల్లి, షాపురం, తీగరాజుపల్లి గ్రామాలకు దేవాదుల ప్రాజెక్టు ద్వారా అనేక కోట్ల కొద్ది రూపాయలు ఖర్చు పెట్టి పిల్ల కాలువలో తీసింది. ఈ గ్రామాల్లో సంబంధించిన ఏ ఒక్క చెరువు కూడా నీళ్లు రావడం లేదని అవసరం లేనప్పుడు వర్షాకాలంలో నీళ్లు వస్తుంటాయి కానీ యాసంగి పంటలకు ఇప్పటివరకు సుక్క నీరు కూడా చెరువులకు రాలేదని తీగరాజుపల్లి గ్రామ శివార్లో నుంచి వెళ్లిన పిల్ల కాలువల ద్వారా ఇప్పటివరకు నీరు చుక్క కూడా రాలేదు ఇప్పటికైనా ఇరిగేషన్ ప్రాజెక్టు అధికారులు ఈ పిల్ల కాలువలు పిచ్చి మొక్కలను తొలగించి దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఈ పిల్ల కాలువలతో అన్ని చెరువులు నింపి పంటలకు అందించాలని అన్నారు. లేని పక్షంలో రైతు సంఘాలను కలుపుకొని రైతులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఈ ఉద్యమానికి ప్రభుత్వం అధికారులు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎం. మల్లేష్ జి. భాస్కర్,యం. రాజు, ఐలయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయానికి శంకుస్థాపన

*** భారీగా పాల్గొన్న అయ్యప్ప భక్తులు ప్రజలు**

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేశ్వర శర్మ, పాలకుర్తి గౌతమ శర్మ సిద్ధాంతిల కరకమలములచే అయ్యప్ప ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపైన, పల్లె ప్రకృతి వనం, జర్నలిస్టు హిల్స్ పక్కన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని అరు నెలలలో పూర్తిచేయుటకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

# ఇనుగుర్తి మండలంలో రోడ్డు మీద సంత ప్రజలకు తప్పని కష్టాలు

**ఇనుగుర్తి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** మండలం ఏర్పడక ముందే ఇనుగుర్తి ఉమ్మడి గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుండి గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి బుధవారం సంత కొనసాగుతుంది.కాని సంత రోడ్డుపైన ఉండటంతో వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.జానేడు పొట్ట కూటి కోసం రోజంతా రోడ్ల మీదనే వ్యాపారం కొనసాగిస్తారు.చిరు వ్యాపారులు, పొద్దంత ఓపిక పట్టి,ఆకలనక,దూపనక తెచ్చుకున్న వస్తువులు అమ్ముడుపోవాలనే ఆశతో వ్యాపారం కొనసాగిస్తారు. అమ్ముడుపోయిన వస్తువుపై ఐదు,పది రూపాయలు ఎక్కువ వస్తే అదే పెద్ద లాభం అని సంతోషిస్తారు.ఈ చిరు వ్యాపారులు అంతేగానీ తమ ఆరోగ్యం ఏమవుతుందో కూడ, ధ్యాసలేక,కుటుంబ పోషణపై నిరంతర జీవన పోరాటం చేస్తుంటారు.కాని వారి గురించి మానవత దృక్పథంతో ఆలోచించి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలనే ధ్యాస పాలకులకు, అధికారులకు లేకపోవడం బాధాకరం.ఈ సంతలో చిరు వ్యాపారులు,కూరగాయలు పప్పుదినుసులు మొదలుకొని అన్ని రకాల వస్తువుల క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే వ్యాపారస్తులకు కావలసిన కనీస సౌకర్యాలు నీడ,త్రాగు నీరు,మరుగు దొడ్లు, మూత్రశాలలు,ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు.సంత ఇనుగుర్తి నుండి నెల్లికుదురు వెళ్ళే ప్రధాన రహదారిపై ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ప్రతి బుధవారం దాదాపు రాత్రి తొమ్మిది గంటల వరకు సంత కొనసాగుతుంది. తాగిన మైకంలో ఎవరి వాహనం ఎవరిపై ఎక్కుతుందో అంటూ ప్రాణం అరచేతిలో పెట్టుకొని వ్యాపారం సాగిస్తున్నారు



### గ్రానైట్ లారీలు రోజు పదుల సంఖ్యలో నడుస్తాయి..

మండల కేంద్రంలో ఉన్న సంత ఇనుగుర్తి నుండి నెల్లికుదురు వెళ్ళే ప్రధాన రహదారిపై ఉండటంతో ఇబ్బంది ఎదురవుతుంది. ఇనుగుర్తి అంటేనే గ్రానైట్ క్వారిలకు అడ్డ అన్న విషయం తెలిసిందే.చిన్న నాగారం,అయ్యగారిపల్లి లో క్వారీలు ఉండటంతో రోజు పదుల సంఖ్యలో గ్రానైట్ రాల్లతో వస్తూ పోతు ఉంటాయి.వేయిల సంఖ్యలో వాహనదారులు తిరుగుతుంటారు.ఎటు నుండి ఎ ప్రమాదం పొంచి ఉండటంతో చెప్పలెం,వాహనదారుల యొక్క పోగ దుమ్ము అంత వ్యాపారులపై,ప్రజలపై, కూరగాయలపై పాకుతుంది.వాటిని అరికట్టాలంటే రోడ్డుపై సంత తొలగించి,ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు

### ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలి...

పట్టణ కేంద్రంలో సంత నిర్వాహణకు,ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని మండలంలోని మేదావులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.రోడ్డు ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్న ఈ రోజుల్లో రోడ్డు మీద సంత నిర్వహించడం మంచిది కాదని భావిస్తున్నారు.ఎంత త్వరగా సంతను ఖాళీ ప్రదేశంలో మారిస్తే అంత మంచిదంటున్నారు



## ఎంప్లాయిస్ భవనస్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులివ్వద్దని వినతి

నాంపల్లి,ఫిబ్రవరి,14(ప్రజా జ్యోతి): మండలంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల భవన స్థలం ఎస్బిఐ కి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు ఇవ్వవద్దని గ్రామపంచాయతీ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు చందాలు వేసుకొని 360 గజాల భూమిని




నాంపల్లి మండల కేంద్రంలోని ఎస్బిఐ కి ఎదురుగా కొనుగోలు చేశారని ఇట్టి భూమిని గ్రంథాలయ నిర్మాణం కోసం గ్రామపంచాయతీకి అప్పజెప్పారు.కానీ ఆ స్థలంలో గ్రంథాలయం నిర్మించలేదు. ఇదే అదునుగా భావించి దళారులు కుమ్మక్కై రికార్డులు తారుమారు చేసి అట్టి భూమిని వేరే వాళ్లకు అమ్మినట్లుగా తాము కొన్నట్లుగా దొంగ కాగితాలను సృష్టించి నిర్మాణాలు చేపట్టారు. ఏకంగా నాలా పర్మిషన్లు కూడా తెచ్చుకున్నారు.ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అట్టి స్థలాన్ని పరిశీలించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.స్థలంపై ఇప్పటికి ఎన్నోసార్లు ప్రింట్,ఎలక్ట్రాన్ మీడియాలలో కథనాలు వస్తున్నప్పటికీ అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోకుండా నాలా పర్మిషన్ ఇచ్చారు. కాబట్టి వారిపైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని,గ్రామపంచాయతీ నుంచి ఆ స్థలంలో నిర్మాణాలకు ఎలాంటి పర్మిషన్స్ ఇవ్వవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తి కృష్ణారెడ్డి, పంతంగి విట్టల్ కుమార్, కురుపాటి సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## మొదటి లెవెల్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల చెకింగ్ ప్రక్రియ పూర్తి

**జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంక.**

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమీపంలోని ఇవీఎం గోడౌన్ లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాల మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి అయిందని,గురువారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించబడుతుందని ఆదనపు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బ్యాలెట్ యూనిట్లు



2803,కంట్రోల్ యూనిట్లు 1742,వివి పాట్లు 1848,మొదటి లెవెల్ చెకింగ్ పూర్తి చేయడం జరిగిందని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తెలిపారు.ఈసీఐఎల్ ఇంజనీర్ల బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ బుధవారానికి ముగిసింది అన్నారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజలను సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండమ్ పద్ధతిన మాక్ పోల్ గురువారం నిర్వహించడం జరుగుతుందని ఆదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వెంట ఎన్నికల సూపర్డెంట్ శ్రీనివాసరాజు,డిటి వేణు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు అండగా ఉంటాం

కోదాడ రూరల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు బీమా సౌకర్యం జర్నలిస్టుల సంక్షేమ యూనియన్ లక్ష్యం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు పడిశాల రఘు జర్నలిస్టులకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా యూనియన్ అన్నివేళలా అండగా ఉంటుందని జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని షాదిఖానాలో ఎలక్ట్రానిక్ మీడియా కోదాడ నియోజకవర్గం యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ లో సభ్యత్వం ఉన్న జర్నలిస్టు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 1లక్ష రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేస్తామన్నారు. తల్లిదండ్రులు మరణిస్తే రూ. 15,000 వేలు, అలాగే బార్య పిల్లలు అనారోగ్య గురి అయితే.. వారికి రూ10000 వేలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు రాంబాబు , ప్రెస్ క్లబ్ జిల్లా నాయకులు తంగెళ్లపల్లి లక్ష్మణ్, చెరుకుపల్లి శ్రీకాంత్ కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిడుమర్తి గాంధీ, కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, కోశాధికారి చీమచంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సురేష్, సహాయ కార్యదర్శి శ్రీహరి, మహమ్మద్ వాసు,దినేష్,సునీల్,నజీర్,హరీష్, అశోక్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి.

**సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్ కే యం)జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ బారత్ బంద్ జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం )జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో సయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడిందన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ సిఫారసులు బిజెపి ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు.ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు,ఉపాధి హామీ పథకానికి 200కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు,రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు,కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్పోరేట్ ల సంపద లక్షల కోట్ల రూపాయలుపెరుగుతుందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పోరేట్ లకు అమ్ముకుంటూ దేశ భవిష్యత్తు ను ప్రమాదంలో పడేస్తుందన్నారు.పేదలందరికీ మంచిరోజులు వచ్చాయని చెప్పిన బిజెపి ప్రభుత్వం,నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై



భారాలు మోపుతున్నారని విమర్శించారు.సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు.బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 15న ఉదయం 10 గంటలకు ఇంజనీర్ కళాశాల దగ్గరలోని ఎన్టీఆర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారత్ బంద్ ను జయప్రదం చేయాలని భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎస్ కే యం జిల్లా కన్వీనర్ మందారి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్లు నెమ్మది వెంకటేశ్వర్లు,బొడ్డు శంకర్,మట్టిపల్లి సైదులు,ప్రజా సంఘాల జిల్లా నాయకులు చెరుకు ఏకలక్ష్మి,వీరబోయిన రవి,వేల్పుల వెంకన్న,మేకన పోయిన శేఖర్,ఎం.రాంబాబు,పోలే బోయిన కిరణ్,వల్లపు దాసు సాయికుమార్,అర్వపల్లి లింగయ్య,యాతాకుల వెంకన్న,కోడి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం జయంతి ని జయప్రదం చేయండి.

**సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ మాజీ శాసనసభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గీత పని వారాల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతిని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్షం భవనంలో జరిగిన ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ధర్మ బిక్షం విద్యార్థి దశలోనే చదువుతూ సూర్యాపేట పట్టణంలో విద్యార్థులకు వసతి గృహాలు ఏర్పాటు చేసి హాస్టల్లో విద్యాబుద్ధులు నేర్పించి వీర యోధులను తెలంగాణ సాయుధ సమరంలో సన్నిధం చేసిన మహనీయుడు అని బాల్యం యవ్వనం అంతా ప్రజా పక్షాన పోరాటం చేసిన ఘనత అయినదని కొనియాడారు.ఆనాడు పట్టణంలో అనేక పోరాటాలు నిర్వహించి




కార్మికుల కర్షకుల హక్కులను సాధించుకొని ప్రజాసంఘాల నిర్మించిన ఉద్యమ నేత అని అన్నారు.చట్టసభల్లో తాడిత పీడిత ప్రజానిక సమస్యలను అదేవిధంగా నీటి ప్రాజెక్టులను రైల్వే లైన్ గురించి పోరాడిన మహానేత కామ్రేడ్ ధర్మభిక్షం అన్నారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 15న అనగా నేడు 102 వ జయంతిని ధర్మభిక్షం చౌక్ ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ ఆయన విగ్రహం దగ్గర ఉదయం 10:30 కి ఘనంగా నిర్వహించటం జరుగుతుంది కావున కార్మికులు కర్షకులు శ్రేయోభిలాషులు మేధావులు యువజనలు విద్యార్థులు వివిధ పార్టీ శ్రేణులు సానుభూతిపరులు తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.తెలంగాణ గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్,తెలంగాణ గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య నాయకులు ఐత రాజు లింగయ్య,రేగటి వెంకటేశ్వర్లు,పొదిల వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిల్లేపల్లి పి ఏ సి ఎస్ సంఘంలో అవకతవకలు

**ధాన్యం కొనుగోలు లో మిల్లు యజమానులతో కుమ్మక్కు.**

**రైతుల ఖాతాలో నుంచి నేరుగా చైర్మన్ బంధువుల ఖాతాల్లోకి నగదు జమ.**

**తూ తూ మంత్రంగా ఎంక్వయిరీ నడిపిన చైర్మన్.**

**విచారణ చేసి అక్రమ దందా కు కారకులైన వారిని అరెస్టు చేయాలి.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పిఏసిఎస్ సంఘం లో జరిగిన అవకతవకలపై బుధవారం సహకార సంఘం డైరెక్టర్లు రైతులు,బీజేవైఎం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.2020-21 సంవత్సరంలో ధాన్యం బి కె పి ద్వారా రైతుల నుండి కొనుగోలు చేసినారని,ఇట్టి దాన్యం సంఘ పరిధిలో ఉన్న రైతుల నుండి కొనుగోలు చెయ్య వలసి ఉండగా సంఘ చైర్మన్ మిల్లు యజమాన్యం వారితో కుమ్మక్కయి 1,25,772 బస్తాల ధాన్యం సంఘ పరిధిలో రైతులకు కాకుండా వేరే రైతుల పేర్ల పై సంబంధిత బిల్లులను తయారు చేసి ఇట్టి సొమ్మును స్వాహా చేసినట్టు వారు ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ విషయంపై గతంలోనూ అనేక సందర్భాలలో ఫిర్యాదు చేయడం జరిగినదని,ఈ విషయంపై డైరెక్టర్లు అధ్యక్షుడి ని అడగగా నిర్లక్ష్యంగా వ్యవహరించాలని తెలియజేశారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మాజీ చైర్మన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,విచారణను వేగవంతం చేయాలని సహకార సంఘం డైరెక్టర్లు,రైతుల తరపున బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ దోసకాయల ఫణి



నాయుడు,పెనుగొండ రవివర్మ రాపర్తి హరిప్రసాద్,నల్ల గంతుల వెంకటేశ్వర్లు జాయింట్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

## ప్రియతమ నాయకురాలు కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి గారు. కోదాడ

రూరల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి ) కోదాడ మండలం రెడ్ల కుంట గ్రామ అభివృద్ధి కొరకు కేటాయించిన ఎన్ ఆర్ జి ఎస్ ఫండ్స్ నుంచి పలు సిసి రోడ్లు శంకుస్థాపన ఈరోజు ఉదయం 10 గంటలకు మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద రెడ్డి గారు ఎంపీపీ మల్లెల రాణి



బ్రహ్మయ్య గారు జెడ్పిటిసి కృష్ణకుమారి శేషు గారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనగాల నాగేశ్వరరావు గారు గునుగుంట్ల శ్రీను గారు మల్లెల రోశయ్య గారు మల్లెల ప్రసాద్ గారు నారసాని శివ గారు మెండే సత్యనారాయణ గారు కాటి బోయిన రామారావు గారు పోలంపల్లి మస్తాన్ గారు పోలంపల్లి గురుస్వామి గారు షేక్ కరీముల్లా గారు షేక్ కరీం గారు పోలంపల్లి జాను గారు పి సత్యం గారు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రెడ్ల కుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి కొల్లు నాగలక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చెయ్యాలి

**ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్**

**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె - గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఏఐటీయూసీ రాష్ట్ర చెల్లించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత కార్మిక వర్గానికి సామాజిక భద్రత చట్టాన్ని తీసుకురావాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రైవేటీకరణ వెంటనే ఆపివేయాలని డిమాండ్



కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున పోచంపల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక తాపీ సంఘ%శీ% భవనం ఆవరణలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ హమాలీ కార్మికుల సమగ్ర సంక్షేమ చట్టం బోర్డును తేవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్నును వెంటనే ఉపసంహరించుకోవాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోడల్ల భూషణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం పోచంపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెరుకు నరసింహ, కొండమడుగు బాలయ్య, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు చేరాల నర్సింహా, నాయకులు మిర్యాల కృష్ణమూర్తి, వడ్డేపల్లి యాదగిరి, దుబ్బాక శంకరయ్య, మల్లేష్, సురేష్, బాలయ్య, పోచయ్య, మైసయ్య, దానయ్య, కుక్క బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్

తుంగతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) మద్దిరాల మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన కొండగడుపుల ఉపేందర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. విషయం



తెలిసినా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ మంగళవారం సాయంత్రం మృతుని నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాస్, మాన్సింగ్ నాయక్, మద్దెల బిక్షపతి, తడక మల్ల నాగయ్య, పోలేపాక రామచంద్రు,

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

మునుగోడు ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి): స్వపరిపాలన దినోత్సవ వేడుకలు స్థానిక మునుగోడు మండల కేంద్రంలోనున్న ఎస్ ఎస్ ఆర్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఎంచుకున్న ఉపాధ్యాయ పాత్రలో తమ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించడంలో ఎలాంటి కల్మషం లేకుండా విద్యను బోధించడం




అందరిని కనువిందు చేసింది.విద్యార్థులు ఉపాధ్యాయ పాత్రలే కాకుండా రాజకీయ ప్రముఖులుగా,ప్రభుత్వ అధికారులుగా చూసే చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు బిక్షంగౌడ్, కరస్పాండెంట్ అనురాధ, పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో "వసంత పంచమి" వేడుక

- **సరస్వతిదేవి జన్మదినంన విద్యార్థులకు సాముహిక "అక్షరబ్యాసం"**
- **శాస్త్రోక్తంగా విద్యార్థులచే తలిదండ్రులకు పాదపూజ**

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో "వసంత పంచమి" వేడుకలు సరస్వతిదేవి జన్మదినం సందర్భంగా సాముహిక "అక్షరబ్యాసం" మరియు పదవతరగతి విద్యార్థుల చేత తలిదండ్రులకు శాస్త్రోక్తంగా పూజరిచే పాద పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు చిన్నారి విద్యార్థి విద్యార్థులకు స్వయంగా అక్షరాభ్యాసం చేశారు. అలాగే గత సంవత్సరంలో పది ఫలితాల్లో మండలంలోనే టాపర్ నిలిచిన సిహెచ్. వర్షినికి జిల్లా కలెక్టర్ ఇచ్చిన మెమోటాను, ప్రశంసాపత్రాన్ని అందించి తల్లిదండ్రులను సత్కరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాధం అకడమిక్ మేనేజర్ వంగూరి స్వాతి భాను, పాషా, బద్రి నవిన్ ఉపాద్యాయుల బృందం తలిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి ఎంపీడీవో గా కె శేషు కుమార్ బాధ్యతలు స్వీకరణ

తుంగతుర్తి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి) తుంగతుర్తి మండల నూతన ఎంపీడీవో గా కే. శేషు కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఉపేంద్ర రెడ్డి బదిలీపై వెళ్లగా అప్పటినుండి ఇన్చార్జి ఎంపిడిఓ గా ఎంపీఓ భీమ్ సింగ్ నాయక్ బాధ్యత నిర్వహించారు. నల్గొండ జిల్లా నాంపల్లి మండలం నుండి బదిలీపై వచ్చిన ఎంపీడీవో కు భీమ్ సింగ్ నాయక్ చార్జర్ అప్పగించారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ తో పాటు మండలంలోని ఇతర శాఖల అధికారులు ఎంపీడీవో కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు




రుద్రూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : వసంత పంచమిని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని సరస్వతి మాత కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రాజేశ్వర్ అప్ప, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో అన్నదానం



రుద్రూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : వసంత పంచమిని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో బుధవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయం వద్ద శివ స్వాములకు, హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. అదేవిధంగా భక్తులకు కూడా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకన్న, ఆలయ పూజారి శివ అప్ప, శివ స్వాములు, హనుమాన్ స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్‌కు సన్మానం



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 : ఐదు సంవత్సరాల పాటు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించినటువంటి తాజా మాజీ సర్పంచ్ శనిగరం సాయా రెడ్డిని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. బుధవారం మండలంలోని దూపల్లి గ్రామ చావడి కార్యాలయంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగన్న యాదవ్, మాజీ సర్పంచ్ గంగమని, తాజా మాజీ సర్పంచ్ సాయ రెడ్డికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానం చేపట్టారు. ఐదేళ్లపాటు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ, జిల్లాలో కూడా దూపల్లి గ్రామానికి మంచి పేరు తీసుకు వచ్చినందుకు ఆయనకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు నాగరాజు, పోశెట్టి, బాబన్న, లక్ష్మణ్, సాయిలు, శ్రీనివాస్, గంగారం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 : రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహానికి విద్యార్థులు బుధవారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వసంత రుతువుకు స్వాగతం పలికే పండుగగా శాస్త్రాలలో వసంత రుతువు రాకను దేశమంతట వసంత పంచమి పండుగగా ఉత్సాహంగా జరుపుకుంటారు. మఘ శుద్ధ పంచమి నాడు వసంత ఋతువు ప్రారంభం కావడంతో మఘ శుద్ధ వసంత పంచమిగా పిలుస్తారు. పర్వదినాన్ని సరస్వతి జన్మదినం గా భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. మండలంలోని ఆయా గ్రామాలలో పాఠశాలలో కూడా వసంత పంచమి సరస్వతి పూజ కార్యక్రమాలను నిర్వహించారు.

## రుద్రూర్ ఎంపీడీఓగా సురేష్ బాబు బాధ్యతల స్వీకరణ



రుద్రూర్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా సురేశ్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా ముథోల్ నుంచి రుద్రూర్కి బదిలీ అయ్యారు. గతంలో రుద్రూర్ ఎంపీడీఓగా పనిచేసిన బాలగంగాధర్ ఆదిలాబాద్ జిల్లా సిరికొండకు బదిలీ అయ్యారు. నూతన ఎంపీడీఓ సురేష్ బాబును మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సాయిలు, జడ్పీటీసీ నారోజీ గంగారాం, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్, పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, పత్తి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెంజల్ ఎంపీడీవోగా శంకర్ బాధ్యతల స్వీకరణ



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 : రెంజల్ మండల అభివృద్ధి అధికారిగా ఎన్ శంకర్ పదవి బాధ్యతలను స్వీకరించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బాధ్యతలను స్వీకరించగా సూపర్డెంట్ శ్రీనివాస్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్లు పూలమాల శాలువతో సత్కరించారు. ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శంకర్ ఎంపీపీ లోలపు రాజనీ, జెడ్పిటిసి మేక విజయాలు పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. బాధ్యతలను స్వీకరించిన తర్వాత మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## పీడీఎస్ బియ్యంకు వేలంపాట



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 : రెంజల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో పిడిఎస్ బియ్యానికి వేలంపాట నిర్వహించినట్లు తహసీల్దార్ రామచందర్ తెలిపారు. బుధవారం తాహ సిల్దార్ కార్యాలయంలో అక్రమంగా తరలిస్తున్నటువంటి పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకొని నిలువ ఉంచిన వాటికి వేలంపాట నిర్వహించిగ ఏడుకింటల 50 కిలోలకు 23 రూపాయల 50 పైసల చొప్పున ధర పలకగా 17,600 రూపాయలకు వ్యాపారస్తుడు కైవసం చేసుకున్నాడు. 324 క్వింటాళ్ల 70 కిలోల బియ్యాన్ని వేలంపాట నిర్వహించగా 26 రూపాల 50 పైసలకు ధర పలకగా 8, లక్షల 60 వేల రూపాయలకు వ్యాపారస్తుడు కైవసం చేసుకున్నాడు. వేలంపాట ఉన్నత అధికారులకు చేరవేసి వారి ఆదేశాల మేరకు తర్వాత వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తాహసిల్దార్ తెలిపారు. ఈ వేలంపాట నిర్వహణలో సివిల్ సప్లై డిటి అశ్వక్ హైమద్, సీనియర్ అసిస్టెంట్ అలియా, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి



రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 : రాత్రి పగలు అనే తేడా లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక రవాణాను అరికట్టాలని కందకుర్తి గ్రామస్తులు రెంజల్ తాసిల్దార్ రామచందర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. బుధవారం రెంజల్ మండల తాహసిల్దార్ కార్యాలయంలో కందకుర్తి గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు మా గ్రామం నుండి అక్రమంగా రాత్రి ,పగలు తేడా లేకుండా, ఇసుక రవాణా చేపడుతున్నారని, పొలాలకు వెళ్లే దారి మరియు రోడ్లు పూరిగా ధ్వంసం అవుతున్నాయని దానివల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కలిద్ పటేల్, మాజీ ఉపసర్పంచ్ యోగేష్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం




రాజంపేట్ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): రాజంపేట్ మండలం తలమడ్ల గ్రామంలో హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయ వార్షికోత్సవం బుధవారం వసంత పంచమి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవతో స్వామి వారికి మేలుకొపులు పాడారు. అనంతరం ధ్వజారోహణం, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయ పన్నెండొవ వార్షికోత్సవ వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గణపతి, శివుడు, ఆంజనేయ స్వామికి అందంగా అలంకరణ చేసి,అభిషేకం, పూజ, భక్తితో స్తుతించారు. భజనలు, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాదవ రెడ్డి దంపతులు,ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీటీసీ నర్మాల రాజు,క్రిష్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి,హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు,బాల్ రెడ్డి దంపతులు,.ఆంజనేయులు, సిద్దగౌడ్, నర్సింలు, భూమేషం, భక్తులు భాస్కర్ గౌడ్,శ్యామ్ గౌడ్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, ప్రకాష్ గౌడ్ గంగాధర్, శ్రవణ్, భూమయ్య,బాల్ రెడ్డి, నర్సాగౌడ్ పెద్ద ఎత్తున భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ డిగ్రీ కళాశాలలో సంతూర్ ఉమెన్స్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన 18 మంది విద్యార్థులు



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో చదువుతున్న 18 మంది బాలికలు సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో వివిధ గ్రూపులలో మొదటి సంవత్సరం చదువుతున్న 18 మంది బాలికలు సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా బీకాం కంప్యూటర్స్ మొదటి సంవత్సరం చదువుతున్న హర్షియా సదఫ్, హబీబ్ బేగం, సమయ సిద్ధిఖి, సానియా మీర్జా, కేతావత్ స్రవంతి, జింక శైలజా, బీఎస్సీ బీజెడ్‌సీ నుంచి పుట్టి తేజస్విని, బోనగిరి భానుప్రియ, గాండ్ల కావేరి, గౌడ శివరాణి, కొంకులా లావణ్య, ఏమూల స్రవంతి, ఆర్ఫిషా, బీఎస్సీ ఎంపీసీ నుండి దేవళ్ల సాయికృప కాతురి అపర్ణా, నంసాగిరి నందిని ,షెట్‌పల్లి, అఖిల , బి. ఏ. నుంచి కుంటేనోల కళ్యాణీలు ఎంపిక కావడం జరిగింది.దింతో వారిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులకు అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ కి ఎంపికైన విద్యార్థినులకు ప్రతి నేల ఒక్కొక్కరికి నెలకు రూ.2వేలు చొప్పున సంవత్సరానికి రూ.24 వేలు వస్తాయని ఇలా మూడు సంవత్సరాలు విద్యను అభ్యసిస్తున్నన్ని రోజులు వస్తాయని తెలిపారు. తమ కళాశాలలో ఇంతమంది ఎంపికకావడం తమ కలశాల చరిత్రలో ఇదే మొదటిసారి అని కళాశాల తెలిపారు. సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ ఇన్‌చార్జ్ అయినటువంటి ఆంగ్ల అధ్యాపకులు. బాదావత్ సంతోష్. మాట్లాడుతూ తమ కళాశాలలో18 మంది ఈ సంవత్సరం లో ఎంపిక కావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై తమ కళాశాలలోనీ టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ ఎంపికైన ద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నిరుపేద కుటుంబాలకు చెందిన అమ్మాయిలకు చదువులో ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఎంపికలో భాగంగా ఈ సంవత్సరం తమ కళాశాల నుండి 18 మంది విద్యార్థినిలకు ఎంపిక చేసినందుకు విప్రో ఫౌండేషన్ మరియూ సంతూర్ ఉమెన్ స్కాలర్షిప్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు ¬లిపారు. ఎంపిక అయిన అమ్మాయిలు. ఈ రూపాయాలను తమ చదువు కొరకు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని ఇట్టి విషయము తమ కళాశాలకు చాలా గర్వకారణం అని ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాల ల్లారెడ్డి ,ప్రిన్సిపల్.డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ తెలిపారు.చాలా సంతోషంగా ఉంది(బాదావత్ సంతోష్ ఆంగ్ల అధ్యక్షులు ఆదర్శ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డి)గత సంవత్సరం తమ కళాశాలలో సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ కుహొ 8 మంది విద్యార్థినులకు ఎంపిక కావడం జరిగింది. ఈ సంవత్సరంలో భాగంగా 18 మందివిద్యార్థులు ఎంపిక కావడం జరిగింది.అమ్మాయిలకు ఒక్కొక్కరికి 24వేలు చొప్పున అందరికి కలుపుకొని ఒక సంవత్సరానికి 4,32,000 లక్షల వేలు రూపాయలు వస్తాయని ఇలా మూడు సంవత్సరాల కాలం పాటు వస్తాయని అన్నారు. విద్యార్థినిలు ఈ రూపాయాలను తమ చదువు కొరకు వినియోగించుకోవాలని తెలియజేశారు. తమ కళాశాలలో సంతూర్ ఉమెన్స్ స్కాలర్షిప్ లో పని చేయుటకు ప్రోత్సహించిన నాతోటి అధ్యాపకులకు ప్రిన్సిపల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మేలు (కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్)**

సంతూర్ ఉమెన్స్ స్కాలర్ కు గ్రామీణ ప్రాంతాల నిరుపేదల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి. నాణ్యమైన విద్య బోధన, హాస్టల్ సౌకర్యం ఉంది.సంతూర్ స్కాలర్ షిప్ కు సహకరించిన అధ్యక్షులు సంతోష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో బ్రేక్‌ఫాస్ట్ పంపిణీ



(ప్రజాజ్యోతి, నిజామాబాద్) నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో రోటీ కపడ ఔర్ ఇన్సనియా అద్వర్యంలో బుధవారం బ్రేక్‌ఫాస్ట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి మహత్వకర కార్యక్రమనికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జాహెరుద్దీన్ తో పాటు వారి సభ్యులు సహకరించారు. 400 పేషంట్లకు బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వీరికి రాహిల్ ఫౌండేషన్ సభ్యులు సైతం సహకారం అందించారు. ఇట్టి కార్యక్రమంలో మోహ్సిన్ ఖాన్, ఇఫ్తేఖార్ నిహాల్, సిద్దీక్ వాఫా, అబూద్, . లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోహమ్మద్ జహీరుద్దీన్ మరియు సహారా క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాలు గొన్నారు

## ఘనంగా వసంత పంచమి నిర్వహణ

– ఓం యూత్ అసోసియేషన్



కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14) కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం వసంత పంచమిని పురస్కరించుకుని రామారెడ్డి ప్రాథమిక పాఠశాల అవరణలో ఓం యూత్ సభ్యులు స్థాపించిన సరస్వతి మాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు దోమల శ్రీధర్, భూపతి నాగరాజు, డాక్టర్ సుధాకర్, కొటేష్ గౌడ్, మిత్రులు బండి ప్రవీణ్, శ్రీకాంత్, ప్రణయ్ ,శ్రీనివాస్,లు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం



రాజంపేట్ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):రాజంపేట్ మండలం తలమడ్ల గ్రామంలో రేణుకా ఎల్లమ్మ దేవాలయం పదో వార్షికోత్సవ వేడుకలు బుధవారం కన్నులపండువగా జరిగాయి. ఆలయంలో అమ్మవారికి అభిషేకం చేసి,ప్రత్యేక అలంకరణలో పూజించారు. ఈ వేడుకల్లో గౌడ కులస్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, భక్తుల పాలిట కొంగుబంగారంగా రేణుకా ఎల్లమ్మ తల్లి నిలిచిందని గౌడ కులస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజా గౌడ్, వెంకటరమణ గౌడ్, శ్యామ్ గౌడ్, భాస్కర్ గౌడ్, నర్సాగౌడ్,సిద్దగౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, మనోహర్ గౌడ్ శ్యామ గౌడ్ పలువురు మహిళాలు గౌడకులస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు



కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 14. బుధవారం కామారెడ్డి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 7వ వార్డు కౌన్సిలర్ భూక్యా రాజు, 3వ వార్డు కౌన్సిలర్ పొదర్ల రాజు, 6వ వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవి కుమార్, 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు అవినాష్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వనికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మున్సిపల్ కౌన్సిలర్లకు షబ్బీర్ ఆలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## రామారెడ్డి నూతన ఎస్సైకి ఘన సన్మానం

కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14)రామారెడ్డి పోలీస్ స్టేషన్కు నూతన బాధ్యతలు చేపట్టిన విజయ్ కొండాకు,




అదేవిధంగా నూతన బాధ్యతలు చేపట్టిన కామారెడ్డి సీఐ రామన్ లను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి , శుభాకాంక్షలు తెలియజేసిన రామారెడ్డి టౌన్ బిజెపి అధ్యక్షుడు అంబాయి దేవిదాస్

## అమర జవాన్లకు నివాళ్ళు అర్పించిన శివ స్వాములు



జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ ) పుల్వామ దాడి జరిగి ఐదు ఏళ్ళు గడిచిన ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని బీదర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద వారి సేవలను, వారి త్యాగాలను స్మరించుకుంటూ... పట్టణానికి చెందిన శివ స్వాములు నివాళ్ళు అర్పించారు, అనంతరం బిజెపి పార్టీ నాయకులు అశోక్ పాటిల్ మాట్లాడుతూ... సరిగ్గా ఇదే రోజున (2019 ఫిబ్రవరి 14) న పాకిస్థాన్ ముష్కరులు సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌లను లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతితో జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారని. ఆ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన 40 సైనికులు బలయ్యారని. జమ్మూ- శ్రీనగర్ జాతీయ రహదారిపై లేథిపుర (అవంతిపురా సమీపం )లో ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘాతుకం చోటుచేసుకుందని. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ముష్కరులు మాటువేసి ఘాతానికి పాల్పడ్డారివారిని ఉపేక్షించు కుండా మన ప్రధాని సాహసోపితమైన నిర్ణయం తీసుకుని దాయాది దేశం లోకి జొచ్చుకెళ్ళి మెరుపు దాడి చేయించిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కే దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఆయనతో పాటు శివ స్వాములు సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బండి వెంకట్, టీల్లు, ప్రవీణ్, శేఖర్, శ్రీనివాస్ చారీ, మహేష్, రాజు, శివాజీ, మహిపాల్ రెడ్డి, సాయి, అనిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాచిన్ పల్లి గ్రామంలో

- గావ్ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకులు



రాయపోల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్ మండలంలోని మాచినపల్లి గ్రామంలో గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి కార్యకర్తలను కలిసి పార్టీని బలోపేతానికి కృషి చేయాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది మరియు నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న ఇటువంటి పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజిరెడ్డి మరియు మండల కిషోర్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ మేడ్చల్ నరేష్ చారి మరియు గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు రామా గౌడ్ మాజీ అధ్యక్షుడు పంజాల స్వామి మామిళ్ల స్వామి బాల రాజు కుమ్మరి మధు నాగచంద్రన్ అడప రమేష్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో మాణిక్ రావు ధర్నా



జహీరాబాద్, ఫిబ్రవరి14( ప్రజా జ్యోతి న్యూస్ ) నియోజకవర్గ కేంద్రమైన బుధవారం నిర్వహించిన ప్రజా స్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖుని చేస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడ డానికి వెళుతున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను మార్సెల్స్ అడ్డు కుంటున్నారని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మాణిక్ రావు విమర్శించారు. మార్షల్ చర్యలకు నిరశనంగా నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే మాణిక్ రావు వివరించారు. అసెంబ్లీ నడుస్తుండగా మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యేలు మాట్లాడ కూడదని ఎప్పుడు నిబంధనలు పెట్టారని చీఫ్ మార్షల్ ను ప్రశ్నించిన ఎమ్మెల్యేలు నిబంధనలు ఉంటే తమకు చూపాలన్న ఎమ్మెల్యేలు అసెంబ్లీ లోపల కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వరు. అసెంబ్లీ బయట కూడా మీడియాతో మాట్లాడేందుకు అనుమతి కూడా ఇవ్వరా ? నిబంధన లేకుండా ఎలా ఆపుతారని,ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం కంచెల రాజ్యం పోలీసుల రాజ్యం, అని నినాదాలు చే స్తూ నిరసనకు దిగిన తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

## కౌడిపల్లి నూతన ఎంపీడీవోగా టి.శ్రీనివాస్

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 కౌడిపల్లి నూతన ఎంపీడీవో గా టి శ్రీనివాస్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో బా ధ్యతలు స్వీకరించారు సిద్దిపేట జిల్లా నుంచి బదిలీపై వచ్చారు ఇక్కడ పని చేసిన శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా కంది మండలం బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు అందుకు నాయకులు ప్రజాప్రతినిధులు ప్రజలు సహకరించాలని కోరారు ప్రజా సమస్యలు త్వరితగతిన పూర్తి చేస్తాను అని హామీ ఇచ్చారు.



# వరిలో గంధక దుష్ప్రభావ నివారణ చర్యలు పాటించాలి

మర్క్యూక్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి): మర్కుక్ మండలంలోని పలు గ్రామాలలో వరిపైర్లను మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి పరిశీలించడం జరిగింది. వరిపైర్లు గంధక దుష్ప్రభావం వలన తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. వానాకాలం మరియు వేసంగిలో ఒకే పొలంలో సంవత్సరాలు తరబడి వరి సాగుచేయడం వలన వరిలో ''సల్ఫైడ్'' దుష్ప్రభావాన్ని గమనిస్తాము. ''సల్ఫైడ్'' దుష్ప్రభావం వలన 30-50 శాతం వరకు పంట దిగుబడి నష్టపోవడం జరుగుతుంది. వరిలో ఇటువంటి పరిస్థితికి కారణం స్థానికంగా అధిక నీటి ముంపు, తగిన రీతిలో పంట వేర్లకు గాలి అందకపోవటం నేలలో రసాయన చర్యల వలన మార్పు చెందడం. ఇనుము ధాతువు లోపం ఉండే పొలాల్లో అలాగే బరువు నేలల్లో సల్ఫైడ్ కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్సులను అధికంగా వాడటం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ని గాని లేదా అమ్మోనియం ''సల్ఫైడ్''ని గాని ఎక్కువగా వాడటం వలన ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావాన్ని పొలంలో గమనించవచ్చు.అలాగే సాధారణంగా చెరువుల క్రింద పొలాల్లో, కాలువల కింద నీటి పారుదల ఎల్లప్పుడూ ఉండే పొలాల్లో ''సల్ఫైడ్'' దుష్ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తాము. ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావం వలన వరి నేలల్లో, పంట మధ్యకాలంలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా బాగా పెరిగిన పంట మొత్తము



పసుపు వర్ణములోకి మారి ఎదుగుదల క్షీణిస్తుంది. పొలంలోకి దిగి గమనించినట్లయితే మట్టి మెత్తగా ఉండి కాలు చాలా లోతుగా దిగబడిపోతుంది. అలాగే మట్టి నుంచి కుళ్ళిన వాసనను మనం గమనిస్తాము. పొలంలో నడుస్తున్నప్పుడు బుడగల రూపంలో గాలి బయటికి రావడం చూస్తాము. నేల నుంచి దుర్గంధపు వాసన మరియు మొక్కను వేర్లతో సహా బయటికి తీసినప్పుడు కూలిపోయిన గుడ్ల వాసన వస్తుంది. వేర్లు పూర్తిగా నల్లగా మారి జీవము లేక కుళ్ళిన వాసన వస్తుంది. ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావం వలన మొక్కలు ఎదుగుదల క్షీణించి చనిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది.దీని దుష్ప్రభావం నివారణకు పైరు వేయటానికి మడిని తయారు చేయుటకు ముందు ఇటువంటి ప్రాంతాల్లో 1-2 బండ్ల ఎర్రమట్టిని వేసి బాగా కలియబెట్టి ఆరబెట్టడం, భూమిని ఎత్తు చేయటం చేయాలి. పొలంలో ఎత్తు వంపులు లేకుండా సమానంగా ఉండే విధంగా పొలాన్ని తయారు చేసుకోవాలి.

నీరు ఎక్కువగా నిలువ ఉంటే ఈ ''సల్ఫైడ్'' దుష్ప్రభావం గమనిస్తాం. పంట కాలంలో దుష్ప్రభావం కనిపించినప్పుడు మొక్క వేర్లకు తగిన గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి పంటను ఆరబెట్టాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెట్టెలు వచ్చే వరకు ఆరగట్టి అప్పుడప్పుడు మళ్ళీ నీరు అందివ్వాలి. అమ్మోనియం ''సల్ఫైడ్'' వంటి ఎరువులను ఇలాంటి పొలాల్లో వాడరాదు. లీటర్ నీటికి ప్రోపినెబ్ 3గ్రాములు లేదా 2 గ్రా కార్బెండజిమ్ మరియు మంకోజెబ్ మరియు 10 గ్రా 19.19.19 మరియు 3గ్రా ఫార్ములా 4 మిశ్రమాన్ని కలిపి పిచికారి చేయాలి. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అశ్విని మరియు రైతులు పాల్గొన్నారు.

## పంచవటి క్షేత్రం రాఘవపూర్‌లో వసంత పంచమి



* 1000 మంది చిన్నారులకు పూజ సామాగ్రి కిట్లు పంపిణీ
* బిజెపిరాష్ట్ర నాయకులు యం. జైపాల్ రెడ్డి

జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కేంద్రమైన బుధవారం నిర్వహించిన సరస్వతి మందిర్, కాశినాథ్ బాబా ఆశ్రమం, పంచవటి క్షేత్రం,రాఘవాపూర్ వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు యం. బాగా రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరుపున అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించడం బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ యం.జైపాల్ రెడ్డి, యం.బాగా రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ యం.జైపాల్ రెడ్డి, వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి మాత దేవాలయంలో, కాశినాథ్ బాబా ఆశ్రమం,పంచవటి క్షేత్రం, రాఘవాపురం, న్యాల్కల్ మండలం నందు 5 సంవత్సరాల లోపు చిన్నారులకు అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజక వర్గ ప్రజలు వారి చిన్నారులకు అక్షరా బ్యాసం చేయించారు. సుమారు 1000 మంది చిన్నారులకు అక్షరా బ్యాసం నిర్వహించడం జరిగింది. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 1000 మంది చిన్నారులకు అక్షరా బ్యాసనికి అవసరమైన పూజ కిట్లు, సామాగ్రి జైపాల్ రెడ్డి సమకూర్చడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికి వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేసారు.

## పేటలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి: సరస్వతి మాత జన్మదిన పురస్కరించుకొని పెద్ద శంకరంపేట కేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో ప్రియాంక కాలనీవాసులు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.. అనంతరం మహిళలు మాట్లాడుతూ వసంత పంచమి రోజు మహిళలు అందరూ కలిసి కుంకుమార్చన చేయడం ఆనందంగా ఉందని సరస్వతి మాతను ఈరోజు పూజించడం ద్వారా పిల్లల చదువులో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆ సరస్వతి మాత దీవెనలు అందరిపై ఉండాలని అన్నారు.. ఈ పూజా కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్షుడు పని కుమార్, మల్లేశం, సతీష్ గౌడ్ మహిళలు ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.. పెద్ద శంకరంపేట కేంద్రంలో సంతోషిమాత ఆలయంతో పాటు శ్రీ సరస్వతి శిశు మందిరంలో చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. బాసర శ్రీ సరస్వతి అమ్మవారి కుంకుమ ఫోటో లను అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు మహేష్ శర్మ పంతులుచే అందించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, దాదిగారి గంగాధర్, జంగం రాఘవులు, బోండ్ల ప్రకాశం, బూడాల సాయిలు, గంగారెడ్డి, శ్రావణ్, సంగమేశ్వర్, సీతారాంరావు దేశ్పాండే, సతీష్ గౌడ్,మధు, ప్రధానోపాధ్యాయులు బంజ వీరప్ప, జైహింద్ రెడ్డి, శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జే ఈ ఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన అల్గోల్ మైనార్టీ గురుకుల విద్యార్థులు





జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ ) జే ఈ ఈ మెయిన్స్ తొలి విడత ఉమ్మడి పరీక్ష ప్రవేశ పరీక్షలో అల్గోల్ లో గల తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల విద్యార్థులు ఎల్. పవన్ కిరణ్ (హాల్ టికెట్ నెంబర్-TL01038282 ), టి.జస్వంత్ (హాల్ టికెట్ నెంబర్ TL 01079188) అర్హత సాధించి విజయకేతనం వేశారు అని ప్రిన్సిపాల్స్ జే.రాములు, కె.ఎస్. జమీల్ ఒక ప్రకటనలో తెలిపారు. అంకిత భావం గల అధ్యాపకులు, నిష్ణాతులైన పూణేకు చెందిన ఏడీసిఐ ఎన్డీఏ అధ్యాపక బృందం ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధ్య మైందని విద్యార్థులు పేర్కొన్నారు. అంతే కాకుండా టిమ్రీస్ యొక్క పటిష్టమైన అకాడమిక్ ప్రణాళిక, ప్రోత్సాహం వలన ఈ విజయం సాధ్యమైందని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని తెలిపారు. భవిష్యత్తులో ఐ.ఐ.టీ. లో సీటు సాధించడమే తమ ప్రధాన లక్ష్యం అని విద్యార్థులు ఆశాభావాన్నీ వ్యక్త పరిచారు. జే.ఈ.ఈ మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులను సన్మానించి అధ్యాపకులు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కోఆర్డినేటర్ నాగార్జున, ఇబ్రహీం, అజ్రా అంజుమ్, భవానీ, శ్రీనివాస్ , నసీర్, సిద్ధప్ప, వార్డెన్ సమియుద్దిన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, సాగర్, పిడి మాజీద్, స్టాఫ్ నర్స్ ఇమ్రాన్, ఆఫీస్ సబార్డినేట్ మునజ్జీర్, బోధన , బోధనేతర సిబ్బంది, నీట్ మరియు ఎన్డీఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన గజ్వేల్ డివిజన్ ఏడిఏ బాబు నాయక్

రాయపోల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) రాయపోల్ మండలంలోని రాయపోల్. కొత్తపల్లి, తిమ్మక్కపల్లి తదితర గ్రామాల్లో గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి బాబు నాయక్ బుధవారం వరి మొక్కజొన్న పంటలను ఆయా గ్రామాల ఏఈఓ లతో కలిసి పంటలను పరిశీలించారు. ప్రస్తుతం యాసంగి వరి పంట పిలక దశ. అలాగే నాటు వేసే దశ లో ఉండడం వలన వరి పంటకు ముగిపురుగు తో నష్టం జరుగుతుందని వరి పంట పై సస్యరక్షణ చర్యలు రైతులు ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు. మోగి పురుగు ఉధృతి ఉన్న పంటలకు 4జి కార్టాఫ్. హైడ్రో కోరైడ్. గుళికలు ఎకరాకు 6 కిలోల చొప్పున చల్లుకోవాలని సూచించారు. 15 రోజుల తర్వాత వరి పంట పచ్చ పడిన వెంటనే ఎకరాకు 20 కిలో యూరియాను వేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అలాగే మొక్కజొన్న పంటలో కూడా కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్. బెంజోయేట్ 100 గ్రా ములను 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు 10 పంపుల చొప్పున పిచికారు చేసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదించాలని వ్యవసాయ శాఖ ఏడిఏ బాబు నాయక్ పేర్కొన్నారు ఆయన వెంట ఏఈఓ ప్రశాంత్. ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు పి ఎం కిసాన్‌కు ఈ కె వై సి చేసుకోవాలి

*ఏ ఓ నాగేందర్ రెడ్డి



మర్క్యూక్ ఫిబ్రవరి 13(ప్రజాజ్యోతి ) : పట్ట దారు పాస్ పుస్తకం వచ్చి వుండి పి.ఎం కిసాన్ డబ్బులు పడుతున్న రైతులు మరియు ఈ మధ్య కాలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పనిసరిగా ఈ.కె.వై సి చేయించు కోవలసి వుంటుంది అని మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి తెలి జేశారు. రైతులు ఈ.కె.వై.సి చేసుకొని యెడల వచ్చే 16 ద ఫా 2వేల రూపాయలు మీ ఖాతాలో పడవు అని తెలియజే సారు. ఇందులో భాగంగా శివార్ వెంకట పూర్, వర్ధరాజపూ ర్, మర్కుక్, ఎర్రవల్లి గ్రామాలలో ఈ కార్యక్రమం చేపట్టారు. అంతేకాకుండా ఆధార్ అనుసంధానం లేని బ్యాంకు ఖాతా లకు అనుసంధానం చేసుకోవాలని లేదా కొత్తగా పోస్ట్ ఆఫీస్ ఎకౌంటు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అశ్విని, విష్ణు వర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు పర్మినెంట్ అడ్డా కేటాయించాలి



జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణంలో భవన నిర్మాణ కార్మికులకు అడ్డా లేకపోవడంతో కార్మికులు ఎక్కడ వేచి ఉండి పనులకు వెళ్ళాలో అర్థంకాక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీరికి తక్షణమే అడ్డ కేటాయించాలని, 1996 చట్టం ప్రకారం అడ్డతోపాటు అక్కడ కనీస సౌకర్యాలయిన మంచినీరు టాయిలెట్స్ లాంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న అధికారులు మాత్రం ఇలాంటి చర్యలు చేపట్టకపోవడం సరైనది కాదని కనీస సౌకర్యాలు కల్పించాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం జహీరాబాద్ లోని అడ్డా వద్ద భవన నిర్మాణ కార్మికుల సమ్మె సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మికు లను పట్టించుకోకుండా, కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల చట్టాన్ని కూడా మార్చేసి కార్మికులను నట్టేట ముంచడానికి ప్రయత్నిస్తుందని దాన్ని వ్యతిరేకిస్తూ, అసంఘటిత కార్మికులకు సమగ్ర శాసనం చేయాలని 16న సమ్మె నిర్వహించడం జరుగు తుందని ఇందులో భవన నిర్మాణ కార్మికులందరూ పాల్గొనాలని కార్మికు లకు పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆందోళన పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణ భవన నిర్మాణ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి బక్కన్న, నాయకులు యోహాను, తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓగా మహేందర్ రెడ్డి



జహీరాబాద్, ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కేంద్రమైన నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం నుండి బదిలీపై వచ్చిన జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల నూతన ఎంపిడిఓ గా మహేందర్ రెడ్డి బుధవారం నియమితులయ్యారు. ఇక్కడ ఎంపీడీఓ గా పనిచేసిన సుమతి రంగారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో ఆమె స్థానంలో ప్రభుత్వం కొత్త ఎంపిడిఓ నియమించడం జరిగింది. కొత్త ఎంపిడిఓ మహేందర్ రెడ్డి బుధవారం మండల పరిషత్ కార్యాలయం కు వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ మహేశ్వర్ రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 14 నూతన ఎంపీడీవో గా బదిలీపై వచ్చిన టి శ్రీనివాసులు మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నూతనంగా వచ్చిన ఎంపీడీవో శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా తమ నాయకులతో కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్లా మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాషా, మండల ఉపాధ్యక్షులు రఘు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ ఫాష , ఫారూఖ్ అల్మాయిపేట మల్లేశం, బలాగౌడ్, కాసాల వీర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి దిశగా అడుగులు

– గౌతాపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణం

తాండూర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి :-
తాండూర్ మండలం గౌతాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు బుధవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్బంగా తాండూర్



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్నె నాగప్ప, గ్రామ కమిటీ అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకులు పటేల్ రాం చంద్రా రెడ్డి, రాస్నం మల్ రెడ్డి,మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ షేక్ అజ్మద్ లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినా తదుపరి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాల అభివృద్ధి పనులకోసం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులను విడుదల చేశారని చెప్పారు. ఎన్నడు చేయలేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన తీసుకువస్తానని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ మున్సిపల్ కమిషనర్ గా బలరాం నాయక్

కొడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:



కొడంగల్ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బుధవారం బలరాం నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ప్రవీణ్ కుమార్ రెడ్డి రంగారెడ్డి జిల్లా నార్సింగ్ కు బదలి కావడంతో ఆయన స్థానంలో బలరాం నాయక్ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కొత్తగా వచ్చిన కమిషనర్ బలరాం నాయక్ ను మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయండి

–అఖిల భారత రైతు కూలీ సంఘం

పరిగి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎ.ఐ.కె.యం.ఎస్.) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిగి డివిజన్ పాల కేంద్రంలో బుధవారం గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ విడుదల చేసారు. ఈ సందర్భంగా ఎ.ఐ.కె.యం.ఎస్. జిల్లా



అధ్యక్ష కార్యదర్శులు వై. మహేందర్, బి. మల్లేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 16 న గ్రామీణ భారత్ బంద్ పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని బిజెపి అధికారం లోకి వచ్చిన పది సంవత్సరాలలో రైతులు, కార్మికులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని దాన్ని కప్పిపుచ్చుకోవడానికి మోడీ రకరకాల వేషాలు వేస్తున్నాడన్నాడని అన్నారు. గతంలో రైతు ఉద్యమ విరమణ సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారన్నారు. రైతులకు మద్దతు ధరల చట్టం అమలుకు పూనుకోలేదని, రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పిన ప్రకారం 50 శాతం కలిపి మద్దతు ధర చట్టం చేయాలన్నారు. ఎరువులపై సబ్సిడీలను తగ్గిస్తే ధరలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతు మరింత అప్పుల్లో కూరుకుపోతారన్నారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేసి కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఐ.కె.యం.ఎస్. జిల్లా నాయకులు, శివకుమార్ బసిరెడ్డి, షరీఫ్, శ్రీనివాస్, మాణిక్యం, గణేష్, వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం కృషితో ఎదగాలి

కొత్తూరు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
యువత స్వయం కృషితో ఎదగాలి అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు





బాతుక దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ అన్నారు. బుధవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పెంజర్ల రోడ్ లో నూతనంగా ఎస్.ఎన్ మొబైల్ షాపును బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,ఎమ్మె సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం షాప్ యజమాని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కమ్మరి జయమ్మ జనార్ధన చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్, రాజు,బ్యాగరి రాజు,టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు కడాల శ్రీశైలం, రాజశేఖర్,నరసింహ,కృష్ణ, మల్లేష్,ఆంజనేయులు,పాండు, నరేష్,నరసింహ గౌడ్,రామకృష్ణ,తండా రవి, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# దోమ ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

– లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్

పరిగి, ఫిబ్రవరి 14: (ప్రజా జ్యోతి)
పరిగి నియోజకవర్గం, దోమ మండలం, ఉదన్ రావు పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ కు తిమ్మాయపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 50/%ఖ%/1లో విస్తీర్ణం:1-09 ఎకరాలు భూమి ఉంది. అట్టి భూమిపై 2018 నుండి ఖాస్తులో ఉన్నాడు. గత నాలుగు నెలల క్రితం అయ్యుబ్ భూమిని కొందరు పోలీసుల మద్దతో కబ్జా చెయ్యడం జరిగిందని, కబ్జాకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చెయ్యాలని, కబ్జా ఇప్పించిన పరిగి డీఎస్పీ, దోమ ఎస్సై పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బుధవారం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ మాట్లాడుతూ...దోమ మండలం, తిమ్మాయిపల్లి గ్రామంలో సర్వే నెంబరు 50/%ఖ%/1 లో విస్తీర్ణం:1-09 ఉదాన్ రావు గ్రామానికి చెందిన సయ్యద్ అయూబ్ అనే వ్యక్తి 2018లో తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రాములమ్మ దగ్గర కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. అప్పటినుండి ఆ భూములో ఖాస్తులో ఉండి ఆ భూమి చుట్టూ పెన్సింగ్ కూడా చేసుకున్నాడు. గత 4 నెలలు క్రిందట తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన కొందరు కబ్జా దారులు సయ్యద్ అయూబ్ భూమి పెన్సింగ్ కడీలు విరగొట్టి కబ్జా చేసుకున్నారు. ఇట్టి కబ్జా పై దోమ ఎస్సై, పరిగి డీఎస్పీ కి పిర్యాదు చేసిన పట్టించుకోగపోక భూ యాజమాని అయూబ్ ను భూమిలోకి పోవద్దని ఎస్సై బెదిరించి కబ్జాదారునికి మాత్రం ఎస్సై, డీఎస్పీ ఇద్దరు కబ్జాదారుడు అక్రమంగా పంట వేసుకోవడానికి



సహకరించడం దుర్మార్గం అన్నారు. గత 6 సంత్సరాలుగా ఖాస్తులో ఉన్నా అయూబ్ ను ఖాస్తూను కాపాడవలసిన పోలీసులు ఖాస్తులో ఉన్న అయూబ్ ను బెదిరించి ఖాస్తూ నుండి లేపి కబ్జాదారులకు పోలీస్ లు కబ్జా ఇప్పించడం చట్టావిరుద్ధం అన్నారు. అసలు భూమి కబ్జా ఇప్పించే వంటి, సివిల్ కేసులలోకి పోలీస్ లు జోక్యం ఉండరాదాని అనేక సుప్రీం, హై కోర్ట్ తీర్పులు ఉన్నప్పటికీ డీఎస్పీ, దోమ ఎస్సై అట్టి నిబంధనలను తుంగలో తొక్కిరన్నారు. నాలుగు సార్లు ఎస్సైకి రెండు సార్లు డీఎస్పీకి పిర్యాదు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాని చివరికి అయూబ్ అలాగే అతని స్నేహితుని పై కబ్జాదారులు దాడి చేసిన తరువాత ప్రజా సంఘాల జోక్యంతో వారిపై కేసు నమోదు చేసారని అన్నారు. ఐనా ఇప్పటికి వారిపై తదుపరి చర్యలు తీసుకోవడంలేదని అన్నారు. ఈ ఘటనపై డీజీపీ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేసి, డీఎస్పీ, ఎస్సైలపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఫిబ్రవరి 19 న దోమ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని ప్రజా సంఘాల హెచ్చరించారు.

# ప్రజల చిరకాల కల నెరవేరుతుందా...?

కలగానే మిగిలిపోతుందా...?

– నాగారం మండలం ఏర్పాటు చేయాలని డిమాండ్. – మండల ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు.

ధారూర్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి)
వికారాబాద్ జిల్లా వికారాబాద్ నియోజకవర్గంలో నూతన మండలంగా ఏర్పాటు చేయాలంటూ పలు గామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో వికారాబాద్ నియోజకవర్గంలోని పెద్ద గ్రామంగా ఉన్న ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం కాగా అనివార్య కారణాల వల్ల మండలంగా ఏర్పాటు కాలేకపోయింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలను పునసమిక్ష చేసి జిల్లాలను కూడా తగ్గిసారని వార్తలు వెలువడుతున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకొని మండలంగా ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాగారం గ్రామానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలైన అంతారం,మోమిన్ కలాన్, మోమిన్ కుర్దు, రాజాపూర్,అంపల్లి,గురుదొట్ల, పిసిఎం తండా,మైలారం తరిగోపుల,నాగ్ సాన్ పల్లి,దోర్నాల్,కుమ్మర్ పల్లి మదన్ పల్లి 14 గ్రామాలను కలుపుకొని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నాగారం గ్రామం పెద్ద గ్రామం కావడంతో పాటు మిగిలిన గ్రామాలకు మధ్యలో ఉంటుంది. అలాగే ప్రతివారం నాగారంలో పెద్ద సంత కూడా నిర్వహిస్తారు. ధారూర్ మండల గ్రామాలు రెండు వైపులా విడిపోయి ఉన్నాయి. రైలు మార్గం మండలాన్ని రెండు భాగాలుగా విభజించాయి. ప్రస్తుతం కూడా రైలు పట్టాల ఆవలి వాళ్లు రైలు పట్టాల ఈవలు వాళ్లు అని కూడా వాడుకలో ఉన్నది. నాగారం చుట్టుప్రక్కల గ్రామాలు సుమారు




16-17 గ్రామాలను కలుపుకొని నూతన మండలంగా ఏర్పాటు చేయవచ్చు. నాగారం మండలం కావాలని ప్రజల కోరిక బలంగా ఉంది. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం చొరవ తీసుకొని మండలాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. నాగారం మండలంగా ఏర్పాటు కావాలని ప్రజల చిరకాల కోరిక నెరవేరుతుందా లేక కలగానే మిగిలిపోతుందా వేచి చూడవలసిందే.

## మంథన్ స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డులు

శేరిలింగంపల్లి,ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి):
కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ సిరీస్లో మార్చి 2023 లో అసాధారణ ప్రతిభ కనబరిచిన మంథన్ స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డులు లభించాయి. మంథన్ స్కూల్లోని ముగ్గురు విద్యార్థులు ఈ అవార్డులు గెలుచుకున్నారు. ముంబైలోని లలితలో జరిగిన వేడుకలో ఈ అవార్డులు అందజేశారు. ప్రపంచంలోని 40 పైగా దేశాల నుంచి అత్యుత్తమ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డుల పరీక్షకు హాజరయ్యారు.



విద్యార్థులు కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ ఎకనామిక్స్లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిన హాసిని, ఇషాన్, కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ మ్యాథమెటిక్స్ (కోర్సువర్క్ లేకుండా), కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ ఇన్ఫర్మేషన్ %ఛ% కమ్యూనికేషన్ టెక్నాలజీలో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న వివాన్ కు రెండు అవార్డులు లభించాయి.
ఈ సందర్భంగా మంథన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్,అకడమిక్స్ %ఛ% సోషల్ స్టడీస్ హెడ్ రుచికా ఉపాధ్యాయ మాట్లాడుతూ ఈ అవార్డులు అభ్యాసకులు,సిబ్బంది ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ అవార్డులు అందుకోవడం మా ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రద్ధ, సంకల్పం, తెలివితేటలకు తార్కాణమని తెలిపారు. ఈ విజయాలు ఇతరులకు మార్గం సుగమం చేస్తాయన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలన్నారు. మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ గురించి మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఇంటర్నేషనల్ స్కూల్స్ పార్టనర్షిప్ (ఐ ఎస్ పీ)లో ఒక భాగం. 22 దేశాలలో 80 పైగా పాఠశాలలతో గ్లోబల్ కమ్యూనిటీగా ఉంది. సామాజిక అవగాహన, బాధ్యత గల పౌరులను నిర్మించాలనే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. మంథన్ అనేది పిల్లలు వ్యక్తులుగా ఉండటానికి భయపడకుండా.. వారి కమ్యూనిటీలలో సానుకూల ప్రభావాన్ని సృష్టించడం నేర్చుకునే ప్రదేశం. పాఠశాల దృష్టి విద్యను అందించడం, పిల్లల శ్రేష్ఠతను సాధించడంలో సహాయపడటం, పిల్లల సహజమైన ఉత్సుకతను పెంపొందించడం.

## అజీజ్ నగర్ చౌరస్తాలో బిజెపి పార్లమెంటు నియోజకవర్గం ఆఫీసు ఏర్పాటు

మొయినాబాద్, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ (బిజెపి) చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కార్యాలయాన్ని బుధవారం ఉదయం ప్రారంభించారు. అజీజ్ నగర్ చౌరస్తాలోని మాధవరెడ్డి బిల్డింగ్ లో బిజెపి పార్లమెంటు నియోజకవర్గం కార్యాలయానికి పూజ చేసి ప్రారంభించారు. ఈ పూజా కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, చేవెళ్ల మాజీ శాసనసభ్యుడు కేఎస్ రత్నం, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ సన్వెల్లి ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు జ్ఞానేశ్వర్ భీమేందర్ రెడ్డి , మంగలి పెంటయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మొర నర్సింహ రెడ్డి, కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాజమల్లేష్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, కొండల్ రెడ్డి, బాలకృష్ణ, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, ప్రధాన



కార్యదర్శి రాజు గౌడ్, అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మీరు ఇచ్చిన ఆదేశాలను పాటించండి

రాష్ట్ర సచివాలయంలో సీపీఐ వినతి.

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )
మేడ్చల్ జిల్లా గాజులరామారం డివిజన్ సర్వే నెంబర్



326,329,307,342 లలో అక్రమంగా నిర్మించబడిన 2500 గృహాలను కూల్చివేయ్యాలని మీరు గత సంవత్సరం మే నెల 13 వ తేదీన జారీచేసిన ఆదేశాలను ఇప్పటివరకు అమలు చేయకుండా మరిన్ని అక్రమ నిర్మాణాలు ఏర్పడుతున్నాయని కావున వెంటనే వాటిని కూల్చివేయ్యకుండా తాత్సారం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకొని అక్రమ కట్టడాలను కూల్చివేయ్యాల్సిందిగా నేడు సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,హరినాథ్, నాయకులు ప్రభాకర్ నేడు తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మునిసిపల్ సెక్రెటరీ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయంగా ప్రభుత్వ భూమిని దళారులు పేద ప్రజల నుండి 10 నుండి 15 లక్షలు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని, దీని పై సీపీఐ అనేక పోరాటాలు చేసి,పత్రికలలో వార్తలు వస్తే నాడు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చి 2500 అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే కూల్చివేయ్యాల్సిందిగా మునిసిపల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జరిచేసారని కానీ కలెక్టర్, ఆర్ డి ఓ,ఎమ్ ఆర్ ఓ లు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇంకా వేలాదిగా కొత్త నిర్మాణాలు వెలిసాయని,అపుడపుడు తూతుమంత్రంగా చర్యలు తీసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని వెంటనే మీరిచ్చిన ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.

## పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన వీర జవాన్లకు ఘన నివాళులు

కోడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని శివాజీ చౌక్ లో బుధవారం అమ్మానాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ కు చెందిన 40 మంది వీరమరణం పొందిన జవాన్లను స్మరించుకొని వారి ఫోటోలకి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా 2019 ఫిబ్రవరి 14న జమ్మూ శ్రీనగర్ జాతీయ రహదారిలో మన సైనికులు వాహనాలలో వెళుతున్న క్రమంలో పుల్వామా



లోని అవంతిపురం సమీపంలో ఉగ్రవాదులు ఆత్మాహుతి బాంబు దాడి జరిగిన సంఘటనలో మన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 40 మంది ఉగ్రదాడిలో వీరమారణం పొందారని. 40 మంది జవాన్లు చనిపోవడానికి మేమే కారణమని ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థ జైష్ – ఏ– మహమ్మద్ ప్రకటించడం జరిగిందని, తెలియజేశారు. ఆ సంస్థకు చెందిన వారి నీ భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు మన దేశ భద్రతాబలగాలు మట్టుబెట్టాయని తెలియజేశారు. కార్యక్రమంలో అమ్మానాన్న ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్ , అరవింద్ , అనిల్, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

కొడంగల్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో గల నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ పాఠశాలలో సరస్వతీ మాత జన్మదినం ( వసంత పంచమి వేడుకలు ) ఘనంగా నిర్వహించారు. అంతకుముందు పాఠశాలలో సరస్వతి దేవి చిత్రపటానికి పురోహితులచే పూజలు నిర్వహించిన అనంతరం చిన్నారులు వారి తల్లిదండ్రుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం నవీన ఆదర్శ ప్లే అండ్ హై స్కూల్ పాఠశాల నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ ను పాఠశాల ఫౌండర్ రిటైర్డ్ టీచర్ వెంకటయ్య ముదిరాజ్ పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మి వెంకటయ్య ముదిరాజ్ పాఠశాల ప్రిన్సిపల్ , వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ఫౌండర్, మరియు కరస్పాండెంట్ లను ప్రిన్సిపాల్ , వైస్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ రాజ్ ముదిరాజ్ వైస్ ప్రిన్సిపాల్ సంతోష నరేష్ రాజ్ ముదిరాజ్, మరి ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటైన్ డే సందర్భంగా అమేజాన్ ఇన్ ద్వారా 1200పైగా బొకే ఆప్షన్స్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి) :
అమెజాన్ ఆన్లైన్లో వాలంటైన్ డే సందర్భంగా, 46 పట్టణాల్లో 3000కి పైగా పిన్ కోడ్స్ లో అమేజాన్ వారి కొత్త,నమ్మకమైన సేవతో తాజా ప్రీమియం నాణ్యతా పూల బొకేలతో ప్రేమికులకు ఆప్షన్స్ అందించింది. 30 రకాల పూలతో 1200 బొకేల విస్తృత శ్రేణి నుండి ఎంచుకోవడానికి కస్టమర్స్ కు ఆప్షన్స్ ఉన్నాయి. ప్రతి సందర్భానికి తగిన పరిపూర్ణమైన ఏర్పాటును ప్రతి కస్టమర్ కు ఇది అందిస్తుంది. ఈ ప్రేమ సీజన్ లో కస్టమర్స్ అత్యంత ఎక్కువ ప్రయోజనం పొందడాన్ని నిర్థారించడానికి, అమేజాన్.ఇన్ అదే రోజు డెలివరీ ఆప్షన్ ను 60% తగ్గింపుతో అందిస్తోంది, రూ.3000కి పైగా ఆర్డర్స్ కోసం ఎంపిక చేసిన కార్డ్స్ పై నో కాస్ట్ ఈఎంఐ,ఎంపిక చేసిన డెబిట్,క్రెడిట్ కార్డ్స్ పై 10% వరకు తక్షణ డిస్కౌంట్ అందచేస్తోంది. ఈ సందర్భంగా కే.ఎన్ శ్రీకాంత్, డైరెక్టర్, హోమ్, కిచెన్,అవుట్ డోర్స్, అమేజాన్ ఇండియా కంపెనీ నిబద్ధత గూర్చి పునరుద్ఘాటిస్తూ ఇలా అన్నారు,సాటిలేని కస్టమర్ అనుభవాలు అందచేయడానికి "అమేజాన్.ఇన్ ద్వారా తాజా పూల బొకేలు పరిచయం చేయడానికి మేము ఉల్లాసోత్సాహాలు కలిగి ఉన్నాము, కస్టమర్స్ ఎంపిక చేయడానికి మరిన్ని బహుమతుల ఆప్షన్స్ తో సౌకర్యవంతమైన ,నమ్మకమైన గమ్యస్థానాన్ని అందిస్తున్నాము. ఈ సేవలు 3000 పిన్ కోడ్స్ లో లభిస్తోంది, ఈ ప్రాంతాల్లో కస్టమర్స్ యొక్క విభిన్నమైన అవసరాలు,ప్రాధాన్యతలను ఇది తీరుస్తుంది. విలక్షణమైన డిజైన్స్ సమూహాన్ని కేటాయించే విస్తృత శ్రేణిలో నిపుణులైన ఫ్లోరిస్ట్స్ మా వద్ద ఉన్నారు,మా పూల ఏర్పాట్లు ఆ పరిపూర్ణమైన క్షణాన్ని సృష్టించడానికి ఉత్తమమైన నాణ్యతను నిర్ధారిస్తాయి.

## చేగుర్లో సాయిబాబా 15వ వార్షికోత్సవం

పల్లకి సేవలో పాల్గొన్న ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ దంపతులు

కొత్తూరు ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో సాయిబాబా 15వ వార్షికోత్సవం సందర్భంగా ఎంపీపీ ప్రియాంక శివశంకర్



గౌడ్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో ఉమ్మడి ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి )
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కైసర్ నగర్ పరిధిలో సాయిబాబా వాగ్దేవి స్కూల్ ప్రారంభో త్సవంలో పాల్గొన్న 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి సీనియర్



నాయకులు కస్తూరి బాలరాజ్ కమలాకర్ ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ డివిజన్ జనరల్ సెక్రెటరీ నవాబ్ భాయి గారు అజయ్ గుప్తా మురళీకృష్ణ చిన్న చౌదరి మహేందర్ రెడ్డి తదితర నాయకులు

### వీగిపోయిన జగిత్యాల మున్సిపల్

# అవిశ్వాస తీర్మానం.. హాజరుకానీ కౌన్సిలర్లు

– సమయాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డ కౌన్సిలర్ జయశ్రీ



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):** జగిత్యాల మున్సిపల్లో గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ వర్గపోరుతో విభేదాలు పొటెత్తడంతో మున్సిపల్ ఇంచార్జి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని గత నెలలో కొంత మంది కౌన్సిలర్లు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఫిబ్రవరి 14 తారికున 11 గంటలకు అవిశ్వాస తీర్మానానికి నోటీస్ జారి చేయడం జరిగింది. అయితే అవిశ్వాసం నెగ్గాలంటే 2/3 ప్రకారం 31 మంది కౌన్సిలర్లు హాజరై ఓటింగులో హాజరు కావాలే. కానీ 10 మంది మాత్రమే హాజరు కావడంతో అవిశ్వాసం వీగిపోయిందని ప్రిసైడింగ్ అఫిసర్ ఆర్డీవో తెలిపారు. అనంతరం 35 వార్డుకు చెందిన కౌన్సిలర్ అనుమండ్ల జయశ్రీ మాట్లాడుతూ ఎవరైతే అవిశ్వాసం పెట్టాలని సంతకాల సేకరణతో కౌన్సిలర్లు వినతిపత్రం ఇచ్చారో వారు జగిత్యాల పట్టణ ప్రజలకు సమాధానం చెప్పాలని తోటి సహచర కౌన్సిలర్ల మరియు అధికారుల సమయాన్ని వృధా చేస్తూ రాజ్యాంగాన్ని అవహేలన చేస్తూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ఇష్టం వచ్చినట్టు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. జగిత్యాల ఎమ్మెల్యే బీసీ మహిళలకు అవకాశం ఇవ్వకుండా ఉన్నత వర్గానికి చెందిన ఒక పురుషునికి ప్రాధాన్యత ఇస్తూ కుర్చీలో కూర్చోబెడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 18 సవరణ చేస్తూ జీవో నెంబర్ 7 ప్రకారం ఎలక్షన్ కమిషన్ ద్వారా నోటీస్ జారీ చేసిన తర్వాత ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చైర్మన్ ఎన్నిక నిర్వహించవచ్చని గవర్నమెంట్ ఆర్డర్ లో ఉందని జయశ్రీ సూచించారు.

### నారాయణపూర్ సమ్మక్క

# సారలమ్మ జాతర ప్రచార రథం ప్రారంభం

– భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరలో ఏర్పాట్లు

– కమిటీ చైర్మన్ మూల హరీష్ గౌడ్





**సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి)** నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జాతర కమిటీ చైర్మన్ యువ నేత మూల హరీష్ గౌడ్ తెలిపారు బుధవారం ప్రచార వాహనాన్ని ప్రారంభించారు సమ్మక్క సార్లమ్మ జాతర స్థలాన్ని చదును చేయించి గద్దెలకు సుందరంగా తీర్చిదిద్దారు అంతేకాకుండా జాతరకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యంతో పాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేసినట్లు హరీష్ గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ మూల హరీష్ గౌడ్ మాట్లాడుతూ నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు దాదాపు లక్ష మంది ప్రజలు భక్తులు హాజరవుతారని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేసినట్లు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మూల హరీష్ గౌడ్ సూచించారు సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం వచ్చే భక్తుల కు రోడ్డు సౌకర్యం కల్పించి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు కనువిని ఎరుగని రీతిలో నారాయణపూర్ సమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని ప్రజా ప్రతినిధుల అధికారుల కమిటీ సభ్యుల సహాయ సహకారాలతో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తామని మూల హరీష్ గౌడ్ పేర్కొన్నారు

# గోపా ఆధ్వర్యంలో యువతి చదువుకు ఆర్థిక సహాయం అందజేత



**రుద్రంగి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పల్లి మనీషా అనే నిరుపేద యువతి రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది.. యువతి కుటుంబ పరిస్థితులు,ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్న గోపా(గౌడ్స్ అఫీషియల్స్%డ% ప్రొఫెషనల్) సభ్యుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్ ముందుకు వచ్చి యువతి చదువు నిమిత్తం 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం రోజున రుద్రంగి మండల కేంద్రంలో కుటుంబ సభ్యులకు అందజేశారు.. వారు మాట్లాడుతూ ఆర్థికంగా లేని గౌడ కులస్తులకు అండగా గోపా కమిటీ పని చేస్తుందని అన్నారు.మనీషా తండ్రి మరణించడంతో వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని తెలుసుకొని మనీషా చదువు కోసం సహాయం చేయడం జరిగిందని అన్నారు.చదువుకోవలని ఉండి ఆర్థికంగా లేని గౌడ యువతి యువకులకు గోపా కమిటీ అండగా ఉండి సహాయం చేస్తుందని అన్నారు.గౌడ్ ల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మర్రిపెల్లి చక్రవర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మీనారాయణ గౌడ్,అంజయ్య వేములవాడ గోపా అధ్యక్షుడు సంపత్ గౌడ్,రాంగోపాల్,మర్రిపెల్లి అంతయ్య, రుద్ర%శీ%గి మండల ఆడహక్ కమిటీ సభ్యులు మర్రిపెల్లి ప్రశాంత్,శ్రీవర్షగౌడ్,గంధం మనోజ్,రుద్ర%శీ%గి గౌడ సంఘం అధ్యక్షులు పల్లి గంగాధర్,అంజయ్య,భూమయ్య,నరవేణి సత్తయ్య,మోతె నర్సయ్య,బండపల్లి చిన్ననర్సయ్య తదితరులు పాల్గొన్నారు..

# రామగుండం సీపీగా బాధ్యతలు స్వీకరణ

– ఎం శ్రీనివాసులు ఐపిఎస్





**పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఫిబ్రవరి 14:** రామగుండం పోలీస్ కమిషనర్ గా ఎం. శ్రీనివాసులు ఐపీఎస్., (డిఐజి) బుధవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుదీర్ కేకన్ ఐపిఎస్.,గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, మంచిర్యాల ఏసీపీ తిరుపతి రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు సిఐలు, ఎస్ఐలు మర్యాదపూర్వకంగా సీపీ ని కలసి మొక్కలను అందజేశారు. అనంతరం మంచిర్యాల డీసీపీ, ఏసీపీ లతో సమీక్ష నిర్వహించి రామగుండం పోలీస్ కమిషనరేట్ భౌగోళిక పరిస్థితులు ఏ తరహా నేరాలు ఎక్కువగా నమోదవుతున్నాయి తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరణ

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి)** మున్సిపల్ కమిషనర్గా వేణుమాధవ్ బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన వేణుమాధవ్ సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు అనంతరం పలువురు కమిషనర్ కు పూల గుచ్చం అందించి శు భాకాంక్షలు తెలియజేశారు



# అలరించిన శతగలార్చన

– 130 మంది గాయకులచే అన్నమయ్య కీర్తనల గానం

– అన్నమయ్య కీర్తనలతో మారుమ్రోగిన వెంకటేశ్వర మందిర ప్రాంగణం

–.భారతీయ సంగీతంలో కర్ణాటక సంగీతం ఒక శైలి

– కోరుట్లలో వాంగ్మయి శిక్షణాలయం అధ్వర్యంలో అపురూప వేడుక





**కోరుట్ల ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి:** భారతీయ శాస్త్రీయ సంగీతంలో కర్ణాటక సంగీతం ఒక శైలి అని కర్ణాటక నిజామాబాద్ ప్రభుత్వ సంగీత పాఠశాల అధ్యాపకురాలు స్వప్నరాణి అన్నారు. సామవేదం నుంచి ఉద్భవించింది కర్ణాటక సంగీతం. దక్షిణ భారత దేశంలోని అనేక రాష్ట్రాల్లో కర్ణాటక సంగీతం బహుళ ప్రచారంలో ఉండడంతో పాటు అనేక మంది సుప్రసిద్ధ పండితులు ఉన్నారని అన్నారు. శాస్త్రీయ సంగీతం పట్ల అభిరుచి రోజురోజుకు పెరుగుతుందని వివరించారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి మందిరంలో శ్రీ వాంగ్మయి సంగీత శిక్షణాలాయం అధ్వర్యంలో శతగలార్చన సమ్మోహన భరితంగా జరిగింది. ఒకవంద ముప్పయి మంది గాయకులు ఏకకాలంలో అన్నమయ్య కీర్తనలను శ్రుతి బద్ధంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా హాజరైన కర్ణాటక సంగీత అధ్యాపకురాలు స్వప్నరాణి మాట్లాడారు. అంతకు ముందు ఉదయం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం నుంచి నగరసంకీర్తనతో గాయకులు వెంకటేశ్వరస్వామి మందిరానికి చేరుకున్నారు. తొలుత కాసేపు త్యాగరాజ స్వామి, అన్నమయ్య కీర్తనలను స్వప్నరాణి ఆలపించారు. తర్వాత వాంగ్మయి శిక్షణాలయ నిర్వాహకురాలు స్వాతి అన్నమయ్య కీర్తన ఆలపించారు. అనంతరం 130 మంది గాయకులు అయిదు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు. మొదట కొండలలో నెలకొన్న కోనేటిరాయడు వాడు... నారాయణతే నమో నమో.... వేదం బెవ్వని వేదేకేడిది... తందనాన భళా తందనాన... కీర్తనలు వరుసక్రమంలో ఆలపించారు. చివరగా అదివో అల్లదివో ... శ్రీహరివాసము అనే కీర్తనలతో ముగించారు. చిన్నారులు కీర్తనల ఆలాపనతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ప్రేక్షకులు, శ్రోతలు కీర్తనలు విని మైమరిచి పోయారు. ఎంతో చక్కగా శ్రుతిలో కీర్తనలు ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన పట్టణ ప్రముఖులు చిన్నారుల కీర్తనల ఆలాపనతో పరవశించారు. ఒకే రకమైన సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన గాయకులు భారతీయ వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించారు. శతగలార్చనలో పాల్గొన్న గాయకులకు ప్రశంస పత్రాలను అందజేశారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ తబలా, మృదంగం, వాయిలిన్ వాయిద్య విద్వాంసులు శంకర్ సింగ్ చౌహాన్, వీరస్వామి, విశ్వనాథ శాస్త్రిలు వ్యాయిద్య సహకారం అందించారు. శాస్త్రీయ సంగీతంతో పిల్లల్లో సంస్కారం అలవడుతుందని కోరుట్ల మున్సిపల్ ఛైర్పర్సన్ అన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే సంగీతం లాంటి ఫైన్ ఆర్ట్స్ కళలను నేర్పాలని సూచించారు. ప్రతి ఏడాది ఇలాంటి శత గలార్చన కార్యక్రమాలను నిర్వహించాలని వాంగ్మయి శిక్షణాలయ నిర్వాహకురాలు గిన్నెల స్వాతిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చేర్మెన్ అన్నం లావణ్య అనిల్, కొత్త సురేష్ తునికి భాస్కర్, ఇందూరి సత్యం, బలే నర్సయ్య, మరియు సంగీత అభిమానులు పాల్గొన్నారు.

## మార్చ్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

– జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం నాగైలేశ్వర్

**పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఫిబ్రవరి -14:** 2023-24 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మార్చ్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఁజిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ ,బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార ఎ ే త ్ న ా ల న ం https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ ఆ ప్రకటనలో కోరారు.

## సరస్వతి దేవి ఆరాధన వల్ల సద్బుద్ధిని పొందుతారు

భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నాగరాజు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి)** సరస్వతి దేవి ఆరాధన వల్ల పిల్లలు సద్బుద్ధిని పొందుతారని అమ్మ దగ్గర అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞాన రాశులవుతారని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు అన్నారు. బుధవారం సుల్తానాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేసి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా సంస్థ సభ్యులు శివజ్యోతి, మంజుల, శ్రీనివాస్ గ్రామస్తులు దేవర్నేని శోభారాణి పంగ భాస్కర్, పాత తిరుపతయ్య సులోచన సృజన పద్మ తదితరులు పాల్గొన్నారు.



# అత్యుత్తమ సేవలనందించారు

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**పెద్దపల్లి, ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి -13:** జిల్లాలోని గ్రామాల సమగ్రాభివృద్ధి దిశగా గ్రామీణ శాఖలకు అధిపతులుగా సంబంధిత అధికారులు అత్యుత్తమ సేవలనందించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కొనియాడారు. రాష్ట్రంలో నిర్వహించిన గ్రామీణ పంచాయతీ అధికారుల బదిలీ నేపథ్యంలో బదిలీపై వెళుతున్న జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓలకు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలలో మనం 25 నుంచి 30 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తామని, చివరకు మనల్ని గుర్తు పెట్టుకునేది ప్రజలతో మనం వ్యవహరించిన తీరు, ఆపదలో వచ్చినప్పుడు వారికి కల్పించిన ధైర్యం, మనం పని చేసేటప్పుడు మన సహ అధికారులతో, సిబ్బందితో ప్రవర్తించిన తీరును చివరి వరకు జ్ఞాపకం పెట్టుకుంటారని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి బాటలో నడుపుతూ జాతీయ స్థాయిలో అనేక అవార్డులు సాధించడంలో సంబంధిత శాఖలకు నాయకత్వం వహిస్తూ జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీధర్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్ ల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు. అసెంబ్లీ ఎన్నికలను సమర్థవంతంగా, పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడంలో అధికారులు కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రజలలో సైతం మంచి పేరు సాధించడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, పెద్దపల్లి జిల్లాలో గ్రామాలను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కృషి చేసారని కలెక్టర్ అన్నారు. ప్రశాంత వాతావరణంలో పని రాబట్టు కోవడంలో ఒత్తిడిని తట్టుకుంటూ జెడ్పి సిఈఓ శ్రీనివాస్ మంచి పనితీరు కనబరిచారని, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ఎన్నికలను జెడ్పి సిఈఓ పారదర్శకంగా నిర్వహించారని అన్నారు. ఎన్నికల సమయంలో ఉన్నతాధికారులపై ఒత్తిడి రాకుండా పనిచేసినందుకు అధికారులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ కు ఒక పని ఒకసారి చెపితే వెంటనే దానిని పూర్తిచేసే నైజం ఉందని, గత ఆరు నెలలుగా ఆయనతో కలిసి పనిచేయడం సంతృప్తి అందించిందని కలెక్టర్ తెలిపారు. డి.పి.ఓ. చంద్రమౌళి జిల్లాలో 263 గ్రామ పంచాయతీలను నిర్వహిస్తూ పకడ్బందీగా ఫైలింగ్ చేస్తూ ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేస్తూ కలెక్టర్ పనితీరును సులభతరం చేశారని, పంచాయతీ లలో వినూత్న కార్యక్రమాలు అమలు చేసేందుకు అనేక సలహాలు, సూచనలు అందించారని, పెద్దపల్లి జిల్లాలోని అధికారులు ప్రజలకు మంచి చేసే దిశగా ముందుకు సాగుతున్నారని అన్నారు. భవిష్యత్తులో సైతం వారు పని చేసే జిల్లాలో సైతం తమ ప్రతిభను చుపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి ఫలితాలు సాధించాలని, వీరు ప్రారంభించిన మంచి కార్యక్రమాలు కొనసాగిస్తూ, గ్రామాలను మరింత అభివృద్ధి చేసే బాధ్యతను నూతన అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిఅదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ విధి నిర్వహణలో బదిలీలు సహజమని, పెద్దపల్లి జిల్లాలో కలెక్టర్ ఆదేశాలతో అధికారులు చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల అన్ని కార్యక్రమాలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందంజలో ఉందని అన్నారు. భవిష్యత్తులో సైతం ముగ్గురు అధికారులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని, వారి కుటుంబ బాధ్యతలు తీర్చుకుంటూ ఒత్తిడి లేకుండా జీవితం సాఫీగా జరిగిపోవాలని, ఉద్యోగ విధులలో సైతం అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూలి గ్రామ పంచాయతీ వ్యవస్థ సమర్థవంతంగా జరగాలంటే గ్రామీణ అభివృద్ధి అధికారి, జడ్పీ సీఈఓ, పంచాయతీ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని, గత ఆరు నెలలుగా వీరి పనితీరు గమనించగా నిబంధనల మేరకు కట్టుదిట్టంగా విధులు నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సైతం వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిబంధన ప్రకారం నిర్వహించారని, ఇదే విధంగా భవిష్యత్తులో సైతం బదిలీపై వెళ్తున్న జిల్లాల్లో సైతం మంచి పనితీరును కనబరిచి వారి బాధ్యతలు నెరవేర్చాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు. బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ, పెద్దపల్లిలో పనిచేయడం చాలా సంతృప్తి అందించిందని, జిల్లా ఉన్నతాధికారులంతా జిల్లా అధికారులతో స్నేహపూర్వకంగా ఆహ్లాద వాతావరణంలో పని చేయడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించడం కోసం సమన్వయంతో పనిచేయడం జరిగిందని అన్నారు. మానవతా దృక్పథంతో జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తూ అధికారులను ప్రోత్సహిస్తూ మంచి ఫలితాలు రాబట్టుకుంటున్నారని, కలెక్టర్ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషాన్ని అందించిందని, జాతీయ అవార్డులు తీసుకునే సమయంలో ఢిల్లీ విజ్ఞాన్ భవన్లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం చాలా సంతృప్తి నిచ్చిందని అన్నారు. బదిలీ పై వెళ్తున్న లిజడ్పీ సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ,లి గత 3 సంవత్సరాల కాలంగా పెద్దపల్లి జిల్లాలో పనిచేయడం సంతృప్తినిచ్చిందని , పెద్దపల్లి జిల్లాలో ప్రజా ప్రతినిధులు సైతం అధికారులకు సంపూర్ణంగా సహకరిస్తూ అభివృద్ధి బాటలో పయనించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు.మంథని వరదల సమయంలో విధులు నిర్వహించి లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు.బదిలీపై వెళ్తున్న జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాని వదిలి వెళ్లడం కొంత బాధగా ఉందని, జిల్లాలో ఉన్నతాధికారులు, అధికారులతో మంచి స్నేహపూర్వక వాతావరణంలో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం సృష్టించారని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రణాళిక ప్రకారం ఎన్నికలు పారదర్శకంగా ఒత్తిడి లేకుండా నిర్వహించడం జరిగిందని తెలిపారు.అంతకుముందు బదిలీపై వెళ్తున్న అధికారులతో తమకు ఉన్న అనుభవాలను తెలియజేస్తూ జిల్లా అధికారులు వారి అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదిలీపై వెళ్తున్న జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సునీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చేయూతనందించాలి

ఇల్లందు, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:
ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు చేయూత అందించాలని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. పోలారపు పద్మ కోరారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయిలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులలో వ్యాకరణ,గణిత శాస్త్ర మెలకువలను నేర్పే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డిగ్రీ స్థాయిలో విద్య నభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల చేత నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం పిల్లల కోసం తొలిమెట్టు కమ్యూనిటీ మూమెంట్ అనే కార్యక్రమాన్ని భాగంగా కళాశాల



నందు పిల్లల కోసం తొలిమెట్టు వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గొప్ప అవకాశమని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తొలిమెట్టు వాలంటీర్లు చేయూత ఇవ్వాలని కోరారు. పిల్లల కోసం తొలిమెట్టు కార్యక్రమంలో రాష్ట్ర కన్సల్టెంట్స్ గా పనిచేస్తున్న జి. రోమిల్లా, అఫ్రా ఫాతిమా, బి అభిజిత్ విద్యార్థులతో మమేకమై వాలంటీర్లలో నాయకత్వ లక్షణాలను పెంచే ప్రయత్నంలో భాగంగా వారికి వివిధ అంశాలలో నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం సంతోషకరమన్నారు. డిగ్రీ స్థాయి విద్యార్థులలో ఆత్మస్థైర్యం నింపుతూ భావి జీవితంలో సమాజంతో ఎలా ఉండాలనేటటువంటి విషయాలలో మెలకువలను నేర్పించారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి. రాజు, వైస్ ప్రిన్సిపల్ ఎస్. బిందు శ్రీ, అకాడమిక్ కోఆర్డినేటర్ జి. శేఖర్, బి.చెంచు రత్నయ్య, బి. సరిత, యం.రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు శ్రమల ప్రారంభ సూచికగా భస్మ బుధవారం

సత్తుపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):
ఏసుక్రీస్తు పొందిన శ్రమల ప్రారంభ సూచకగా భస్మ బుధవారంను ప్రపంచ క్రైస్తవ భక్తులు అందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. ఈ సందర్భంగా ఈ



కార్యక్రమాన్ని సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చ్ ఆవరణలో విచారణ గురువులు రెవ"ఫాదర్ విన్సెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రార్థనలో ఫాదర్ విన్సెంట్ ప్రసంగిస్తూ క్రీస్తు పొందిన శ్రమలకు ప్రతీకగా40 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ ప్రార్థనలలో 80 మంది విశ్వాసులు ఉపవాస దీక్ష చేపట్టడం చాలా సంతోషాన్నిచ్చిందని, వారు ఉపవాసాన్ని ఆచరించడమే కాకుండా తోటి వారికి సహాయం చేస్తూ, త్యాగనిరతి తో ఉండాలని నిత్యం ప్రార్ధనలో దేవాది దేవునికి దగ్గరగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవ" ఫాదర్ కృపా చారి, సహాయక గురువులు జానెస్, కన్యకాస్త్రీలు (సిస్టర్స్) అధిక సంఖ్యలో విశ్వాసులు మరియు సంఘస్తులు పాల్గొన్నారు.

## విద్యలో అభివృద్ధిని సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### పదవ తరగతి,ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థులు వీడ్కోలు సభలో జిసిడిఓ భూలక్ష్మి.

ముదిగొండ, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
విద్యలో విద్యార్థిని, విద్యార్థులు అభివృద్ధి సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జిసిడిఓ భూలక్ష్మి అన్నారు.మండల పరిధిలో న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ



బాలికల విద్యాలయం,ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని,విద్యార్థుల వీడ్కోలు సభ బుధవారం జరిగింది.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని కోరారు.ఎంఈఓ బివి రామాచారి మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో కెజిబివి ఎస్ఓ బండారు ఇందిరా, ఎంపిటిసి సభ్యురాలు నానబాల మాధవి,గ్రామ మాజి సర్పంచ్ వాగదాని కన్నయ్య,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సాంబశివరావు,పాఠశాల కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడుసేవాలాల్ జయంతి సందర్భంగా బంజారా ఉద్యోగస్తులకు సెలవు.

### సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి లైవ్ జిల్లా ఇన్చార్జి బాలు నాయక్

కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:
బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా



ఎస్టీ (లంబాడ) కమ్యూనిటీ ప్రభుత్వ ఉద్యోగులకు నేడు ఫిబ్రవరి 15న సేవాలాల్ జయంతి సందర్భంగా ప్రత్యేక సాధారణ సెలవు మంజూరు చేసింది. అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని బాలు నాయక్ అన్నారు. లంబాడీల ఐక్యవేదిక "లైవ్" ఖమ్మం జిల్లా ఇన్చార్జి బాలు నాయక్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 1739 సంవత్సరం ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సేవాఘడ్ లో సేవాలాల్ జన్మించారని ఆయన బంజారాల విశ్వాసం అని అన్నారు. తన బోధనలు, కీర్తనలతో లంబాడీలు ఎంతో గౌరవించబడ్డారని పలువురు బంజారా మేధావులు తెలియపరుస్తూ ఉంటారని తెలిపారు. అదేవిధంగా లంబాడీ ల అణిచివేతకు వ్యతిరేకంగా వారి హక్కుల కోసం 18వ శతాబ్దంలో జరిగిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన సేవలాల్ మహారాజ్ ను తమ ఆరాధ్య దైవంగా బంజారా లు కొలుస్తూ ఉంటారని తెలియపరుస్తూ నేడు సేవాలాల్ జయంతిని ప్రతి తండాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేత

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:
బీసీ, ఎస్సీ, గిరిజన సంక్షేమ, మైనార్టీ శాఖల్లో జూనియర్ లెక్చరర్లు, పిజిటిలు, లైబ్రరియన్లు, ఫిజికల్ డైరెక్టర్లుగా ఎంపికైన 61 మంది అభ్యర్థులకు 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేయనున్నందున హైదరాబాద్ తీసుకెళుటకు ఉచిత బస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ చాంబర్ లో ఎంపికైన జూనియర్ లెక్చరర్లు, పిజిటిలు, లైబ్రేరియన్లు, పిడిలను హైదరాబాద్ తీసుకెళ్లే అంశంపై బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖల్లో జూనియర్ లెక్చరర్లు, పిజిటీలు, లైబ్రరేయన్లు మరియు పీడీలుగా ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగ నియామక పత్రాలును ముఖ్యమంత్రి అందచేయనున్నందున హైదరాబాద్ తీసుకెళ్లాల్సి ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులు తిరిగి క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖలో 34 మంది, ఎస్సీ సంక్షేమ శాఖలో 11 మంది, గిరిజన సంక్షేమ శాఖలో 12 మంది, మైనారిటీ సంక్షేమ శాఖలో 4గురికి గురువారం నియామక ఉత్తర్వులు అందచేయనున్నట్లు చెప్పారు. మొత్తం 61 మందిని హైదరాబాద్ తీసుకెళ్లేందుకు కొత్తగూడెం నుండి రెండు ఉచిత బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి బస్సుకు ఇద్దరు లైజన్ అధికారులను ఏర్పాటు చేయాలని చెప్పారు. హైదరాబాద్ వెళ్లే అభ్యర్థుల సమాచారం పోర్టల్ లో నమోదు చేయాలని చెప్పారు. ఉదయం 5.30 గంటలకు కొత్తగూడెం నుంచి రెండు బస్సులు బయలుదేరి, నిర్దేశించిన సమయంలోగా హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియానికి చేరుకోవాలని ఆమె సూచించారు. ఇందుకొరకు ఆయా శాఖల అధికారులు నియామకపు ఉత్తర్వులు అందుకోనున్న



అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందించి సమాయత్తం చేయాలని చెప్పారు. దూరపు ప్రాంతాలల్లో ఉన్న అభ్యర్థులు ముందుగానే కొత్తగూడెం చేరుకునే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రవీంద్రనాథ్, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, బిసి గురుకుల జిల్లా కన్వీనర్ బ్యాల రాణి, ఎస్సి రీజనల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష, ఎస్సి అభివృద్ధి అధికారి అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంక్షేమాధికారిణి విజేత...

### గుడ్ల నాణ్యతలో లోపం ఉంటే చర్యలు తీసుకుంటాం..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 14, ప్రజాజ్యోతి:
గుడిపాడు అంగన్వాడి కేంద్రాన్ని బుధవారం జిల్లా సంక్షేమాధికారిణి



శ్రీమతి వేల్పుల విజేత ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని స్టాక్ ని తనిఖీ చేశారు. పిల్లల హాజరు, గర్భిణులు, బాలింతల హాజరు నమోదు మొదలగు వివరాలు పరిశీలించారు. దానిని స్టాక్ రిజిస్టర్ తో సరి పోల్చుకున్నారు. కేంద్రాలకు ఎన్ని గుడ్లు వేస్తే అన్నింటికే సంతకం చేయాలని, తక్కువ వేసుకుని ఎక్కువకు సంతకం చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పిల్లల పోషణకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, గుడ్ల నాణ్యతలో లోపం ఉంటే తిరస్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తక్షణమే తన దృష్టి కి తీసుకు రావాలని సూచించారు. సంబంధిత సిడిపివోలు, సూపర్ వైజర్లు కేంద్రాలను విస్తృత తనిఖీలు చేయాలని ఆదేశించారు. సరుకుల పంపిణీ లో నాణ్యతా ప్రమాణాలు లేకుంటే కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ చేయడానికి సిఫారసు చేస్తామన్నారు. జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు గుడ్లు, పాలు తదితర పౌష్టికాహారం సరఫరా చేసే సంస్థలు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, సకాలంలో సరఫరా చేయాలని పేర్కొన్నారు. నాణ్యత లేని ఆహార వస్తువులను సరఫరా చేస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని, వారి సంస్థను బ్లాక్ లిస్ట్ చేసేందుకు మహిళా శిశు సంక్షేమశాఖ సంచాలకులకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు.

## కల్లూరు సొసైటీలో లుకలుక'లు

### ధాన్యం కమిషన్ కాజేశారని ఆరోపణ
### సొసైటీ చైర్మన్,సీఈవో నియామకం అక్రమేనంట.!
### ఎన్నికల కోసం కులాలను సైతం మార్చిన వైనం

కల్లూరు ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
ఒక్క ఫిర్యాదుతో లక్షల కుంభకోణం వెలుగులోకి...సొసైటీ సిబ్బంది చేతివాటంతో చిత్తయిన తాత్కాలిక ఉద్యోగులు. రికార్డులలో అవకతకలు, కంప్యూటర్ లో మార్పు చేర్పులు ఏకంగా నకిలీ ఎన్నికలు.అక్రమ పద్ధతిలో అధికారంలోకి.ఒకటా?రెండా? ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న అవినీతి,అక్రమాలకు నిలయముగా కల్లూరు సహకార సంఘం.సొసైటీ డైరెక్టర్లు,తాత్కాలిక సిబ్బంది ఫిర్యాదుతో వెలుగులోకి.....ఎవరి చేతివాటం ఎంత?అందిన కాడికి దండుకొనే ప్రయత్నంలో ఇష్టానుసారంగా వ్యవహరించారని సొసైటీ డైరెక్టర్ లే బహిరంగంగా ఆరోపణలు.ప్రస్తుతం కల్లూరు సొసైటీలో జరిగిన అవినీతిపై మండలంలో తలెత్తుతున్న అనేక ప్రశ్నలు.గత ప్రభుత్వంలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా సహకార సంఘానికి ప్రభుత్వం కమిషన్ ఇచ్చింది.కష్టపడి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన సొసైటీ సిబ్బందికి వచ్చిన కమిషన్ లోని 10 శాతం కమిషన్ ఇస్తుంది.కానీ సొసైటీ చైర్మన్,సీఈఓ తమ చేతివాటంతో సిబ్బందికి ఇవ్వకుండా డబ్బులు( ప్రభుత్వం ఇచ్చిన కమిషన్ గురించి మాత్రమే) కాజేసారనేది వాదన.సొసైటీలో చైర్మన్ కావాలంటే ఖచ్చితంగా డైరెక్టర్ గా ఎన్నిక అవ్వాల్సిందే. చైర్మన్ లక్ష్యంగా 5వ వార్డులో ఏకంగా బిసి కులస్తులను ఓసి కులస్తులుగా కంప్యూటర్ లో మార్పులు చేసి ఎన్నికలు నిర్వహించి సొసైటి చైర్మన్ గా పదవి దక్కించుకున్నారనేది ఫిర్యాదు.సొసైటీ ఎన్నికలల్లో సహకరించిన సొసైటీ సిబ్బందిలో ఒకరికి అర్హత లేకపోయిన సీఈఓ గా పదోన్నతి కల్పించారని,స్టాఫ్ అసిస్టెంట్ ఉండగా సబ్ స్టాఫ్ కు ఎలా పదవి ఇచ్చారని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.2018 నుండి సొసైటీలో పనిచేస్తూ ఉద్యోగ భద్రత కల్పిస్తారని ఆశతో ఆరు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి నిరాశే మిగిల్చారని వాపోయారు. 2019 ఫిబ్రవరి కంటే ముందు సొసైటీలో కొనసాగుతున్న సిబ్బందిని రెగ్యులర్ చేసేందుకు తీర్మానాలు పంపించమని సహకార సంఘాలకు ప్రభుత్వం జీవో 44 జారీ చేయగా సొసైటీ చైర్మన్,సీఈఓ నిర్లక్ష్యంతో తీర్మానం పంపలేదని అవకాశం ఉండి ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన




వ్యక్తంచేశారు.సొసైటీలో సర్వీస్ బట్టి పదోన్నతులకు అవకాశం ఉంటుంది.తమ ఉద్యోగం పర్మినెంట్ కోసం ఏడు సంవత్సరాల సర్వీస్ రికార్డులను ఒకే రకమైన చేతిరాతతో రాయించారని ఆరోపించారు.సొసైటీలో అవినీతి,అక్రమాలు జరిగాయని సొసైటీ డైరెక్టర్ కిష్టంశెట్టి నరసింహారావు ఫిర్యాదు మేరకు విచారణ చేసిన అధికారులకు మరెన్నో ఆశ్చర్యకరమైన అవినీతి, అక్రమాలు బయటపడ్డాయని తెలిపారు.విచారణకు వచ్చిన అధికారులు స్పష్టమైన నివేదికలు ఇస్తారా? అవినీతికి అండగా ఉంటారా? అసలు సొసైటీలో ఏం జరిగింది? అక్రమాలు జరిగాయా? లేదా? జరిగితే సిబ్బంది అవినీతి బయటపడుతుందా?ఆరోపణలు ఎదుర్కోబోతున్న సొసైటీ సిబ్బంది తమ నిజాయితీని నిరూపించుకునే అవకాశాలు ఉన్నాయా? ఏది నిజం? ఏది అబద్ధం? పూర్తి వివరాలతో మరో కథనంలో...

## సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామంలో ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు




పిలుపుమేరకు బుధవారం ఖమ్మం వరంగల్ హైవే పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని 14 నెలలుగా దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దు లో రైతులతో కనివిని ఎరగని ఉద్యమాలు చేసిన కేంద్ర ప్రభుత్వానికి ఉలుకు పలుకు లేదని, దేశంలో కులాల పేరుతో, మతాల పేరుతో నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నాడని రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలను అమలు చేయాలనే ఉద్దేశంతోటే హర్యానా, పంజాబు మిగతా రాష్ట్రాల రైతులపై పోలీసులతో బాష్పాయువు ఉపయోగిస్తూ, కాల్పులు, లాఠీచార్జీలు ప్రయోగిస్తూ అన్నివేయాలనే ఢిల్లీ రోడ్లపై బారికేడ్లు పెడుతూ అడ్డంగా ఇనుప కంచెలు వేస్తూ, రోడ్ల గడ్డంగా గోడలు కడుతూ రైతులను ఢిల్లీ రాకుండా చేస్తున్న నియంత ల కుట్రలను తిప్పి కొట్టాలని, రాముని పేరు తోటి సనాతన ధర్మాన్ని ప్రజలపై మూఢనమ్మకాలను నమ్మబలికే ప్రయత్నాలు చేస్తున్న నరేంద్ర మోడీ దేశానికి ఒక చీడపురుగుల తయారయ్యాడని అన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని తన అనుబంధ సంఘాలైన ఆర్ఎస్ఎస్ పేరుతో నడిపిస్తున్న పాలనను అంతం చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఢిల్లీ సరిహద్దులో చేస్తున్న రైతుల ఉద్యమానికి సిపిఐ ఎంఎల్ - మాస్ లైన్ ప్రజాపంథా అఖిలభారత ప్రగశీల రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రైతులకు పూర్తి మద్దతు తెలియజేస్తుందని అన్నారు. ఇప్పటికైనా నల్ల చట్టాలను రద్దుచేసి రైతులు చేస్తున్న ఉద్యమానికి సహకరించాలని అన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ది పొందడానికి మూడోసారి ప్రధానమంత్రి కావడానికి నక్కజిత్తులు వేస్తున్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాన్ని పాతాళంలోకి తక్కాల్సిన బాధ్యత ఉందని నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకులు, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ తిమ్మిడి హనుమంతరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకుడు కామ్రేడ్ యడ్లపల్లి నవీన్, మీగడ సత్యం, రాయిండ్ల చిరంజీవి, తాత హనుమంతరావు, వడ్లమూడి వెంకయ్య, కత్తుల మల్లయ్య, కత్తుల బిక్షం, మడికంటి శంకర్, రాయల రాజా, పసలాది రమేష్, ధనియాకుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల లింగమ్మ చిత్రపటానికి ఘన నివాళులు

కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని కొత్త కమలాపురం గ్రామానికి చెందిన మల్లెల లింగమ్మ బుధవారం దశదిన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రామదాసు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారులు మల్లెల సైదయ్య, మల్లెల శ్రీనివాసరావు, డాక్టర్ మల్లెల వెంకటేశ్వరరావు, కోటి అప్పారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారిచంద్రప్రకాష్, బానోతు రామ్మూర్తి నాయక్, సురేందర్ మనియార్, మేదర టోనీ, గుగులోతు భీముడు, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, వడ్డే అనంతయ్య, గుత్త గంగయ్య, గమిడి నరసింహారావు, గుగులోతు శ్రీను, ఆవుల వెంకటేశ్వర్లు, గుగులోతు మంగ్యా నాయక్, కోటి, వడ్డే కోటేశ్వరరావు, సేట్ రామ్, రేపాల సతీష్, వడ్డే సంపత్, వడ్డే ఉదయ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

### తిరుమలాయపాలెం మండలం ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన గిరిధర్ రెడ్డి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి :
తిరుమలాయపాలెం మండలం ఎస్సైగా గిరిధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు శాంతి భద్రతలకు విఘాతం



కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అన్నారు అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కలిసి అభినందనలు తెలిపారు.

## 21 మంది పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులైజేషన్ ఆర్డర్లు

కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో గత నాలుగు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేస్తూ ప్రభుత్వం వద్ద నుండి ఆదేశ పత్రాలు స్వీకరించారు



ఖమ్మంలో జరిగిన కార్యక్రమంలో బుధవారం డిపిఓ హరికిషన్ చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులైజేషన్ ఆర్డర్స్ అందుకున్నారు జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షుడు తిలక్ కిషోర్ మాట్లాడుతూ ఎన్నో నెలలుగా పంచాయతీ కార్యదర్శులు రెగ్యులైజేషన్ కోసం ఎదురుచూస్తున్న క్రమంలో ప్రభుత్వం తమకు నియామక పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తిస్తున్న కార్యదర్శుల సంక్షేమమే ప్రధాన ఏజెండాగా యూనియన్ పని చేస్తుందని తెలిపారు . ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నిరంజన్, చంటి, సంతోష్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యారంలో ప్రారంభమైన జాతర

కారేపల్లి, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు మాణిక్యారం కోయ గుంపులో బుధవారం సమ్మక్క సారలమ్మల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పూజార్లు, గిరిజన కుల పెద్దలు వనంలోకి వెళ్లి శ్రీ



సారలమ్మను గిరిజన సంప్రదాయాలతో గద్దె పైకి తీసుకువచ్చారు. పలువురు భక్తులు గద్దెలు దర్శించుకుని, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ వారు మాట్లాడుతూ గురు, శుక్రవారాలు సమ్మక్క, పగిడిద్దరాజులను గద్దె ల పైకి తీసుకువచ్చి, శుక్రవారం సాయంత్రం బోనాలు సమర్పించడంతో జాతర ముగుస్తుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకుని, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో కురసం నాగేశ్వరరావు, ఈసాల నాగేశ్వరరావు, కురసం చైతన్య కుమార్, ఈసాల రాంబాబు, కరపటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయండి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 14, ప్రజా జ్యోతి :
ఫిబ్రవరి 16 గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలాయపాలెంలో బుధవారం విస్తృత ప్రచారం చేసిన సిపిఎం,



వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, రైతు సంఘం నాయకులు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనుసరిస్తున్న తప్పుడు విధానాలు గత పది సంవత్సరాల కాలంలో 2014 నుండి 2024 వరకు చేసిన వాగ్దానాలు అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం వైఫల్యం చెందింది అని బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన హామీ, వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని, స్విస్ బ్యాంకులో దోపిడి కార్పొరేట్ శక్తులు దాచిన డబ్బును తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు వేస్తానని, మోడీ ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలాయి మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ రైల్వేలను, విమానాలను, వాడరేవుల్ని, పరిశ్రమలను, ప్రైవేటు వ్యక్తులకి కారు చౌకగా ఆదానికి, అంబానికి కట్టబెట్టే విధానాన్ని ప్రతి భారత పౌరుడు వ్యతిరేకించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్, మతోన్మాద విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16వ తేదీన సార్వత్రిక సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరుతూ తిరుమలయపాలెంలో ప్రభుత్వ కార్యాలయలలో, ప్రధాన వీధులలో కరపత్రాలు పంపిణీ చేస్తూ బందును జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ప్రజా సంఘాల నాయకులు ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు నేర్సుల వెంకటేష్, అంగిరేకుల నరసయ్య, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగేశ్వరరావు, సిఐటియు కార్యదర్శి వశ పొంగు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చేవరకు భూ పోరాటము ఆగదు

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

చేవెళ్ల ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం వర్ధిల్లాలి ప్రథమ వార్షికోత్సవ సభ సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కే రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి పాల్గొన్నారు.
అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సిపిఐ జెండా ఆవిష్కరించి బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలోని 75 వ సర్వే నెంబర్లు నాలుగు ఎకరాలలో 700 మంది ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఎండకు ఎండుతూ వాళ్లకు తడుస్తూ చలికి వణుకుతూ సంవత్సర కాలంగా మౌలిక సదుపాయాలు లేకుండా మంచినీటి సౌకర్యం లేకుండా మొక్క వోని దీక్షతో ఇండ్ల పట్టాలు సాధించాలి అని భూ పోరాటం చేస్తూ ఉంటే గత ప్రభుత్వం పేదవాడి కోసం ఇండ్ల స్థలాలు అడిగితే కేసులు పెట్టారని లాటి దెబ్బల కైనా తూటాలకైనా కేసులకైనా భయపడే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ కాదని ప్రభుత్వం గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేవరకు భూ పోరాటం ఆగదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ



భూములను భూ కబ్జాదారులు కబ్జా చేసిన వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పేదవాడు మాత్రం తన గూడు కోసం 60 గజాల స్థలములో గుడిసె వేసుకుంటే భూకబ్జాదారుడు అని అనడం చాలా విడ్డూరంగా ఉందని అదేవిధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వచ్చి పది సంవత్సరాలు పూర్తి అయింది కానీ ఎన్నికల్లో వారు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుతున్నారని మోడీ వచ్చిన తర్వాత పేదరికం ధరల పెరుగుదల నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రజల యొక్క కొనుగోలు శక్తి రోజుకు తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులందరికీ ప్రభుత్వం పట్టాలు ఇచ్చేవరకు భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కమిటీ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లే నరసింహ, ఉపాధ్యక్షుడు ఏం ప్రభు లింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు సుభాన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బికేయూ జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్ పల్లి పార్టీ కార్యదర్శి సుధీర్, షాబాద్ మండల పార్టీ కార్యదర్శి జంగయ్య, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏసీపీ ఎస్.ఆర్.దామోదర్ రెడ్డి ని కలిసిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు చుంచు శ్రీకాంత్

జనగామ, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):-
జనగామ నూతన ఏసిపి గా భాధ్యతలు చేపట్టిన ఎస్.ఆర్.దామోదర్ రెడ్డి ని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు చుంచు శ్రీకాంత్ బుధవారం వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో



సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఏసిపి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గతంలో ఇక్కడ ఏసీపీగా పనిచేసిన కొత్త దేవేందర్ రెడ్డి హనుమకొండ ఏసీపీగా బదిలీ పై వెళ్లారు. ఈ కార్యక్రమంలో పబ్బా వేణు, పంతులు ప్రభాకర్ రావు, వెంకట్, సన్నీ పాల్గొన్నారు.

## ముగిసిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ

### రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి ఈవీఎం గోడౌన్ సీల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

జనగామ,ఫిబ్రవరి 14,(ప్రజాజ్యోతి):-
కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో (ఈవీఎం) యంత్రాల మొదటి దశ తనిఖీ (ఎఫ్ఎల్ సి) ప్రక్రియను అదనపు



కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు (ఈవీఎం)ల మొదటి దశ తనిఖీ ప్రక్రియ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో (10) మంది ఇంజనీర్ల ఆధ్వర్యంలో సుమారు (150) సిబ్బందితో చివరి రోజు ఎఫ్ఎల్ సీ ప్రక్రియ ముగిసిందన్నారు. ఎఫ్ఎల్ సీ నిర్వహిస్తున్న సాంకేతిక నిపుణులతో ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియ వివరాలను అడిగి తెలుసుకున్నారు.
ఈ నెల 7వ తేదీ నుంచి మొదలైన ఈ ప్రక్రియ ఎన్నికల నిబంధనలను ప్రకారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవీఎంలు,బ్యాలెట్ యూనిట్లు, (1366) కంట్రోల్ యూనిట్లు,(1122) వివి ప్యాట్లు(1297) మొదటి దశ తనిఖీ పూర్తయిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాక్ పోల్ ఓటింగ్ లో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు, బిఆర్ఎస్ రావెల రవి, బిజెపి విజయ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సి హెచ్.శ్రీనివాస్ రెడ్డి, ఎం .శ్రీనివాస్, టిడిపి అజయ్, సి పి ఎం జె.ప్రకాశ్, బి ఎస్ పి జె. కుమార్,సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి మేఘన్న రూ.5వేల ఆర్థిక సహాయం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
వనపర్తి పట్టణం రాయి గడ్డ 1వ వార్డుకు చెందిన తైలం తిరుపతమ్మ గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెంది%శీ%ది. ఇట్టి విషయన్ని మాజీ కౌన్సిలర్. చుక్క రాజు ఎమ్మెల్యే తూడి. మేఘారెడ్డికి



సమాచారం ఇవ్వగా.. స్పందించిన ఎమ్మెల్యే మృతిని కుటుంబానికి స్థానిక నాయకుల ద్వారా రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమం%శ్రీశీ%కాంగ్రెస్ నాయకులు లక్కాకుల సతీష్ కుమార్,పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్,కౌన్సిలర్ బ్రహ్మచారి,మండ్ల దేవన్న నాయుడు,నాగులపల్లి రాము,మోహన్ రాజ్, ఏటీఎం మహేష్,తైలం సాయి, సూగూరు భాస్కర్,చుక్క చింటూ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే. మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
పెబ్బేరుకు చెందిన ప్రమాద, చికిత్స బాధితులను బుధవారం వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి పరామర్శించి వారికీ భరోసా కల్పించారు.పెబ్బేరు కేంద్రానికి చెందిన అబ్దుల్ సత్తార్ గుండె సంబంధిత సమస్యతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా..అలాగే మండల కేంద్రంలోని శాఖపూర్ గ్రామానికి చెందిన సాయి కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ వెల్ నెస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి వేరు వేరుగా బాధితులను కలిసి వారిని పరామర్శించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట రంజాన్ తదితరులు ఉన్నారు.



## తెలంగాణ రాష్ట్రం సందర్శించి న కార్పొరేట్ బ్యాంకింగ్ అను బంధ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ అశ్వినీ కుమార్ తివారీ

హైదరాబాద్ ఫిబ్రవరి 14, (ప్రజా జ్యోతి)
అశ్విని కుమార్ తివారీ, మే నేజింగ్ డైరెక్టర్ కార్పొరేట్ బ్యాం కింగ్, అనుబంధ సంస్థలు అధి కారిక కార్యక్రమాలకు సంబం ధించి హైదరాబాద్ సర్కిల్ తెలంగాణ రాష్ట్రం ని సందర్శిం చారు. అతని పర్యటన అగ్ర కార్పొరేట్ క్లయింట్‌లతో సమా వేశాలతో గుర్తించారు. ఈ పర్యటన స్థానిక ప్రధాన కార్యా లయం, కోటి, హైదరాబాద్‌లో సిఎస్ ఆర్ కార్యకలాపాలను చేపట్టడం ద్వారా గుర్తించారు. 41 కె డబ్లు సోలార్ రూఫ్‌టాప్ ఫోటోవోల్టాయిక్ పవర్ ఆన్- గ్రి డ్ సిస్టమ్ ఏర్పాటు కోసం తివా రి చెక్కును శంకర గురుకుల వే ద పాఠశాల మేనేజింగ్ ట్రస్ట్ కి అందజేశారు. శ్రీ శంకర గురుకు ల్ వేద పాటశాల (ఎస్ ఎస్ జి వి పి), హైదరాబాద్, గురుకులం బోధనా విధానం ద్వారా వేద శా స్త్రాలు %డ% శాస్త్రాలలో జ్ఞానాన్ని వ్యాప్తి చేయడానికి 1984 సంవ త్సరంలో ఒక ఛారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించబడింది.వి.శ్రీరామ్ మేనేజింగ్ ట్రస్టీ, అతను వేద అధ్యాయనాలలో ప్రావీణ్యం కలవాడు. పాటశాలలో ప్రస్తు తం 150 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి సాంప్రదాయ గురుకుల విధానం ప్రకారం భారతీయ సాంప్రదాయ వేద పారాయణంలో శిక్షణ ఇవ్వబ డు తుంది. విద్యార్థులకు గణి తం, సాంఖిక శాస్త్రం, ఆధునిక శాస్త్రం, కంప్యూటర్ విద్యను కూడా బోధించడం ద్వారా వారి ని సామాజిక విలువలు, అవ గాహనతో బాధ్యతా యుతమై న పౌరులుగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్, అశ్విని కుమార్ మాట్లాడుతూ ఎస్‌బిఐలో మా విజయం, మ నం సేవ చేసే సమాజం యొక్క శ్రేయస్సుతో ముడిపడి ఉందని, తాము విశ్వసిస్తున్నామని, అం దువల్ల విద్య, ఆరోగ్యసంరక్షణ, పర్యావరణ సుస్థిరత, సమాజ అభివృద్ధిపై దృష్టి సారించే కా ర్యక్రమాలలో తాము చురుకు గా పాల్గొంటున్నామని అన్నా రు. కార్పొరేట్ సామాజిక బాధ్య తను స్వీకరించడం ద్వారా, తాము వాటాదారులతో తమ బంధాలను బలోపేతం చేస్తా మని, సమ్మిళిత వృద్ధిని ప్రోత్స హిస్తామని, అందరికీ మెరుగైన, మరింత సమానమైన భవిష్య త్తును నిర్మించడంలో దోహద ప డతామని, పర్యావరణ సుస్థిర త, పునరుత్పాదక, గ్రీన్ ఎనర్జీ పట్ల తమ నిబద్ధతను ప్రద ర్శిం చ డానికి, ఈ రోజు తాము శా మీర్‌పేట పొన్నాల గ్రామం వద్ద ఉన్న శంకర గురుకుల వేద పా టశాలకు సోలార్ పవర్ సిస్టమ్ కోసం 18.00 లక్షలు విరాళంగా అందించామని, పాఠశాల వి ద్యార్థులకు వేదాలు, ఉ పనిష త్తులు, పురాణాలపై జ్ఞానాన్ని అందజేస్తోందని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎస్‌బీఐ హైద రాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్‌కుమార్ మాట్లాడుతూ బుధవారం సర స్వతి పూజ (వసంత పంచమి) జరుపు కుంటున్నామని, సర స్వతి దేవి ఆశీస్సులతో, మన మందరం జ్ఞానాన్ని కోరుకుంటా మని మనందరికీ తెలుసు అని అన్నారు. ఈ పవిత్రమైన రోజు న వేద మంత్రోచ్ఛారణలు, వేద శ్లోకాలు, వేద శాస్త్రాల ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని, జ్ఞానా న్ని శిక్షణను అందిస్తున్న సంస్థ కోసం తమ వంతు కృషి చేయ దానికి ఇది ఒక ముఖ్యమైన సందర్భం అని అన్నారు. సిఎస్ ఆర్ కార్యాచరణలో




భాగంగా, తాము సంస్థకు సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా పర్యావరణ సుస్థిరత కోసం నేటి కార్యాచర ణను చేపట్టామని, ఇది నిరంత ర విద్యుత్ సరఫరాను ప్రారం భించడమే కాకుండా వారికి వి ద్యుత్ బిల్లులను ఆదా చేయ డంలో సహాయపడుతుందని అన్నారు. ఈ పొదుపు మరింత మంది విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి నిధులను ఉ పయో గించుకోవడానికి వారికి ప్రత్యేక మైన అవకాశాన్ని ఇస్తుందని చెప్పారు. సంస్థ చొరవ చాలా మంది విద్యార్థులను వేద విద్య లను అభ్యసించడానికి ప్రేరణ నిస్తుందని, సౌర యూనిట్లకు నిధులు సమకూర్చడం అనేది బ్యాంక్ యొక్క గ్రీన్ ఇనిషియే టివ్, ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి క్లీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తుందని, తమ బ్యాంక్ మాతృభూమి భవిష్యత్తును సురక్షితంగా ఉం చడానికి ఇటీవల గ్రీన్ రూపా యి టర్మ్ డిపాజిట్లను ప్రారంభిం చిందని అన్నారు. శ్రీ శంకర గురుకుల వేద పాఠశాలకు చెందిన శ్రీ వి శ్రీరామ్ మేనేజింగ్ ట్రస్టీ ఎస్ బి ఐ విరాళాన్ని గుర్తిం చి, తమ సంస్థకు 41 కిలో వాట్ సోలార్ రూఫ్‌టాప్ ఫోటో వోల్టా యిక్ పవర్ ఆన్‌గ్రిడ్‌తో మద్దతు ఇవ్వడం ద్వారా అటువంటి గొప్ప విషయానికి ముందుకు వచ్చి తమ మద్దతును అందిం చినందుకు బ్యాంక్‌కు ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో రమేష్ రావు (సిజిఎం, సిసిజి %×ు%), దేబాశిష్ మిత్ర, జన రల్ మేనేజర్ ఎన్ డబ్లు -2, శ్రీమతి పాల్గొన్నారు. విద్యా రాజా (జనరల్ మేనేజర్, సిసిజిఆర్ ఓ హైదరాబాద్), డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సర్కిల్, ఇతర సీనియర్ మేనే జ్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్ట పడి చదివి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి :జిల్లా కలెక్టర్

ఖమహబూబ్ నగర్ ఫిబ్రవరి 14 ( ప్రజా జ్యోతి బ్యూరో )
విద్యార్థులు కష్ట పడి చదివి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు అధ్యక్షతన విద్యా అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య విశిష్టఅతిథిగా జిల్లా కలెక్టర్ రవి నాయక్, అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వచ్చే 45 రోజుల పాటు సెల్ ఫోన్ లు పక్కన పెట్టి చదవాలని, కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. పదవ తరగతి లో వచ్చే మార్కులు ఇంటర్మీడియట్ లో ప్రవేశానికి,తాము ఎంపిక చేసిన కెరీర్ కు ఉ పయోగ పడుతుందని తెలిపారు విద్యార్థి ఉన్న స్థాయి నుండి ఉ న్నత స్థాయికి ఎదగాలంటే కృషి పట్టుదల ఎంతో అవసరమని చదువుకు మించిన గొప్ప ఆస్తి లేదని కాబట్టి ప్రతి విద్యార్థి చదువులో సత్తా చాటి మిడ్జిల్ మండలంలో వందకు వందశాతం ఉత్తీర్ణతస్థాయి సాధించాలని వారు తెలిపారు పిల్లలు బాగా చదివి వారి కన్నా తల్లిదండ్రులకు వారు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తేవాలని మిడ్జిల్ మండలంలో విద్యలో దిక్సూచి గ నిలవాలని వారు సూచించారు.
మనం చేసే పని ఇష్టం తో చేస్తే మంచి అవకాశాలతో మందుకు వెళతారని అన్నారు. సబ్జెక్ట్ ఫోరం ప్రతినిధులు తయారు చేసిన బిట్ బ్యాంక్ ను ఆవిష్కరించి నట్లు తెలిపారు. రోజు ఉదయం 5 గంటలకు పరీక్షల కు సన్నద్ధం చేసేందుకు ఎలా చదువుతున్నారు తెలుసుకునేందుకు ఉపాధ్యాయులు మేకప్ కాల్ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మోడల్ పరీక్షలు రాసి వెనుక బడిన సబ్జెక్ట్ లపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు. ఇటువంటి కార్యక్రమము నిర్వహించిన చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులందరినీ అభినందించారు. జిల్లా విద్యశాఖధికారి రవీందర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఈ నెల రోజుల విద్యా దీక్ష పూనాలని ఈ దీక్షలు ద్వారా వంద శాతం పలితాలు ఉ ఒడాలని వారుతెలిపారు. పరీక్షలను భయభ్రాంతులకు గురి కావద్దు అని మంచిగా చదివి మంచిగా పరీక్షలు వ్రాయాలని వారు తెలిపారు, జాతీయ స్థాయి వ్యక్తిత్వ వికాస నిపుణులు వేణు కళ్యాణ్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు వారి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని చదవాలని సూచించారు, విధ్యార్థులు ఉన్న సమస్యల చాలా చిన్నవి వాటిని తీసి వేసి మీ దృష్టిని విధ్యపైనే కేంద్రీకరించాలనీ, విద్య లేకపోతే భవిష్యత్ శూన్యం అని తెలిపారు.




పిల్లలు ఎదుగులలో తల్లితండ్రుల గొప్పతనం గురించి విశదీకరించాడు. విద్యార్థి విద్యల్లో ఎంత ఎదుగుతుంటే సంతోషించే మొదటి వ్యక్తి ఉపాధ్యాయుడే కాబట్టి ఉ పాధ్యాయులను విద్యార్థులు జీవిత కాలం గుర్తుంచుకోవాలని వారు సూచించారు అందరితో కలిసి మెలసి ఉండాలనీ స్నేహితులు తమ మైత్రి చిరకాలం కొనసాగించాలని తెలిపారు, విధ్యారిని విధ్యార్థులు తమ వయసుకు మించిన పనులు చేస్తూ జీవితం లో నవ్వుల పాలు కావద్దు అని మీరు కష్టపడి చదివి ప్రతీ ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలని లంచ్ కోసం కాకుండా లైఫ్ కోసం పని చేయాలనీ వారు తెలిపారు ఈ కార్యక్రమం తరువాత మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్, ఎం.పి.టి.సి.మహ్మద్ గౌస్, తహశీల్దార్ రాజు నాయక్, ఎం.ఈ.ఓ మంజుల దేవి, ఎస్ఐ ఆనంద్, డాక్టర్ శివకంత్ సంపత్ కుమార్, చేయూత ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి ఎం. రాఘవేందర్, ముఖ్య సలహాదారుడు మృత్యుంజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి బి శ్రీనివాస్, సభ్యులు బీమ్రజ్, పాషా, జోసఫ్, వసంతకుమార్, రాజా రెడ్డి, ఎం.అశోక్ , ప్రధానోపాధ్యాయులు సుధాకర్, వెంకటయ్య సరస్వతి, బల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న డీకే అరణ

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 14
( ప్రజా జ్యోతి బ్యూరో ):
బిజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పార్టీ కార్యకర్తలతో మమేకం అవుతున్నారు. బుధవారం పార్లమెంట్ పరిధిలోని మహబూబ్ నగర్, మఖ్తల్ లలో జరిగిన పార్టీకార్యకర్తల బంధువుల పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం నవ దంపతులను ఆశీర్వదించారు. తమ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలల్లో తమ అభిమాన నేత డీకే అరుణ పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాము పిలవగానే వచ్చి తమ సంతోషాన్ని రెట్టింపు చేసిన అరుణమ్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకునేందుకు హైదరాబాద్ కు వెళ్ళిన ట్రైనీ కానిస్టేబుళ్ళు

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
సీఎం. ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎస్పిటిపీసి"గా నియామక ఉత్తర్వులు అందుకునేందుకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయము నుండి అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో ట్రైనీ కానిస్టేబుళ్ళు బయలుదేరి వెళ్లారు.జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి ఆదేశానుసారం అడిషనల్ ఎస్పీ.రామదాసు తేజావత్,కలెక్టరెట్ పరిపాలన అధికారి.భాను ప్రకాష్ లు ట్రైనీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు





అభినందనలు తెలియజేసి పచ్చ జెండా ఊపి బస్సుల్లో హైదరాబాద్ కు తరలించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అడిషనల్ ఎస్పీ.రామదాసు తేజావత్ మాట్లాడుతూ చట్టాన్ని పరిరక్షించే అధికారులుగా పోలీస్ శాఖలో అడిగిడుతున్న తరుణంలో నేటి నుండి మీకు క్రమశిక్షణ జీవితం అలవడుతుందని..జిల్లాకు చెందిన 183 మంది అభ్యర్థులు ఉన్నారని, ఇందులో సివిల్, ఏ.ఆర్, స్పెషల్ పోలీస్, ఎక్సైజ్,జైలు వార్డర్స్, పోలీస్ ఐటీ కమ్యూనికేషన్ లకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. కలెక్టరేట్ ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడంతో పాటు ప్రజలకు నిరంతరం సేవలందించాలని,విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్. శ్రీనివాస్ తో పాటు.. లైజనింగ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న బాధితుడికి రావుల రూ.10 వేల ఆర్థిక సహాయం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి):
వనపర్తి పట్టణంలోని 21వ వార్డు హరిజనవాడకు చెందిన ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజు ఇటీవల గుండె సంబంధిత ఆపరేషన్



చేయించుకున్నాడు.విశ్రాంతి తీసుకుంటున్న ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును బుధవారం మాజీ ఎమ్మెల్యే.రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు.రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,యం.డి.గౌస్,మహ్మద్ వహీద్ సయ్యద్ ముద్దసర్,పోతులపల్లి యాదయ్య సాగర్, నందిమల్ల రమేష్,సయ్యద్ జమీల్,కొత్తకోట బాలయ్య నాయుడు,మహమ్మద్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

## సేవాతత్పరులుగా పేరు తెచ్చుకోవాలి

### గిరిజన సేవా సమితి సభ్యులకు నిరంజన్ రెడ్డి సన్మానం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి):
నాయకులు సేవాతత్పరులుగా పేరు తెచ్చుకోవాలని మాజీ మంత్రి. సింగిరెడ్డి నిరంజన్



రెడ్డి అన్నారు.జిల్లా గిరిజన సేవా సమితి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ముడావత్ చంద్రు నాయక్,కమిటీ సభ్యులు నారాయణ నాయక్, జహంగీర్ నాయక్, గౌరవ అధ్యక్షులు కృష్ణా నాయక్ లను బుధవారం ఆయన నివాస గృహంలో మాజీ మంత్రి.నిరంజన్ రెడ్డి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల సంక్షేమం కోసం కృషి చేయాలని,వివాదరహితులుగా పేరు తెచ్చుకోవాలని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎం.పి.పి కృష్ణా నాయక్,ఎస్.టి.సెల్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,హనుమంతు నాయక్,శ్రీధర్ నాయక్,అర్జున్ నాయక్ పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967